PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 199 | విజయవాడ, గురువారం 20 ఫిబ్రవరి 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Thursday 20 February 2025 | Rs

నత్తనడకన పోలవరం పునరావాసం

- 373 నివాస ప్రాంతాలకు గానూ 38 ప్రాంతాలే తరలింపు
- మొత్తం కావాల్సిన నిధులు రూ.33,470 కోట్లు
- ఇప్పటి వరకూ ఖర్చు చేసింది రూ.8,379 కోట్లు

2




ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా నేడు భారత జట్టు బంగ్లాదేశ్‌తో తలపడనుంది. దుబాయ్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుండగా.. టీమిండియా ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. బుధవారం జరిగిన గ్రూప్-ఎ తొలి లీగ్‌లో పాకిస్తాన్ జట్టు న్యూజిలాండ్ చేతిలో ఓటమిపాలైంది.

పిఎం కిసాన్‌కు 'విశిష్ట' కోతలు

• భూధార్‌ను తప్పనిసరి చేసిన కేంద్రం • యునిక్ ఐడిలకు టెక్నికల్ ఎర్రర్స్

- రాష్ట్రంలో భారీగా తగ్గనున్న లబ్ధిదారులు
- ఇప్పటికే ఇకెవైసి, ఆధార్ బేస్డ్ నిబంధనలతో లక్షల్లో కుదింపు
- అన్నదాతా సుఖీభవపై ప్రభావం



ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

రైతులకు కేంద్రం ఏడాదిలో మూడు కిస్తుల్లో అందించే రూ.ఆరు వేల పిఎంకిసాన్ పెట్టుబడి సహాయానికి భూధార్ కార్డును తప్పనిసరి చేసిన దరిమిలా లబ్ధిదారుల సంఖ్య బాగా తగ్గిపోనుంది. ఇప్పటికే పిఎంకిసాన్‌కు ఇ-కెవైసి, ఆధార్ బేస్డ్ పేమెంట్స్ వంటి పలు నిబంధనలను మోడీ సర్కారు ముందుకు తేవడంతో అంతకంతకూ లబ్ధిదారులకు కోత పడుతోంది. అర్హులైన లక్షలాది రైతులు ప్రభుత్వం ఇచ్చే కొద్దిపాటి సాయాన్ని సైతం కోల్పోతున్నారు. తాజాగా పౌరులకు ఆధార్ మాదిరి రైతులకు విశిష్ట సంఖ్య (యునిక్ ఐడి) జారీకి మోడీ సర్కారు రంగంలోకి దిగింది. ఇక నుంచి పిఎంకిసాన్ కిస్తు జమ కావాలంటే భూధార్ తప్పనిసరని మెలిక పెట్టింది. కేంద్రం ఆదేశాలు అందుకున్న టిడిపి కూటమి సర్కారు రాష్ట్రంలో భూధార్ నమోదులను ప్రారంభించింది. త్వరలో ఈ సంవత్సరంలో ఇవ్వాల్సిన పిఎంకిసాన్ మూడవ కిస్తు జమ కానున్న తరుణంలో పిఎంకిసాన్ లబ్ధిదారులకు తొలిప్రాధాన్యమిచ్చి హడావుడిగా భూధార్ కార్డులిచ్చే ప్రత్యేక కార్యక్రమం చేపట్టింది.

సాంకేతిక సమస్యలు

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ (ఎపిఎఫ్ఆర్)లో సొంత భూమి కలిగిన రైతులను నమోదుచేసి, ఓనరల్‌షిప్‌ను పట్టాదార్‌ప్యాస్‌పుస్తకం, ఇతర అధీకృత రికార్డులతో సరిచూసి, అన్నీ సరిగ్గా ఉంటే యునిక్ ఐడిని జారీ చేస్తున్నారు. భూధార్ కోసం కేంద్రం ప్రత్యేకంగా 'అగ్రిస్టాక్' ప్రాజెక్టు పేరిట మైక్రోసాఫ్ట్, ఇతర అంతర్జాతీయ ఐటి కంపెనీలతో ఎంఒయులు కుదుర్చుకుంది. డిజిటల్ వెరిఫికేషన్ ద్వారా రైతులను గుర్తించేందుకే ఈ ఒప్పందాలు. రాష్ట్రంలో పిఎంకిసాన్ పొందేందుకు 60,02,607 మంది రైతులున్నారని పేర్కొని వారిని అన్ని విధాలా పరిశీలించి విశిష్టసంఖ్య ఇస్తున్నారు. కాగా బుధవారం సాయంత్రం వరకు పిఎంకిసాన్ లబ్ధిదారుల్లో 19,02,430 మందికి ఐడిలు జారీ అయ్యాయి. ఐడి కోసం పరిశీలించిన రైతుల డేటాలో పలు సాంకేతిక సమస్యల వలన 97,458 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఆధార్, ఆధార్‌కు లింక్ అయిన ఫోన్, పట్టాదార్‌ప్యాస్ పుస్తకాల వంటి పక్కా రికార్డుల వెరిఫికేషన్‌లో ఎక్కడ టెక్నికల్ ఎర్రర్ వచ్చినా రైతులకు ఐడి జారీ ఆగుతుంది. అవన్నీ పెండింగ్‌లో పడుతున్నాయి. విఆర్ఒ, తహసీల్దార్లు మాన్యువల్ పద్ధతుల్లో వెరిఫై చేసి ఓకే చెబితేనే యునిక్ ఐడి వస్తుంది. లేదంటే లేదు. ఇటువంటి సాంకేతిక కారణాలతో రైతులు పిఎంకిసాన్ సాయానికి దూరం కానున్నారు. లబ్ధిదారుల తగ్గింపునకే కేంద్రం భూధార్‌ను ముందుకు తెచ్చినట్లు తెలుస్తోంది. రాష్ట్రం తాను అమలు చేసే 'అన్నదాతా సుఖీభవ'ను పిఎంకిసాన్‌తో కలిపి అమలు చేస్తామనడంతో లబ్ధిదారుల కుదింపు కూటమి సర్కారు పథకానికీ వర్తించనుంది.

లక్షల్లో వ్యత్యాసం

ఎపిలో రెండు కోట్ల ఎకరాలు సుమారు 76 లక్షల కమతాల చేతుల్లో ఉండగా పిఎంకిసాన్‌కు 60 లక్షల మందే అర్హులన్నారు. 2024-25లో ఇప్పటికి వేసిన రెండు కిస్తులు 41,22,252 మంది బ్యాంక్ ఖాతాల్లో జమయ్యాయి. అర్హులు 41,77,423 మంది అని, 99 శాతం మందికి నగదు జమయ్యాయని తెలిపారు. కాగా ఈ రెండు కిస్తులూ టిడిపి కూటమి అధికారంలోకొచ్చాక జూన్‌లో, అక్టోబర్‌లో పడ్డాయి. అర్హులైన లబ్ధిదారుల్లో దాదాపు 20 లక్షల వరకు కోత పడింది. కొత్తగా కేంద్రం భూధార్ అనడంతో లబ్ధిదారులు మరింతగా తగ్గిపోతారని అంచనా వేస్తున్నారు.



ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమైన పెగాసస్ క్యాపిటల్ అడ్వయిజర్స్ ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ సభ్యులు

ముఖ్యమంత్రితో 'పెగాసస్' భేటీ

- ప్రకృతి సేద్యంపై చర్చ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో అమెరికాకు చెందిన పెగాసస్ క్యాపిటల్ అడ్వైజర్, ప్రొడ్యూసర్స్ ట్రస్ట్ ప్రతినిధులు బుధవారం సమావేశమయ్యారు. రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఈ భేటీలో ప్రకృతి సేద్యంతోపాటు మార్కెటింగ్, డెవలప్‌మెంట్, ఫైనాన్సింగ్ వంటి అంశాలపై చర్చ జరిగింది, ఇటీవల దావోస్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో ఆ సంస్థ ప్రతినిధులు చర్చలు జరిపారు. ఆ ప్రక్రియ కొనసాగింపులో భాగంగా పెగాసస్ క్యాపిటల్ అడ్వయిజర్స్ ఛైర్మన్ క్రెయిగ్ కోగుట్, ఆపరేటింగ్ అడ్వయిజర్ గినా మెగ్‌కార్తి, ట్రస్ట్ సిఇఓ కీత్ అగోడా తదితరులు బుధవారం ముఖ్యమంత్రిని కలిశారు. ప్రకృతి వ్యవసాయ పర్యావరణ వ్యవస్థ కోసం ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌గా ప్రమోట్ చేసేందుకు రైతు సాధికారి సంస్థతో పెగాసస్ క్యాపిటల్ ప్రతినిధులు ఎంఓయు చేసుకోనున్నారు. దీనిపైనా వారు చర్చించారు. ప్రకృతి వ్యసాయం, భిన్నమైన వాతావరణాన్ని తట్టుకోగల పంటలను అందించడం రైతు నుండి వినియోగదారుల వరకూ ఎండ్‌టు ఎండ్ అనుసంధాన వ్యవస్థను రూపొందించడం, మార్కెటింగ్, ఫైనాన్సింగ్, డేటా మేనేజ్‌మెంట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయడం తదితర అంశాల్లో తమ సంస్థ సహాయపడుతుందని వారు సిఎంకు వివరించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయానికి రాష్ట్రంలో ఉన్న అవకాశాలను ప్రభుత్వ లక్ష్యాలను సిఎం చంద్రబాబునాయుడు వారికి వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఐదు లక్షల హెక్టార్లలో ప్రకృతి వ్యసాయం సాగవుతోందని, 2028-29 నాటికి 40 లక్షల మంది రైతులను ప్రకృతి వ్యసాయంవైపు మళ్లించి 50 లక్షల ఎకరాల్లో సాగయ్యేలా చూడాలనేది ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు.

ఢిల్లీకి వెళ్ళిన చంద్రబాబు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం రాత్రి ఢిల్లీకి చేరుకున్నారు. గురువారం రాంలీలా మైదానంలో ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా పదవీ స్వీకార ప్రమాణోత్సవంలో ఆయన పాల్గొంటారు. అనంతరం కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కేంద్ర జల శక్తి మంత్రి సిఆర్ పాటిల్, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌లతో భేటీ అయ్యే అవకాశం ఉంది. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో మిర్చి రైతుల సమస్యలపై మాట్లాడి సాయం కోరనున్నారు. అనంతరం రాత్రికి తిరిగి అమరావతి చేరుకుంటారు.

విద్యుదుత్పత్తి పేరుతో భారీ కుంభకోణం

- 'యాక్సిస్' ఒప్పందం రద్దు చేయాలి : వి శ్రీనివాసరావు

2

మధ్యప్రదేశ్‌లో ఎన్‌కౌంటర్

ముగ్గురు మహిళా మావోయిస్టులు మృతి

భోపాల్ : మధ్యప్రదేశ్‌లో బుధవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మహిళా మావోయిస్టులు మరణించారు. పోలీసుల సమాచారం మేరకు బలఘాట్ జిల్లాలోని గార్హి పోలీస్‌స్టేషన్ పరిధిలో రౌండ అటవీ ప్రాంతంలో బుధవారం ఉదయం ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఛత్తీస్‌గఢ్‌కు సరిహద్దుల్లో ఉన్న ఈ ప్రాంతంలో జిల్లా పోలీసులు, సిఆర్‌పిఎఫ్, కోబ్రాకు చెందిన 12 సంయుక్త బృందాలు తనిఖీలు నిర్వహిస్తుండగా మావోయిస్టులు ఒక్కసారిగా కాల్పులు ప్రారంభించడంతో తాము ఎదురుకాల్పులు జరిపినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందగా, మరొకొందరు గాయపడ్డారని, అయితే దట్టమైన అటవీ ప్రాంతం ఆసరాగా వారు పారిపోయారని చెప్పారు. అలాగే, సంఘటనా స్థలం నుంచి మూడు రైఫిల్స్, రోజువారీ వినియోగ వస్తువులను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి.

మరోవైపు, ఈ ఎన్‌కౌంటర్ ఘటన సందర్భంగా పోలీసు బలగాలకు ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ అభినందనలు తెలిపారు. 2026 నాటికి దేశంలో నక్సలిజాన్ని నిర్మూలించాలనే కేంద్ర హోం మంత్రి అమిత్ షా నిర్ణయానికి అనుగుణంగా తమ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందని తెలిపారు.

రైతుల కోసం ఉద్యమిస్తాం

- టిడిపి కూటమి సర్కార్ నిర్లక్ష్యంతోనే ధరల పతనం
- ఏ పంటకూ దక్కని గిట్టుబాటు ధరలు
- గుంటూరులో మాజీ సిఎం జగన్ విమర్శ



మిర్చి యార్డులో రైతులకు అభివాదం చేస్తున్న జగన్

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు తమ పార్టీ ఉద్యమిస్తుందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన గుంటూరు మిర్చి యార్డును సందర్శించారు. పలువురు రైతులతో ఆయన కొద్దిసేపు ముచ్చటించారు. భారీ రద్దీ నడుమ ఆయన రైతులతో పూర్తిగా మాట్లాడకుండానే మీడియాతో మాట్లాడి వెనుదిరిగారు. రాష్ట్రంలో ఈ ఏడాది ఏ ఒక్క రైతూ సంతోషంగా లేరని తెలిపారు. ప్రభుత్వం రైతులను పట్టించుకోకపోవడంతో వారు చాలా కష్టాలు పడుతున్నారని వివరించారు. పంటలకు గిట్టుబాటు ధరలు రాకపోవడంతో రైతులు ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నారని తెలిపారు. రైతుల పాలిట టిడిపి కూటమి ప్రభుత్వం శాపంగా మారిందని విమర్శించారు. తమ ప్రభుత్వ హయంలో మిర్చికి క్వింటాలుకు రూ.20 వేల నుంచి 27 వేల వరకు ధర లభించిందని గుర్తు చేశారు. ఈ ఏడాది ధర రూ.8 వేల నుంచి రూ.11 వేల మాత్రమే వస్తుండడంపై టిడిపి కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇప్పటి వరకు పెట్టుబడి సాయం ఇవ్వలేదని, సున్నా వడ్డీ అమలు కావడం లేదని అన్నారు. మిర్చి రైతులను చంద్రబాబు ప్రభుత్వం ఏ మాత్రమూ పట్టించుకోవడం లేదని విమర్శించారు. గుంటూరు జిల్లాలోనే చంద్రబాబు నివసిస్తున్నారని ఏ రోజైనా యార్డుకు వచ్చి రైతులతో మాట్లాడారా? అని నిలదీశారు. చంద్రబాబు ఇప్పటికైనా గుంటూరు మిర్చి యార్డుకు వచ్చి రైతుల మిగతా 7లో

కోడ్ ఉల్లంఘన కేసు

కాగా జగన్ సహా 8 మందిపై గుంటూరు జిల్లా నల్లపాడు పోలీసు స్టేషన్‌లో ఎన్నికల కోడ్ ఉల్లంఘన కింద కేసు నమోదైంది. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండగా బుధవారం జగన్ గుంటూరు మిర్చి యార్డు సందర్శించి, రైతులతో మాట్లాడడంతో పాటు ప్రభుత్వంపైనా విమర్శలు చేశారని.. ఇది కోడ్ ఉల్లంఘన కింద వస్తుందని ఈ కేసు నమోదు చేసినట్టు నల్లపాడు సిఐ కె.వంశీధర్ తెలిపారు. యార్డు సిబ్బంది ఫిర్యాదు మేరకు జగన్‌తో పాటు అంబటి రాంబాబు, లేళ్ల అప్పిరెడ్డి, కొడాలి నాని, తలశిల రఘురామ్, కావటి మనోహర్ నాయుడు, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, పేర్ని నానిపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు.



3న బడ్జెట్?


- ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు వాయిదా

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

2025-26 ఆర్థిక సంవత్సరపు వార్షిక బడ్జెట్‌ను మార్చి 3వ తేదిన అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. తొలుత ఈ నెల 28వ తేదీన బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. తాజాగా మూడవ తేదికి మార్చినట్లు సమాచారం, 22, 23 తేదీల్లో శాసనసభ్యులకు నిర్వహించాలని నిర్ణయించి అవగాహన సదస్సును కూడా వాయిదా వేశారు. . 27వ తేదీన ఏడు జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఆ జిల్లాలకు సంబంధించిన శాసనసభ్యులు, మంత్రులు బిజీగా ఉంటారు. ఆ కారణంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.

ఎవరికీ మినహాయింపుల్లేవ్!

టారిఫ్‌లపై ట్రంప్ వ్యాఖ్యలు



వాషింగ్టన్ : పరస్పరం టారిఫ్‌లు విధించే విషయమై ఇతర అన్ని దేశాలతో సహా భారత్‌కు ఎలాంటి మినహాయింపులు లేవని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పష్టం చేశారు. టారిఫ్‌ల విషయంలో తనతో ఎవరూ వాదించలేరని అన్నారు. ట్రంప్, ఎలన్ మస్క్‌లతో సంయుక్తంగా చేసిన ఇంటర్వ్యూను ఫాక్స్ న్యూస్ మంగళవారం రాత్రి ప్రసారం చేసింది. ఆ ఇంటర్వ్యూలోనే ట్రంప్ పై వ్యాఖ్యలు చేశారు. ఈ నెల 13న వైట్‌హౌస్‌లో ట్రంప్, ప్రధాని మోడీ ద్వైపాక్షిక భేటీకి కొద్ది గంటల ముందే పరస్పర టారిఫ్‌లపై ట్రంప్ ప్రకటన చేశారు. ఈ టారిఫ్ ప్రణాళిక ప్రకారం ఆయా దేశాలు అమెరికా నుండి దిగుమతి చేసుకున్న ఉత్పత్తులపై ఎంత సుంకమైతే విధిస్తాయో అంతే మొత్తాన్ని అమెరికా, ఆయా దేశాల నుండి దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై విధించనుంది. ప్రతి ఒక్క విదేశీ వాణిజ్య భాగస్వామికి సంబంధించి ఈ పరస్పర టారిఫ్ అమలవుతుందనిచెప్పారు.

"మనం ఇక్కడ ఏం చేయబోతున్నామంటే, పరస్పరం టారిఫ్‌లు విధించుకోబోతున్నాం. మీరు మా ఉత్పత్తులపై ఎంత సుంకం విధిస్తారో, అంతే మొత్తంలో మేం కూడా మీ ఉత్పత్తులపై సుంకం విధిస్తాం." అని ప్రధాని మోడీకి స్పష్టం చేసినట్లు ట్రంప్ చెప్పారు. "ఈలోగా మోడీ ఏదో చెప్పడానికి ప్రయత్నించారు. నో, నో, మీరేమీ చెప్పొద్దు, నాకిష్టం లేదు. మీరే ఏదైతే చార్జీ విధిస్తారో మేం కూడా అదే చార్జీలు విధిస్తాం. ప్రతి దేశంతోనూ మేం ఇలాగే వ్యవహరిస్తాం." అని తేల్చి చెప్పినట్లు ట్రంప్ చెప్పారు.

"ఒకవేళ నేను 25శాతం పన్నులు విధిస్తానని చెప్పాననుకోండి, అబ్బో చాలా ఎక్కువ అంటారు. అందుకే నేను ఏం చెప్పదలచుకోలేదు..మీరేది విధిస్తే, మేం కూడా అదే విధిస్తాం...ఇప్పుడేం జరుగుతుందో తెలుసా? వారు ఆపేస్తారు." అని ట్రంప్ పేర్కొన్నారు.

అమెరికా నుండి వచ్చే కొన్ని దిగుమతులపై అంటే ఆటో మొబైల్ రంగ ఉత్పత్తులు వంటి వాటిపై భారత్ చాలా పెద్ద మొత్తంలో టారిఫ్‌లు విధిస్తుంది. అమెరికా తయారీ కార్లపై వంద శాతమూ టారిఫ్‌లు విధిస్తారని మస్క్ వ్యాఖ్యానించారు.

మోడీతో సంయుక్త పత్రికా సమావేశంలో పాల్గొన్నపుడు భారత్‌పై పరస్పర మిగతా 7లో

ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా

నేడే రామ్‌లీలా మైదానంలో పదవీ ప్రమాణ స్వీకారం



రేఖా గుప్తా

న్యూఢిల్లీ : ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి ఎన్నికపై దాదాపుగా గత రెండు వారాలుగా నెలకొన్న ఊహాగానాలకు బుధవారం తెరపడింది. షాలిమార్ బాగ్ నుండి తొలిసారిగా ఎంఎల్ఎగా ఎన్నికైన రేఖా గుప్తా ముఖ్యమంత్రి పదవిని చేపట్టనున్నారు. న్యూఢిల్లీలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో రేఖాగుప్తాను బిజెపి ఎమ్మెల్యేలు తమ శాసనసభా పక్ష నేతగా ఎన్నుకున్నారు. 'బిజెపి ఎంఎల్ఎలందరూ కలిసి రేఖా గుప్తాను శాసనసభా పక్ష నేతగా ఎన్నుకున్నారు. ఆమె గురువారం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారు.' అని ఢిల్లీ బిజెపి శాఖ ప్రకటించింది. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టింది. దీంతో మరోసారి ఢిల్లీ పీఠం మహిళా నేతను వరించింది. గురువారం రామ్‌లీలా మైదానంలో జరిగే ప్రమాణ స్వీకారానికి ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షా, బిజెపి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఎన్‌డిఎ నేతలు, కేంద్ర మంత్రులు, ఇతర ప్రముఖులు హాజరు కానున్నారు. అలాగే దాదాపు 30వేలమంది అతిథులను ఆహ్వానిస్తున్నారు. ప్రమాణ స్వీకారానికి ముందుగా సంగీత, నృత్యోత్సవాలతో సాంస్కృతిక కార్యక్రమం జరగనుంది.

ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికైన ఐదుగురు మహిళల్లో రేఖ ఒకరు. ఢిల్లీ యూనివర్శిటీలో చదువుకునే రోజుల్లోనే ఆమె ఎబివిపిలో పనిచేశారు. ఆర్‌ఎస్ఎస్‌లో క్రియాశీల సభ్యురాలిగా వున్న ఆమె ఢిల్లీ కౌన్సిలర్ల ఎన్నికల్లో 2007లో తొలిసారిగా విజయం సాధించారు. రేఖా గుప్తా ఢిల్లీకి నాల్గవ మహిళా ముఖ్యమంత్రి కానున్నారు. ఇప్పటివరకు సుష్మా స్వరాజ్, షీలా దీక్షిత్, అతిషిలు ఈ బాధ్యతలు చేపట్టిన వారిలో వున్నారు.



జిబిఎస్‌తో గుంటూరులో మరో మహిళ మృతి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గులియన్ బారే సిండ్రోమ్ వ్యాధితో (జిబిఎస్) బాధపడుతూ గుంటూరు ప్రభుత్వం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మరో మహిళ బుధవారం మరణించారు. నరసరావుపేటకు చెందిన షేక్ గౌహర్ జాన్ (44) ఈ నెల రెండవ తేదీన గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చేరారు. కొద్ది రోజులుగా వెంటిలేటర్‌పై చికిత్స పొందిన తర్వాత బుధవారం మృతి చెందారు. మరో ఆరుగురు చికిత్స పొందుతున్నారు. కాగా జిబిఎస్‌తో ప్రకాశం జిల్లా కొమరోలు మండలం అలసందలపల్లికి చెందిన కమలమ్మ మూడురోజుల క్రితం మృతి చెందారు. విశాఖ కెజిహెచ్‌లో ఈ నెల 17న విజయనగరం జిల్లా లక్కవరపు కోట మండలం మల్లివీడు గ్రామానికి చెందిన రేణుకా మహంతి (63) మరణించారు. దీంతో రాష్ట్రంలో జిబిఎస్ మృతుల సంఖ్య మూడుకు చేరింది.

క్రీడలకు పెద్దపీట

- అమరావతిలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మిస్తాం : మంత్రి నారా లోకేష్
- పద్మావతి యూనివర్సిటీలో ఇండోర్ స్టేడియం ప్రారంభం



మహిళా యూనివర్సిటీలో ఇండోర్ స్టేడియం ప్రారంభించిన అనంతరం షటిల్ ఆడుతున్న మంత్రి నారా లోకేష్

ప్రజాశక్తి- క్యాంపస్, తిరుపతి (మంగళం), తిరుపతి బ్యూరో

రాష్ట్రంలో క్రీడలకు పెద్దపీట వేస్తున్నామని, క్రీడలకు అనువైన వాతావరణాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి నారా లోకేష్ అన్నారు. తిరుపతి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో కేంద్ర ప్రభుత్వం, మహిళా యూనివర్సిటీ, శాప్ సంయుక్తంగా రూ.7.5 కోట్లతో నిర్మించిన ఖేలో ఇండియా మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ అమరావతిలో అధునాతన అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం, స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మిస్తామన్నారు. పద్మావతి యూనివర్సిటీ వేదికగా ఉత్తమ క్రీడాకారిణులను తయారు చేసేందుకు కొత్తగా నిర్మించిన ఇండోర్ స్టేడియం దోహదపడుతుందని పేర్కొన్నారు. క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం క్రీడాకారిణులతో కొద్దిసేపు షటిల్ ఆడి ఉత్సాహపరిచారు. అధునాతన సౌకర్యాలతో ఏర్పాటు చేసిన ఏరోబిక్స్, టైక్వాండో, యోగా మెడిటేషన్ సెంటర్లను ప్రారంభించారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) ఛైర్మన్ అనిమిని రవినాయుడు, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, శాప్ ఎండి గిరీషా, ఎంఎల్ఎలు ఆరణి శ్రీనివాసులు, పులివర్తి నాని, బొజ్జల సుధీర్‌రెడ్డి, ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్, కమిషనర్ మౌర్య, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఉమ, రిజిస్ట్రార్ రజని పాల్గొన్నారు.

కార్యకర్తలే టిడిపి అధినేతలు

టిడిపి కోటి సభ్యత్వంతో అతి పెద్ద కుటుంబంగా మారిన సందర్భంలో 'కార్యకర్తే టిడిపి అధినేతలని నారా లోకేష్ అన్నారు. తిరుపతి నియోజకవర్గ పర్యటనలో ముందుగా పార్టీ కార్యకర్తలు, నాయకులతో టిడిపి కార్యాలయంలో ఆయన సమావేశమయ్యారు. బాబు ష్యూరిటీ.. భవిష్యత్‌కు గ్యారంటీ, మన టిడిపి యాప్, సభ్యత్వ నమోదులో ఉత్తమ పనితీరు కనబర్చిన కార్యకర్తలను అభినందించారు. ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. సెకండ్ ఎఎన్ఎంలను క్రమబద్ధీకరించాలని, రెగ్యులర్ ఎఎన్ఎం మిగతా 7లో

విద్యుదుత్పత్తి పేరుతో భారీ కుంభకోణం

'యాక్సిస్' ఒప్పందం రద్దు చేయాలి : వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి- నెల్లూరు

రాష్ట్రంలో విద్యుదుత్పత్తి పేరుతో భారీ కుంభకోణం జరిగిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. ఆయన నెల్లూరులోని డాక్టరు రామచంద్రారెడ్డి భవన్‌లో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలపై తీవ్ర ఆర్థిక భారాలు మోపే, రైతులను, వినియోగదారులను మోసగించే దిశగా ప్రభుత్వాల అగ్రిమెంట్లు ఉన్నాయని వివరించారు. సౌరశక్తి, పవన, పంపుడ్ స్టోరేజీ ప్రాజెక్టుల పేర్లతో రైతుల నుంచి వేలాది ఎకరాల భూమిని అడ్డగోలుగా తీసుకుంటున్నారన్నారు. రైతులకు మాత్రం ఏడాదికి రూ.30 వేలు ఇస్తారని, అదే భూములపై విద్యుత్ ఉత్పత్తి దారులు ఏడాదికి రూ.2 నుంచి రూ.5 కోట్ల వరకు లబ్ధి పొందుతారని తెలిపారు. యాక్సిస్ ఎనర్జీ సంస్థకు నిబంధనల ప్రకారం అనుమతులు వచ్చే అవకాశం లేదని, అయినా అధిక మొత్తం చెల్లించేలా ఆ సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని చెప్పారు. రూ.2.49 తో అదానితో కుదుర్చుకున్న సోలార్ ఎనర్జీ ఒప్పదమే ఒక పెద్ద కుంభకోణమని, దానిని రద్దు చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తోందని చెప్పారు. తాజాగా యాక్సిస్ ఎనర్జీ కంపెనీతో రూ.4.23కు ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుందని, ఈ వ్యవహారంలో ఎంత ముట్టిందని ప్రశ్నించారు. యాక్సిస్‌తో కుదుర్చుకున్న ఒప్పందాన్ని కూడా రద్దుచేయాలని డిమాండ్ చేశారు. గ్రీన్ ఎనర్జీ పేరుతో అనంతపురం, సత్యసాయి జిల్లాల్లోనే కాకుండా అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, వైఎస్ఆర్, నంద్యాల జిల్లాల్లో వేలాది ఎకరాల భూములను రైతుల నుంచి ప్రభుత్వం తీసుకొని వాటిలో సోలార్ పవర్ ప్లాంట్లకు అనుమతులిచ్చిందన్నారు. గత ప్రభుత్వం రకరకాల పేర్లతో విద్యుత్ ఛార్జీలు వసూళ్లు చేసి ప్రజలపై రూ.32 వేల కోట్లు అదనపు భారం పెంచిందని తెలిపారు. తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, తగ్గిస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు రూ.16 వేల కోట్లు ట్రూఅప్ ఛార్జీల భారం మోపారని వివరించారు. సోలార్, గ్రీన్ ఎనర్జీ పేరుతో జరుగుతున్న హైబ్రీడ్ దోపిడీని నివారించకపోతే విద్యుత్తు ఒప్పందాలకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ఆలయాలను వ్యాపార దృష్టితో చూడకూడదు...

తిరుపతిలో గత మూడు రోజులుగా జరిగిన అంతర్జాతీయ దేవాలయాల కన్వెన్షన్‌లో ఐటిసి. ఎక్స్పో పేరుతో దేవాలయాలపై ప్రభుత్వం నియంత్రణ అవసరం లేదన్న వితండవాదాన్ని ప్రభుత్వాలు తీసుకొచ్చాయని చెప్పారు. తిరుమల కేంద్రంగా రూ.2.5 లక్షల కోట్లు వ్యాపారం జరుగుతోందని ఈ కన్వెన్షన్‌లో బిజెపి నేత అన్నామలై వ్యాఖ్యనించడం దేవాలయాన్ని వ్యాపారం కేంద్రంగా చూపి హిందూమతాన్ని కించపరచడం కాదా అని ప్రశ్నించారు. దేవాలయాలను వ్యాపార దృష్టితో చూడడం హిందూమతానికి ద్రోహం చేయడమేనన్నారు. దేవాలయాలను వ్యాపార కేంద్రాలుగా మార్చడానికి సిపిఎం వ్యతిరేకమని తెలిపారు.

అగ్రిగోల్డ్ డిపాజిట్లు చెల్లింపులకు చర్యలు తీసుకోవాలి

అగ్రిగోల్డ్ భూములను విక్రయించి ఎవరి డిపాజిట్లు వారికి చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించినా ప్రభుత్వం అమలు చేయకుండా యజమానులతో లాలూచీపడిందని. టిడిపి నాయకులు ఎక్కడికక్కడ ఆ భూములు కాజేసేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని శ్రీనివాసరావు అన్నారు. అగ్రిగోల్డ్ భూముల్లో జామాయిల్ చెట్లను అక్రమంగా నరికి తరలించిన విషయాన్ని పరిశీలించేందుకు వెళ్లిన సిపిఐ రాష్ట్ర నాయకులు ముప్పాళ్ల నాగేశ్వరరావుపైనా, కార్యకర్తలపైనా ఆ ప్రాంతంలోని మాఫియా దాడి చేయడం దుర్మార్గమన్నారు. దాడి చేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నెల్లూరు జిల్లాలోని కోవూరు షుగర్ ఫ్యాక్టరీ మూత కారణంగా 400 మంది ఉద్యోగులు, కార్మికులు, రైతుల కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. గడిచిన పదేళ్లలో ప్రభుత్వం వారికి పని చేసిన కాలానికి సంబంధించి రూ.23 కోట్ల బకాయిలు కూడా చెల్లించలేదని తెలిపారు. ప్రభుత్వం తక్షణ స్పందించి రాష్ట్రంలోని షుగర్ ఫ్యాక్టరీల కార్మికులకు, చెరుకు రైతులకు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, ఎం.మోహన్‌రావు, కె.అజయ్‌కుమార్, మూలి వెంగయ్య, ఎం.పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ సమావేశాలు ఏడాదిలో 65 రోజులైనా జరగాలి

- స్పీకర్ అయ్యన్న పాత్రుడు

ప్రజాశక్తి - పూసపాటిరేగ (విజయనగరం జిల్లా)

అసెంబ్లీ సమావేశాలు ఏడాదిలో 65 రోజులైనా జరగాలని స్పీకర్ అయ్యన్న పాత్రుడు తెలిపారు. విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలంలోని ఎస్ఎంఎస్ ఫార్మాలో నూతనంగా నిర్మించిన బ్లాక్‌ను ఆయన బుధవారం ప్రారంభించి మాట్లాడారు. ఎన్‌టిఆర్ హయాంలో అసెంబ్లీ సంవత్సరానికి 75 రోజులు పని చేసేదని, రాత్రి 12 గంటల వరకూ అసెంబ్లీలో బడ్జెట్ చర్చ జరిగేదని గుర్తు చేశారు. రాను రానూ రోజులు తగ్గిపోతున్నాయని తెలిపారు. ఇటీవల పాట్నాలో జరిగిన స్పీకర్ల సమావేశానికి హాజరయ్యానని, ఆ సమావేశంలో కూడా సంవత్సరానికి 65 రోజులు అసెంబ్లీ సమావేశాలు జరగాలని తాను తీర్మానం చేశానని, స్పీకర్లంతా ఆమోదించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగారాజు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పతివాడను కలిసిన స్పీకర్ అయ్యన్న

మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామి నాయుడును చల్లవానితోటలో ఆయన స్వగృహంలో అయన్నపాత్రుడు మర్యాద పూర్వకంగా కలిశారు. పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం పతివాడ మనువడు, పెళ్లి కుమారుడు రామానాయుడును ఆశీర్వదించారు. పతివాడ కుటుంబీకులను పరిచయం చేసుకున్నారు.

21న సుద్దాల అశోక్ తేజ 'శ్రమకావ్యం' గానం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

ప్రముఖ కవి, రచయిత డాక్టర్ సుద్దాల అశోక్ తేజ రచించిన 58వ 'శ్రమ కావ్యం' గానం ఈ నెల 21న తిరుపతిలో నిర్వహించనున్నట్లు వేమన విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు మల్లారపు నాగార్జున బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి యశోదనగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం సాయంత్రం 5 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి సుద్దాల అశోక్ తేజ ముఖ్య అతిథిగా హాజరై 'శ్రమ కావ్యం' గానం చేయనున్నట్లు వెల్లడించారు. 2016లో సుద్దాల రచించిన ఈ కావ్యానికి సాహితీ రంగంలో అంత్యంత ప్రాధాన్యత ఉందని తెలిపారు. మానవ పరిణామ క్రమంలో జరిగిన ప్రతి ఘట్టాన్ని అందులో శ్రమ పాత్రను అద్భుతంగా ఆయన వివరించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు, సిఐటియు తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి హాజరవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాహితీ ప్రియులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.


ఆందోళన చేస్తున్న కార్మికులను అరెస్టు చేస్తున్న పోలీసులు

పారిశుధ్య కార్మికుల పాకలు తొలగింపు

- మున్సిపల్ కార్యాలయం ముట్టడి.. ఆరుగురు అరెస్టు

ప్రజాశక్తి - బొబ్బిలి (విజయనగరం జిల్లా)

విజయనగరం జిల్లా బొబ్బిలిలోని పాకివీధి పక్కనున్న ఖాళీ స్థలంలో పారిశుధ్య కార్మికులు వేసుకున్న పాకలను మున్సిపల్, రెవెన్యూ, పోలీసులు బుధవారం తొలగించారు. ఆ స్థలంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ఇళ్ల పట్టాలు ఇస్తామని ఆరిగంగయ్య చైర్మన్‌గా ఉన్న సమయంలో కార్మికులతో డబ్బులు కట్టించుకున్నారు. అయినప్పటికీ పట్టాలు ఇవ్వలేదు. దీంతో పట్టాలివ్వాలని పలుమార్లు ఆందోళన చేసినా స్పందించకపోవడంతో కార్మికులు ఖాళీ స్థలాన్ని ఆక్రమించి పాకలు వేశారు. ఇదే స్థలంలో ప్రభుత్వం మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టింది. దీన్ని కార్మికులు అడ్డుకున్నారు. అధికారులు పోలీసుల సమక్షంలో జెసిబితో పాకలను తొలగించారు. దీనిని నిరసిస్తూ పారిశుధ్య కార్మికులు విధులు బహిష్కరించారు. కుటుంబ సభ్యులతో కలిసి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ ఆందోళనలో ఆరుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు.

బైండోవర్ కేసులు రద్దు చేయకపోతే పోరాటం

ఇళ్ల పట్టాలు ఇవ్వాలని పోరాటం చేసిన నాయకులు, కార్మికులపై బైండోవర్ కేసులు పెట్టడం సరికాదని సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేసులను రద్దు చేయకపోతే పోరాడతామని హెచ్చరించారు.

పారిశుధ్య కార్మికులకు న్యాయం జరిగేలా చూస్తాం : ఎమ్మెల్యే

పారిశుధ్య కార్మికులకు న్యాయం జరిగేలా చూస్తామని ఎమ్మెల్యే బేబినాయన హామీ ఇచ్చారు. పారిశుధ్య కార్మికుల ఆందోళన నేపథ్యంలో ఆయన స్పందించారు. కొంతమంది పారిశుధ్య కార్మికులు సిపిఎం నాయకులు శంకర్రావుతో కలిసి మున్సిపల్ కమిషనర్‌కు వినతి అందజేసి, ఎమ్మెల్యేకు పరిస్థితిని ఫోన్‌లో వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు గతంలో ఇచ్చిన మాట ప్రకారం ఆ స్థలాన్ని సమబంధిత అధికారులతో మాట్లాడి, వారికి ఇళ్ల స్థలాలు కేటాయించేలా చూస్తానని హామీ ఇచ్చారు.

పరామర్శ పేరుతో జగన్ డ్రామా

- మాజీ మంత్రి సోమిరెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రౌడీలు, దొంగలను తీసుకెళ్లి రైతు పరామర్శ పేరుతో జగన్ డ్రామా ఆడారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శించారు. డ్రామా ఆడటానికి వెళ్లినట్టు ఉంది తప్ప కష్టాల్లో ఉన్న మిర్చి రైతులను పరామర్శించడానికి వెళ్లినట్లు లేదని పేర్కొన్నారు. టిడిపి కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వైసిపి హయాంలో నల్ల తామర తెగులు సోకి లక్షల ఎకరాల మిర్చి పంట దెబ్బతిన్నప్పుడు రైతులను ఎందుకు పరామర్శించలేదని జగన్‌ను ప్రశ్నించారు. దేశంలో రైతుల ఆత్మహత్యల్లో మూడో స్థానానికి, కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండో స్థానానికి రాష్ట్రాన్ని తీసుకెళ్లారని విమర్శించారు. ఎవరి హయాంలో రైతులకు మేలు జరిగిందో చర్చకు సిద్ధమా? అని ప్రశ్నించారు. కాగా వైఎస్ జగన్ తన ఐదేళ్ల పాలనలో రైతుల సమస్యలను ఏనాడూ పట్టించుకోలేదని మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి విమర్శించారు.

- శాసనమండలి మాజీ ఛైర్మన్, ప్రభుత్వ సలహాదారు ఎంఎ షరీఫ్ టిడిపి కార్యాలయంలో బుధవారం గ్రీవెన్స్ నిర్వహించారు. బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రామ్‌ప్రసాద్‌తో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

వైసిపి ప్రధాన కార్యదర్శిగా శ్రీహరి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో



వైసిపి ప్రధాన కార్యదర్శి (మీడియా)గా పూడి శ్రీహరిని నియమించారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటన విడుదల చేశారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి ముఖ్య పౌరసంబంధాల అధికారిగా పనిచేసిన శ్రీహరి అనంతరం పార్టీని అంటిపెట్టుకుని ఉన్నారు. దీంతో ఆయన్ను పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు. అలాగే మార్కాపురం నియోజకవర్గానికి చెందిన రమణారెడ్డిని పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

కల్తీ నెయ్యి నిందితుల బెయిల్ పిటిషన్ నేటికి వాయిదా

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి ఘటనలో నలుగురు నిందితుల బెయిల్ పిటిషన్ వాదనలు గురువారానికి వాయిదా పడింది. నిందితులు ఉత్తరఖండ్‌కు చెందిన బోలేబాబా డెయిరీ మాజీ డైరెక్టర్లు పోమిల్‌జైన్, విపిన్‌జైన్‌తో పాటు వైష్ణవి డెయిరీ వినకాంత్ చావడా, ఎఆర్ డెయిరీ ఎండి రాజశేఖర్‌లు మొదటి విడతలో సిట్ కస్టడీలో విచారణకు సహకరించలేదని, మరోసారి వారిని విచారించేందుకు అవకాశం ఇవ్వాలని రెండో అదనపు మేజిస్ట్రేట్‌కు సిట్ అధికారులు వివరించారు. ఈ నేపథ్యంలో నిందితులు గత సోమవారం బెయిల్ కోసం దరఖాస్తు చేసుకున్న పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. గురువారం వాదోపవాదనలు జరగనున్నాయి.

ప్రభుత్వ విధానాలతో మూతపడనున్న ప్రాథమిక స్కూళ్లు

- గత ఆరున్నర సంవత్సరాలుగా 32వేల పాఠశాలలు మూత
- పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల విజయగౌరిని గెలిపించండి : మాజీ ఎమ్మెల్సీ విఠపు

ప్రజాశక్తి- కలెక్టరేట్ (విశాఖపట్నం)

ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తోన్న విధానాలతో మరికొన్ని ప్రాథమిక పాఠశాలలు మూతపడనున్నాయని, 24 వేల టీచర్ పోస్టులు రద్దయ్యే పరిస్థితి ఉందని మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం అన్నారు. గత ఆరున్నర సంవత్సరాలుగా ప్రభుత్వాలు అనుసరించిన విధానాల కారణంగా 6.50 లక్షల మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని, 32 వేల ప్రాథమిక పాఠశాలలు మూతపడ్డాయన్నారు. దీనివల్ల 12 వేల టీచర్ పోస్టులు రద్దయ్యాయని తెలిపారు. అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2007లో శాసనమండలి పునరుద్ధరించిన తర్వాత పిడిఎఫ్ తరపున గెలుపొందిన 14 మంది ఎమ్మెల్సీలు... ఉపాధ్యాయులు, అధ్యాపకులు, లెక్చరర్ల సమస్యలు, వారి ఉద్యోగ భద్రతపై ఎంతగానో కృషి చేశారన్నారు. ప్రస్తుతం పిడిఎఫ్ తరుపున పోటీ చేస్తున్న విజయగౌరి 30 సంవత్సరాల పాటు ఉద్యమాలలో ఉన్నారని, ఆమె కుటుంబం కూడా ఉద్యమాలతో ముడిపడి పనిచేస్తోందని తెలిపారు. మొదటిసారిగా ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ పదవికి పిడిఎఫ్ తరపున మహిళా అభ్యర్థిని పోటీలో నిలిపినట్లు చెప్పారు. ఎమ్మెల్సీగా విజయగౌరిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా కోరెడ్ల విజయగౌరి అవార్డులు పొందారని చెప్పారు. ఉపాధ్యాయుల సమస్యలు, ప్రజా సమస్యలపై ధర్నాలు, పికెటింగులు వంటి కార్యక్రమాల్లో పాల్గొని అరెస్టు అయిన సందర్భాలు ఉన్నాయన్నారు. ఆమెకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు మురళీధర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం

మే వేతనం మంజూరుకు చర్యలు

- జూనియర్ కళాశాలల కాంట్రాక్టు లెక్చరర్ల జెఎసి వినతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కాంట్రాక్ట్ లెక్చరర్లకు 2024 మే నెల వేతనం మంజూరుకు ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలని జూనియర్ కళాశాలల కాంట్రాక్ట్ లెక్చరర్ల జెఎసి కోరింది. ఈ మేరకు జెఎసి ఛైర్మన్ కె సురేష్, కో-ఛైర్మన్ కె శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2024 మేలో ఇంటర్ ఫెయిలైన విద్యార్థులు శిక్షణ తరగతుల నిర్వహణ, అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల విధులు, కళాశాలల ప్రవేశాల నిమిత్తం క్యాంపెయిన్ నిర్వహణలో కాంట్రాక్ట్ లెక్చరర్లు కీలకపాత్ర పోషించారని తెలిపారు. ఇంటర్మీడియట్ డైరెక్టర్ ఒక రోజు బ్రేక్‌తో మే నెల వేతనాలు చెల్లించేందుకు డిసెంబర్‌లో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారని తెలిపారు. ఆర్థిక లోటు, భారం పేరుతో ఆర్థికశాఖ జీతాలు చెల్లించలేమని ఫైల్ తిరస్కరించారని వివరించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్‌ను కలిసి విన్నవించామని పేర్కొన్నారు. ఈ అంశంపై జోక్యం చేసుకొని మే నెల కాలానికి వేతనం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

పేదలకు భారాలు.. సంపన్నులకు రాయితీలు

- కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ వామపక్షాల నిరసనలు

ప్రజాశక్తి-యంత్రాంగం

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను నిరసిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో బుధవారం పలు జిల్లాల్లో ఆందోళనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్ సంపన్నులకు, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందని తెలిపారు. ప్రజా సంక్షేమాన్ని నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ల ప్రయోజనం కోసం రూపొందించిన కేంద్ర బడ్జెట్‌ను సవరించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ సమస్యను ఈ బడ్జెట్ పూర్తిగా విస్మరించిందన్నారు. ఆహార సబ్సిడీలు, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి, సామాజిక సంక్షేమానికి పెట్టిన ఖర్చు గత ఏడాదికంటే బాగా తగ్గిపోయాయన్నారు. ధరల పెరుగుదల, జిఎస్‌టి పెంపుదలతో అనేక ఇబ్బందులు పడుతున్న కార్మికవర్గాన్ని ఈ బడ్జెట్ విస్మరించిందన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పెంచేందుకు చర్యలు తీసుకోవడం మానేసి, సంపన్నులకు రాయితీలివ్వడం, ఖర్చుల్లో కోత పెట్టడం గర్హనీయమన్నారు. ఇప్పటికైనా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని, రాష్ట్రాలకు నిధుల బదిలీని పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రాయోజిత పథకాలకు కూడా నిధులను గణనీయంగా పెంచాలని డిమాండ్ చేశారు.

తిరుపతి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శి వి.నాగరాజు, సిపిఐఎంఎల్ జిల్లా కార్యదర్శి ఆర్.హరికృష్ణ మాట్లాడుతూ.. బిజెపి విధానాలతో భారతదేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయ్యిందన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో రూపాయి విలువ దారుణంగా పతనమైందని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేస్తోందని ధ్వజమెత్తారు. శ్రీకాళహస్తి, పుత్తూరు, గూడూరుల్లో ఆందోళనలు చేశారు. కర్నూలు కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరసన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప పాల్గొని మాట్లాడారు. కర్నూలు జిల్లా ఆలూరు, ఆదోని, దేవనకొండలో ఆందోళనలు, నంద్యాల జిల్లా ఆత్మకూరులో ర్యాలీ చేపట్టారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నాలో సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మథరావు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వి.ఇందిర, సిపిఐ (ఎంఎల్) నాయకులు పి.రమణి పాల్గొని మాట్లాడారు. ప్రకాశం జిల్లా ఒంగోలు కలెక్టరేట్ ఎదుట ధర్నాలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి టి.సాగర్, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు ఎంఎస్ సాయి పాల్గొన్నారు.



తిరుపతి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న వామపక్షాల నేతలు

నత్తనడకన 'పోలవరం' పునరావాసం

- 373 నివాస ప్రాంతాల్లో 38 ప్రాంతాలే తరలింపు
- మొత్తం కావాల్సిన నిధులు రూ.33,470 కోట్లు
- ఇప్పటి వరకూ ఖర్చు చేసింది రూ.8,379 కోట్లు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పోలవరం ప్రాజెక్టును 2026 జూన్ లేదా డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం పునరావాస పనులను మాత్రం నత్తనడకన చేస్తోంది. పోలవరం ప్రాజెక్టు అథారిటీకి రాష్ట్ర ప్రభుత్వం పంపిన నివేదిక ప్రకారం పునరావాసానికి 33,470 కోట్ల రూపాయల అవసరం ఉంది. దీనిలో ఇప్పటి వరకు 8,379 కోట్ల రూపాయలను మాత్రమే ఖర్చు చేసినట్లు సమాచారం, మిగిలిన నిధుల విడుదల విషయంలో అటు కేంద్ర ప్రభుత్వం గాని, పోలవరం అథారిటీగాని స్పందిచడం లేదని అధికారులు అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పునరావాస నిధుల కోసం కేంద్రంపై ఒత్తిడి చేయడం లేదు. రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణ, సమీక్షలు సైతం ప్రాజెక్టు కాంక్రీటు పనులకు మాత్రమే పరిమితమైనాయి. ఇటీవల కేంద్రానికి పంపిన నివేదికలో అధికారులు అనేక కీలకాంశాలను ప్రస్తావించారు. దీని ప్రకారం పునరావాసం కోసం 1,67,765 ఎకరాలను సేకరించాల్సి ఉండగా 1,14,371 ఎకరాలను సేకరించారు. ఇంకా 53,393.84 ఎకరాలను సేకరించాల్సి ఉంది. 14 మండలాల్లో 222 రెవెన్యూ గ్రామాల పరిధిలో 373 నివాస ప్రాంతాలు ముంపునకు గురవుతుండగా వీటిల్లో 38 ప్రాంతాల్లోని ప్రజలను మాత్రమే ఇప్పటి వరకు తరలించారు. ఇంకా 335 ప్రాంతాల్లో ప్రజలను తరలించాల్సి ఉంది. ఆర్అండ్ఆర్ కాలనీలు ప్రణాళికను సైతం ప్రాజెక్టు ఎత్తును 41.15 మీటర్లకు పరిమితం చేసి రూపొందించారు. ఆ పరిధిలో ఉండే ప్రజల కోసం 75 ఆర్అండ్ఆర్ కాలనీలు నిర్మించాల్సి ఉండగా ఇప్పటి వరకు 26 మాత్రమే పూర్తయ్యాయి. ప్రాజెక్టు పూర్తిస్థాయి 45.72 మీటర్ల పరిధిలో ముంపునకు గురయ్యే 58,600 కుటుంబాలకు కాలనీల ప్రణాళికకు సంబంధించిన ఊసే ప్రభుత్వం వద్ద లేదు. కేంద్రానికి పంపిన నివేదికలోనూ ఆ విషయాన్ని ప్రస్తావించలేదు. ప్రాజెక్టు ముంపు పరిధిలో 1,06,660 కుటుంబాలను తరలించాల్సి ఉండగా ఇప్పటి వరకూ 14,356 కుటుంబాలను తరలించారు.

నిధులూ అంతంత మాత్రమే...!

భూసేకరణకు రూ.12,096.24 కోట్లు అవసరం ఉంది దీనికి గానూ. రూ.5751.78 కోట్లు మాత్రమే ఇప్పటివరకు ఖర్చు చేశారు. ఆర్అండ్ఆర్ పనులకు రూ.13,262 కోట్లు కావాల్సి ఉండగా రూ.1,307.10 కోట్లు ఖర్చు చేశారు. ఇంకా రూ.10,299.49 కోట్లు అవసరం ఉంది. మొత్తంగా రూ.33,470.44 కోట్లకుగాను, ఇప్పటి వరకూ రూ.8,379.15 కోట్లు ఖర్చు చేశారు. పనులు పూర్తయ్యేం దుకు ఇంకా రూ.25,091.29 కోట్లు అవసరం ఉంది.

ఎంఎస్‌పితో రైతులకు నష్టం!

- 'మిర్చి'కి పెరగనున్న డిమాండ్
- మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మిర్చికి కనీస మద్దతు ధర ప్రకటిస్తే రైతులు నష్టపోతారనే ఉద్దేశంతో ప్రకటించలేదని వ్యవసాయ, సహకార, మార్కెటింగ్‌శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. బహిరంగ మార్కెట్‌లో మిర్చికి డిమాండ్ పెరుగుతుందని తెలిపారు. సచివాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శ్రీలంక, చైనా, మలేషియా తదితర దేశాలకు మిర్చి ఎగుమతి అయ్యేదని తెలిపారు. అయితే ఆయా దేశాలు సొంతంగా మిర్చి పంట సాగు చేసుకోవడంతో ఎగుమతులు చాలా తగ్గిపోవడం వల్ల ధర తగ్గిందన్నారు. చైనాలో మిర్చి పంట సరిగ్గా లేకపోవడం వల్ల ఆ దేశం మళ్లీ మిర్చి పంటపై ఆధారపడే పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. ఫలితంగా ధరలు భారీగా పెరిగే పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం మిర్చికి కనీస మద్దతు ధర ప్రకటించినట్లయితే రైతులు పెద్దయెత్తున నష్టపోయే అవకాశం ఉందన్నారు. లాభదాయకతను దృష్టిలో పెట్టుకుని రైతులు కొంతమంది పత్తి, మొక్కజొన్న, కందులు తదితర ప్రత్యామ్నాయ పంటలవైపు మారారని తెలిపారు. దీంతో ఈ ఏడాది 2 లక్షల ఎకరాల్లో మిర్చి సాగు తగ్గిందని వివరించారు. మిర్చి రైతులకు సాధ్యమైనంత మేర సహకరించాలని, మద్దతు ధరను కూడా పెద్దయెత్తున పెంచాలని కేంద్రానికి ముఖ్యమంత్రి నాలుగు సార్లు లేఖలు రాశారని, ఈ అంశంపైనే గురువారం ఢిల్లీ కూడా వెళ్లారని వివరించారు. కేంద్ర మంత్రుల బృందంతో ముఖ్యమంత్రి చర్చించనున్నారని, వాటి ఫలితాలు ఆశాజనకంగా ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విషయాలను ప్రధాన ప్రతిపక్ష పార్టీ నాయకులు వక్రీకరిస్తూ తమ ప్రభుత్వంపై బురద జల్లే విధంగా రాజకీయం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. పదేళ్లలో మిర్చి ధర అత్యధికంగా రూ.13,600 మాత్రమే ఉందని తెలిపారు. వ్యవసాయ అనుబంధ రంగాలను గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిర్వీర్యం చేశారని విమర్శించారు. వచ్చే బడ్జెట్‌లో మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్‌ను పెద్దయెత్తున ప్రతిపాదిస్తా మన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సంచాలకులు ఢిల్లీరావు, మార్కెటింగ్‌శాఖ సంచాలకులు, రైతు బజార్ల సిఇఒ విజయ సునీత పాల్గొన్నారు.

ప్రాణ త్యాగాలు చేసైనా స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకుంటాం

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి -ఉక్కునగరం (విశాఖపట్నం)

ప్రాణ త్యాగాలు చేసైనా విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకుంటామని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు స్పష్టం చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 1469 రోజుకు చేరాయి. ఈ దీక్షల్లో ఐఎన్‌టియుసికి చెందిన వివిధ విభాగాల కార్మికులు కూర్చుని నిరసన తెలిపారు. దీక్షలనుద్దేశించి పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, శ్రీనివాసరావు మాట్లాడుతూ.. స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు వేలాది మంది భూములు త్యాగం చేశారని, అనేక మంది ప్రాణత్యాగాలు సైతం చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు వచ్చిన సమస్యను పరిష్కరించుకునేందుకు కార్మికులు ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నారని కేంద్ర ప్రభుత్వం గుర్తించాలన్నారు.

రాజకీయాల్లో యువత పాత్ర ముఖ్యం

- సజ్జల రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాజకీయాల్లో యువత పాత్ర ఎక్కువగా ఉంటే నిర్ణయాలు అంత బాగుంటాయని వైసిపి కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం జరిగిన యూత్, స్టూడెంట్ విభాగాల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి పాలనలో పెద్దయెత్తున సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. టిడిపి ప్రభుత్వంపై అతి తక్కువ కాలంలో ప్రజా వ్యతిరేకత వచ్చిందన్నారు. జగన్‌పై తప్పుడు ప్రచారం చేస్తూ పాలకులు కాలం వెళ్లదీస్తున్నారు తప్ప పరిపాలన ఏమీ జరగడం లేదని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అందులో యువజన, స్టూడెంట్స్ పాత్ర ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. మిర్చి రైతులను జగన్ కలిస్తే ప్రభుత్వానికి వచ్చిన నష్టం ఏమిటో చెప్పాలని వైసిపి నాయకులు సాకే శైలజానాథ్ ప్రశ్నించారు. జగన్ కదిలే వరకూ రైతులను ఆదుకోవాలన్న ఆలోచన ప్రభుత్వం చేయలేదన్నారు.

నేడు గవర్నర్‌ను కలవనున్న వైసిపి నాయకులు

గుంటూరు పర్యటనలో భద్రతా వైఫల్యంపై గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేస్తామని వైసిపి నాయకులు లేళ్ల అప్పిరెడ్డి తెలిపారు. జెడ్‌ప్లస్ కేటగిరి భద్రత ఉన్న జగన్‌కు కనీస భద్రత కల్పించలేకపోవడంపై ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు.

రంగరాజన్‌కు జగన్ పరామర్శ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఇటీవల దాడికి గురైన చిలుకూరు బాలాజీ టెంపుల్ అర్చకులు రంగరాజన్‌ను వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ఫోన్లో పరామర్శించారు. బుధవారం రంగరాజన్‌తో మాట్లాడిన ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. బాధ్యతగా వ్యవహరిస్తున్న వ్యక్తులపై దాడి చేయడం సరికాదని, రంగరాజన్‌కు అండగా ఉంటామని హామీనిచ్చారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

హెల్త్ ఎడ్యుకేటర్ పోస్టుల భర్తీకి చర్యలు

- కమిషనరుకు అసోసియేషన్ వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా వైద్యారోగ్యశాఖలో ఖాళీగా ఉన్న హెల్త్ ఎడ్యుకేటర్ పోస్టులను పిజిడిహెచ్‌పిఇ అర్హతలున్న ఎంపిహెచ్‌ఎస్/ఎంపిహెచ్‌ఎలతో తక్షణమే భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఎపి స్టేట్ హెల్త్ ఎడ్యుకేటర్స్ సర్వీస్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్-అమరావతి డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం గొల్లపూడిలోని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ పద్మావతికి అసోసియేషన్ స్టేట్ అధ్యక్షులు ఎం వెంకటరమణ, జనరల్ సెక్రటరీ సిహెచ్ సుధాకర్ వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జోనల్ వారీ డిఎం అండ్‌హెచ్‌ఒ కార్యాలయాల్లో ఖాళీగా ఉన్న డిప్యూటీ డిఇఎంఒ పోస్టులు సీనియారిటీ ప్రకారం అర్హులైన హెల్త్ ఎడ్యుకేటర్స్‌తో భర్తీ చేసేందుకు ఆర్‌డిఎం అండ్ హెచ్‌ఎస్‌లకు ఆదేశాలు జారీ చేయాలని ఆమెకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ.. సమాజంలో రోజురోజుకూ పుట్టుకొస్తున్న కొత్తరకాల వ్యాధులు, సీజనల్ వ్యాధుల నివారణ, నియంత్రణ, నిర్మూలన చర్యలు, ఎన్‌సిడి-సిడి సర్వే నిర్వహణ, మాతా, శిశు సంరక్షణ సేవలు గురించి ప్రజలకు అవసరమైన పరిజ్ఞానంతో అవగాహన కల్పించాలని కోరినట్లు తెలిపారు. జిల్లా, మండల స్థాయిల్లో ఆశా కార్యకర్తలు, గ్రామ, వార్డు సచివాలయాల ఆరోగ్య కార్యదర్శులకు, ఆరోగ్య కార్యక్రమాలపై శిక్షణ ఇచ్చేందుకు హెల్త్ ఎడ్యుకేటర్స్‌కు అవసరమైన శిక్షణ ముందస్తుగా ఇవ్వడంతోపాటు టిఒసెస్‌గా నియమించాలన్నారు.

ఆర్మీ జవాన్ మృతి

- ఫీల్డ్ ఫైరింగ్ ప్రాక్టీసులో మిస్‌ఫైర్

ప్రజాశక్తి-బాపట్ల

ఫీల్డ్ ఫైరింగ్ ప్రాక్టీసు చేస్తుండగా మిస్ ఫైర్ జరిగి బాపట్ల జిల్లా పిట్లలవానిపాలెం మండలం గౌడపాలెంకు చెందిన ఆర్మీ జవాను పరిశా వెంకట్ (27) మంగళవారం రాజస్థాన్‌లో మృతి చెందారు. ఈ విషయాన్ని బుధవారం మృతుని కుటుంబసభ్యులకు ఆర్మీ అధికారులు తెలియజేశారు. గౌడపాలెంకు చెందిన పరిశా శ్రీనివాసరావు, శివపార్వతి దంపతుల పెద్ద కుమారుడు వెంకట్.. రాజస్థాన్ ఆర్మీ రెజిమెంట్‌లో సిపాయిగా పనిచేస్తున్నారు. ఫీల్డ్ ఫైరింగ్ ప్రాక్టీసు చేస్తూ మిస్ ఫైర్ అయ్యి మరణించారు. వెంకట్ సోదరుడు గోపికృష్ణ కూడా ఆర్మీలో పనిచేస్తున్నారు. వెంకట్ మృతదేహాన్ని స్వగ్రామం చేర్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు ఆర్మీ అధికారులు తెలియజేశారు. గురువారం ఉదయానికి వెంకట్ మృతదేహం స్వగ్రామానికి చేరుకోనుంది. సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులకు ఆర్మీ అధికారులు తెలియజేశారు. వెంకట్‌కు భార్య, కుమార్తె ఉన్నారు.

'ఉక్కు' కాంట్రాక్టు కార్మికులపై కేంద్రం దాడి

- ఇప్పటికే 700 మందిపై వేటు
- మరో 2,400 మంది తొలగింపే లక్ష్యంగా ముందుకు
- నేడు సమ్మె నోటీసు యోచనలో కార్మికవర్గం



ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తిలో అత్యంత పనిభారం మోస్తున్న 12 వేల మంది కాంట్రాక్టు కార్మికులను తొలగించే చర్యలను కేంద్రం తీవ్రతరం చేసింది. తొలుత నాలుగు వేల మందిని తొలగించేందుకు గతేడాది అక్టోబర్ ఒకటిన ఢిల్లీ నుంచి ప్లాంట్‌కు వచ్చి రెండు రోజుల పాటు రాత్రీ పగలూ ఇక్కడే తిష్టవేసి ఉక్కు సహాయ కార్యదర్శి జాబితాలను తయారు చేయడంపై కార్మికులంతా అప్పట్లో తీవ్రస్థాయిలో పోరాడారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం కూడా ఒకేసారి నాలుగు వేల మందిని తొలగిస్తే ఉద్రిక్త పరిస్థితి ఏర్పడుతుందని కేంద్రానికి నివేదించడంతో ఆ ప్రక్రియ కాస్త ఆగింది. కానీ, ఆ తర్వాత చాపకింద నీరులా 700 మందికి ప్లాంట్ యాజమాన్యం ఉద్వాసన పలికేసింది. మిగతా వారిని ఎలా తొలగించాలనే ప్రణాళికలతో తాజాగా ముందుకెళ్తోంది. మరో 2,400 మంది కాంట్రాక్టు కార్మికుల జాబితాలను తయారు చేసి గేటు పాస్‌లు లాక్కొనే కుట్రలను కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో ఉక్కు అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘాలన్నీ కలిసి ఈ నెల 20న సమ్మె నోటీసు ఇచ్చి అదే రోజు సాయంత్రం 5.30 గంటలకు ర్యాలీ, అడ్మిన్ బిల్డింగ్ వద్ద బహిరంగ సభ నిర్వహించాలని భావిస్తున్నాయి. ఇప్పటికే తొలగించిన 700 మందిని తిరిగి తీసుకోవాలని, మరో 2,400 మందిని నిలిపేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఆపాలని డిమాండ్ చేస్తూ నిరవధిక సమ్మెకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నాయి.

బుకాయింపు మాటలతో నెట్టుకొస్తున్న యాజమాన్యం

ఉక్కు యాజమాన్యం, అధికారులతో ఈ నెల ఐదున స్టీల్ కాంట్రాక్టు కార్మిక సంఘాలు భేటీ అయ్యాయి. 2,400 మందిని నిలిపివేసే యోచన లేదంటూ యాజమాన్యం బుకాయింపు మాటలు చెప్పుకొచ్చింది. కానీ, ఆచరణ వేరుగా ఉంది. ఇప్పటికే ఉన్నటువంటి పాస్ హోల్డర్ల స్థానంలో గ్రూపు పాస్‌లు ఇస్తుండడం కాంట్రాక్టు కార్మికుల్లో ఆందోళన నెలకొంది.

సిఎంఎస్ డిపార్టుమెంట్‌లో 25 ఏళ్లుగా 30 మంది కార్మికులు యాన్యువల్ మెయింటినెన్స్ కాంట్రాక్టు (ఎఎంసి) పద్ధతిన పనిచేస్తున్నారు. కాంట్రాక్టరు మధ్యలో వెళ్లిపోయారు. 16 నెలలుగా టెండరు ఆగిపోయి వీరంతా రోడ్డున పడ్డారు. తాజాగా ఇప్పుడు అదే పని కోసం 11 నెలల తాత్కాలిక టెండరు పిలిచి 30 మంది స్థానంలో కేవలం 19 మంది కాంట్రాక్టు కార్మికులను మాత్రమే పెట్టుకున్నారు. 11 మందిని తొలగించేశారు. ఇలా చాపకింద నీరులా వివిధ డిపార్టుమెంట్లలో కాంట్రాక్టు కార్మికులను ఇంటికి పంపించే కుట్రలు కొనసాగుతున్నాయి. ఉక్కు ఉత్పత్తుల అమ్మకాలకు గుండెకాయ వంటి క్వాలిటీ ఇన్‌ఫెక్షన్ పనులు నిలిపేసి 140 మందిని బయటకు నెట్టేశారు. కార్లు, జీపులు తీసేసి మరో 50 మంది పొట్టగొట్టారు. ఎవరినీ తొలగించం, అపోహలు పడొద్దు అంటూనే వెనక నుంచి వేటు వేసుకుంటూ స్టీల్ యాజమాన్యం ముందుకెళ్తోంది. జిందాల్ స్టీల్‌లో ఎలాగైతే కాంట్రాక్టు కార్మికులను 'అడ్డా' మీద కూలీలుగా మార్చారో విశాఖ స్టీల్‌లోనూ ఇదే అమలు చేసే యోచనలో కేంద్రం ఉన్నట్టు స్పష్టమవుతోంది.

ప్యాకేజీ ప్రకటించినా...

స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు రూ.11,400 కోట్లు ప్యాకేజీ ఇచ్చామని బిజెపి చోటా, మోటా నేతలు చెప్పుకొంటున్నారు. అయితే, ప్లాంట్‌ను కేంద్రంలోని బిజెపి ప్రైవేట్ వారికి కట్టబెట్టే చర్యలను ఎక్కడా విడనాడలేదని కర్మాగారంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు చెప్పకనే చెబుతున్నాయి. వంద శాతం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యూహాత్మక అమ్మకం నిర్ణయం నుంచి వెనక్కి వచ్చినట్టుగా ఎక్కడా ప్రధాని మోడీ ఇంతవరకు ప్రకటన చేయలేదు. ప్యాకేజీని కూడా ప్లాంట్ ప్రగతికి వెచ్చించలేదు. ఆ డబ్బులతో ప్లాంట్‌లో స్పేర్స్ కొనడానికి లేదు. రా మెటీరియల్ కోసం ఒక్క రూపాయి కూడా తీయకూడదన్న నిబంధన విధించారు. కార్మికులకు ఆరు నెలలుగా జీతాల్లేకపోయినా అందుకు కూడా వాడలేదు. కేవలం పాత అప్పులు తీర్చడానికి, జిఎస్‌టి చెల్లింపులకు మాత్రమే ఆ నిధులను వాడాలన్న నిబంధనను యాజమాన్యం అమలు చేస్తూ వస్తోంది.

ఇసిఆర్‌ఎఫ్‌కు అనుమతులివ్వండి

- కేంద్ర జలశక్తి మంత్రిని కలిసిన రామానాయుడు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పోలవరం ప్రాజెక్టులోని ఎర్త్ కం రాక్‌ఫిల్ డ్యామ్ (ఇసిఆర్‌ఎఫ్) నిర్మాణానికి పెండింగ్‌లో ఉన్న అనుమతులు వెంటనే మంజూరు చేయాలని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు.. కేంద్ర మంత్రి సిఆర్ పాటిల్‌ను కోరారు. రాజస్థాన్‌లోని ఉదయపూర్‌లో అఖిల భారత స్థాయిలో జరుగుతున్న రాష్ట్రాల జలవనరులశాఖ మంత్రుల సమావేశానికి హాజరైన మంత్రి రామానాయుడు అక్కడే కేంద్ర మంత్రిని కలిసి రాష్ట్రంలో నీటివనరులు, జరుగుతున్న పనులు, కావాల్సిన సాయం తదితర అంశాలపై కేంద్ర మంత్రికి నివేదిక సమర్పించారు. 2025 డిసెంబర్ నాటికి డయాఫ్రం వాల్, 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసేలా ఎప్పటికప్పుడు అధికారులు, ఏజెన్సీలతో సిఎం సమీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డయాఫ్రం వాల్ ప్రస్తుతం రెండు కట్టర్లతో ప్రారంభమైందని, త్వరలో మూడో కట్టర్‌ను కూడా అందుబాటులోకి తీసుకొస్తామని వివరించారు. దీంతోపాటు ఇసిఆర్‌ఎఫ్ కూడా నిర్మించేందుకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. గ్యాప్-1లో ఇప్పటికే డివాల్ నిర్మాణం పూర్తయిందని వివరించారు. ప్రాజెక్టు వివరాలను ప్రతినెలా కేంద్రానికి తెలపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారని, దానికి అనుగుణంగా ప్రతినెలా కేంద్రానికి పనుల వివరాలు పంపిస్తామని పేర్కొన్నారు. సాంకేతిక అంశాలకు సంబంధించి డిజైన్లను త్వరితగతిన ఆమోదించి పంపించాలని కోరారు. దీనికి స్పందించిన కేంద్ర మంత్రి పోలవరం ప్రాజెక్టు పూర్తికి సహకరిస్తామని, త్వరలో పోలవరం ప్రాజెక్టును సందర్శిస్తానని హామీనిచ్చారు.

టిటిడి బోర్డు మెంబర్‌పై చర్యలు

- పలువురి డిమాండ్ - సిఎం ఆరా..!

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

శ్రీవారి మహాద్వారం వద్ద విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి బాలాజీపై దేవస్థానం పాలకమండలి సభ్యులు నరేష్‌కుమార్ బూతులు మాట్లాడటాన్ని పలువురు నిరసించారు. ఈ విషయమై దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని టిటిడి ఎస్‌సి, ఎస్‌టి ఉద్యోగ సంఘ నాయకులు ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో కలిశారు. పాలకమండలి సభ్యులు నరేష్‌కుమార్‌ను బోర్డు నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. బాలాజీపై చర్యలకు తీసుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ గౌరవాధ్యక్షులు టి.సుబ్రమణ్యం డిమాండ్ చేశారు. టిటిడి పాలకమండలి సభ్యుడి వ్యాఖ్యలను టిటిడి ఎస్‌డబ్ల్యుయుఎఫ్ నాయకులు గోల్కొండ వెంకటేశం, ఎం.నాగార్జున, గుణశేఖర్, టిటిడి యూనియన్ నాయకులు చీర్ల కిరణ్ ఓ ప్రకటనలో ఖండించారు. పత్రికల్లోనూ, సోషల్ మీడియాలోనూ వార్తలు రావడంతో అసలేం జరిగిందని టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ వెంకయ్య చౌదరిని చంద్రబాబు ఆరా తీశారు. సిసి ఫుటేజీలను పరిశీలించి, నివేదిక పంపించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.



ఉపాధ్యాయులతో కలిసి మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

12వ పిఆర్‌సి ఏదీ?

- యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి- నక్కపల్లి (అనకాపల్లి జిల్లా)

2023 జులై 1 నుంచి రావాల్సిన 12వ పిఆర్‌సి జాడ ఎక్కడని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు ప్రశ్నించారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో బుధవారం యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉపాధ్యాయులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం 11వ పిఆర్‌సిలో 23 శాతం ఫిట్‌మెంట్ మాత్రమే ఇచ్చి ఉద్యోగ, ఉపాధ్యాయులను మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో ఏర్పడిన టిడిపి కూటమి ప్రభుత్వం 12 పిఆర్‌సికి సంబంధించి ఒక్క మాటైనా మాట్లాకపోవడం సరికాదన్నారు.

ప్రతి ఐదేళ్లకోసారి పిఆర్‌సి కమిషన్ వేసి ద్రవ్యోల్బణం ఆధారంగా ఉద్యోగుల వేతనాలను స్థిరీకరించడం ఉద్యోగుల హక్కు అని, ఆ హక్కును ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం 12వ పిఆర్‌సి చైర్మన్‌ను నియమించాలని, రిపోర్టు వచ్చేలోపు ఐఆర్ 30 శాతం ప్రకటించాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన సుమారు రూ.25 వేల కోట్ల బకాయిలు తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ బడి పట్ల తల్లిదండ్రులకు నమ్మకాన్ని కలిగించేలా ప్రభుత్వ విధానాలు ఉండాలని అన్నారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.చిన్నబ్బాయి మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, ఉద్యోగ, ఉపాధ్యాయ హక్కులను నిలబెట్టడం కోసం ఈ నెల 27న జరుగుతున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కోరెడ్ల విజయగౌరిని గెలిపించాలని కోరారు.

ప్రజలకు మెరుగైన సేవలు

- మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు డిఎస్‌ఒ, డిఎమ్‌లు సిద్ధంగా ఉండాలని పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. విజయవాడ ఆటోనగర్‌లోని సివిల్ సప్లై భవన్‌లో మంత్రి అధ్యక్షతన సివిల్ సప్లై అధికారుతో బుధవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అధికారులందరూ టీమ్ స్పిరిట్‌తో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు జవాబుదారీ తనం పెంచే విధంగా పనిచేయాలని, ఇక్కడ సివిల్ సప్లై కార్పొరేషన్, సివిల్ సప్లై డిపార్టుమెంట్ రెండూ కలిసి ఒకే నిర్ణయంతో ముందుకు సాగాలని సూచించారు.

25 ఏళ్ల క్రితం తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రేషన్ షాపు నుంచి ఒక బస్తా బియ్యం దారి మళ్ళితే వెంటనే ఫోన్ వచ్చేదని, ఆ విధంగా ప్రజలకు రేషన్ మాఫియాపై అవగాహన పెంచాలని సూచించారు. ఎండియు వాహనాలపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. వచ్చే అకడమిక్ సంవత్సరం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం, సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌కు పౌర సరఫరాలశాఖ నుంచి సన్న బియ్యాన్ని ప్రత్యేక ప్యాకింగ్‌తో అందించబోతున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ సమీక్షా సమావేశంలో పౌర సరఫరాలశాఖ కమిషనరు సౌరబ్‌గౌర్, మేనేజింగ్ డైరెక్టర్ మనజీర్ జిలాని, అన్ని జిల్లాల సివిల్ సప్లై, తూనికలు, కొలతలు, విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు.



పంట పొలాలను పరిశీలిస్తున్న నాయకులు

బెంగళూరు- కోల్‌కత్తా హైవే బాధితులకు న్యాయం చేయాలి

- ఎపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-బ్రహ్మంగారిమఠం

బెంగళూరు-కోల్‌కత్తా గ్రీన్‌ఫీల్డ్ హైవేలో భాగంగా వైఎస్ఆర్ జిల్లా బ్రహ్మంగారి మఠం మండలంలో భూములు కోల్పోతున్న రైతులందరికీ న్యాయమైన నష్టపరిహారం అందజేయాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మల్లేపల్లి పంచాయతీ పరిధిలోని చెంచయ్యగారిపల్లి, శ్రీరాంనగర్, లింగాలదిన్నె, ఎద్దులయాపల్లి, తదితర గ్రామాల్లో ఆయన పర్యటించారు. రైతులు కోల్పోతున్న పంట పొలాలను పరిశీలించారు. అనంతరం స్థానిక రైతులతో ప్రభాకర్‌రెడ్డి మాట్లాడారు. రైతులకు ఎలాంటి నష్టపరిహారమూ ఇవ్వకుండా భూముల్లో రోడ్లు వేయడం దుర్మార్గమన్నారు. గతంలో గ్రామసభలు పెట్టినప్పుడు రైతులకు నష్టపరిహారం ఇచ్చిన తర్వాతనే పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చిన రెవెన్యూ అధికారులు ఇప్పుడు ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో భూములకు సంబంధించిన సాంకేతిక సమస్యలు పరిష్కరించి, రైతులందరికీ నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నష్టపరిహారం చెల్లించని పక్షంలో రైతులందరినీ సమీకరించి దశల వారీ పోరాటాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. రైతులకు న్యాయం జరగకుండా పనులు చేపడితే అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి.శివకుమార్, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఇ-పోస్ మిషన్ల డ్యామేజీ రికవరీలపై ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలి

- ఎస్‌డబ్ల్యుఎఫ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఇ-పోస్ మిషన్ల డ్యామేజీలపై రికవరీల కోసం ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని ఎస్‌డబ్ల్యుఎఫ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎస్‌డబ్ల్యుఎఫ్ గౌరవాధ్యక్షులు షేక్ జిలానీ బాషా, ప్రధాన కార్యదర్శి అయ్యప్పరెడ్డి బుధవారం ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావుకు వినతిపత్రం అందజేశారు. ఏ ప్రభుత్వ రంగ సంస్థల్లోనూ రికవరీలు చేయాలని ఆదేశాలు ఉండవని, ప్రభుత్వ సిసిఎ రూల్స్ ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులకు ఫెనాల్టీల రూపంలో రికవరీలు విధించే విధానం లేదన్నారు. ఆర్‌టిసిలో రికవరీ విధానం కొనసాగించడం ప్రమాణాలకు విరుద్ధమన్నారు. రికవరీ విధానాన్ని ఆర్‌టిసి డ్రైవర్లు, కండక్టర్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు. కదులుతున్న బస్సులో టిమ్స్ ఇ-పోస్ మిషన్లతో టిక్కెట్లు ఇవ్వాల్సిన పరిస్థితులు ఉన్నాయని, రద్దీగా ఉన్న సమయంలో రన్నింగ్ బస్సులో మిషన్‌కు ఏదైనా డ్యామేజీ జరిగే అవకాశాలుంటాయని, డ్యామేజ్‌కు డ్రైవర్, కండక్టర్‌లను బాధ్యులను చేయడం అన్యాయమని, తక్షణమే రికవరీల కోసం ఇచ్చిన ఉత్తర్వులు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

'సూపర్ సిక్స్'పై చంద్రబాబు చిత్తశుద్ధిని రూపించుకోవాలి

- వైఎస్ షర్మిల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సూపర్ సిక్స్ పథకాలపై సిఎం చంద్రబాబు చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని, కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని అసెంబ్లీ వేదికగా ప్రశ్నించే ధైర్యం వైసిపికి లేదని పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. బుధవారం ఎక్స్ ట్విట్టర్‌లో ఆమె పోస్ట్ చేశారు. అసెంబ్లీకి వెళ్లని జగన్‌కు, వైసిపి ఎమ్మెల్యేలకు ప్రజా సమస్యలపై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. నేరస్తులు, దౌర్జన్యం చేసిన వారిని జైలుకు వెళ్లి పరామర్శ చేసే జగన్‌కు అసెంబ్లీకి వెళ్లేందుకు మొహం చెల్లడం లేదని పేర్కొన్నారు. ఈ నెలాఖరులో పెట్టే బడ్జెట్‌లో సూపర్ సిక్స్ పథకాలకు అగ్రభాగం నిధులు కేటాయించాలని, అన్ని పథకాలనూ ఈ ఏడాది నుంచే అమలు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు. వైసిపి ఎమ్మెల్యేలు ఈ బడ్జెట్ సమావేశాలకైనా వెళ్లాలన్నారు. లేకుంటే వైసిపి ఎమ్మెల్యేలు వెంటనే శాసనసభ సభ్యత్వాలకు రాజీనామా చేయాలన్నారు.

నాటుసారా రహిత రాష్ట్రంపై దృష్టి

- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర
- ఒంగోలులో నవోదయం 2.0 ప్రారంభం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్ (ప్రకాశం జిల్లా)



ప్రతిజ్ఞ చేస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు

నాటు సారాపై యుద్ధం చేయడానికి 'నవోదయం - 2.0' కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. నాటు సారా తయారీ, వినియోగాన్ని నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నవోదయం -2.0 కార్యక్రమాన్ని ప్రకాశం జిల్లా ఒంగోలు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామితో కలిసి ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. 2016లో నవోదయం కార్యక్రమంతో దాదాపు 10 జిల్లాల్లో నాటు సారాను నిర్మూలించామన్నారు. తరువాత వచ్చిన ప్రభుత్వం నవోదయాన్ని పట్టించుకోలేదని తెలిపారు. గంజాయి, డ్రగ్స్, నాటుసారా విషయంలో యువత అప్రమత్తంగా ఉండాలని, గంజాయి, డ్రగ్స్ ఎక్కడ కనిపించినా, ఎక్కడ అమ్మకాలు జరుగుతున్నా టోల్ ఫ్రీ నెంబర్ 14405, 1972కు సమాచారం అందించాలని కోరారు. మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ.. యువత నిర్వీర్యం కాకూడదనే ఆలోచనతోనే ప్రభుత్వం ఇన్ని చర్యలు చేపట్టిందని, ఎక్సైజ్ అధికారులు ఇదే స్ఫూర్తితో క్షేత్రస్థాయిలో పనిచేయాలని కోరారు. ముందుగా నాటు సారా, డ్రగ్స్, గంజాయి వినియోగించడం వలన కలిగే దుష్ప్రభావాలను తెలియజేస్తూ సమాజంలో చైతన్యం నింపేలా రూపొందించిన ప్రత్యేక గీతాన్ని మంత్రులు విడుదల చేశారు.

వైభవంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి- శ్రీశైలం ప్రాజెక్టు



సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా నృత్యం చేస్తున్న చిన్నారులు

మహాశివరాత్రిని పురస్కరించుకొని నవాహిక దీక్షతో 11 రోజులపాటు ఈ నెల 19 నుంచి మార్చి 1 వరకు నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు దేవస్థానానికి యాత్రికులు, శివస్వాముల తరలి వచ్చారు. ఉదయం ఆలయ ప్రాంగణంలో ఉత్సవ ప్రారంభ కార్యక్రమాలు ఆగమ శాస్త్రానుసారం నిర్వహించారు. శ్రీశైలం దేవస్థానం ఇఒ ఎం శ్రీనివాసరావు దంపతులు సంబంధిత అధికారులు, స్థానాచార్యులు, (అధ్యాపక) అర్చక స్వాములు, వేద పండితులు పాల్గొన్నారు. యాగశాల ప్రవేశం, వేద స్వస్తి, శివ సంకల్పం, పుణ్యాహవచనం, చండీశ్వర పూజ, కంకణ పూజ, కంకణ ధారణ, రుత్విగ్వరణం, అఖండ స్థాపన, రుద్ర కలశస్థాపన, అంకురార్పణ, ధ్వజారోహణ తదితర పూజాది కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. యాత్రికులకు అన్ని సౌకర్యాలూ కల్పించారు. వివిధ ప్రాంతాల నుండి యాత్రికులు శ్రీశైలానికి తరలివచ్చారు. శివదీక్ష చేస్తున్న శివస్వాములు కాలినడకన శ్రీశైలానికి చేరుకున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

కర్నూలు జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటి బ్రహ్మోత్సవాలకు ఇన్‌చార్జ్‌గా బందోబస్తును పర్యవేక్షించారు. భద్రత చర్యలను పరిశీలించారు. అనంతరం స్వామి అమ్మవాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌పి విక్రాంత్ మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి వారిని దర్శించుకోవడానికి వచ్చే యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పగడ్బందీగా సిబ్బందిని నియమించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అడిషనల్ ఎస్‌పి యుగంధర్ బాబు, ఆత్మకూరు డిఎస్‌పి రామాంజి నాయక్ పాల్గొన్నారు.

అహుడా వార్డు ప్లానర్ ఆత్మహత్య

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

అనంతపురం, హిందూపురం అర్బన్ అథారిటీ డెవలప్‌మెంట్ (అహుడా) కార్యాలయంలో పని చేస్తున్న వార్డు ప్లానర్ ఆత్మహత్య చేసుకున్నారు. ఇందుకు సంబంధించి మృతురాలి తల్లిదండ్రులు, పోలీసులు తెలిపిన వివరాలు మేరకు.. అహుడాలో వార్డు ప్లానర్ నాగశ్రీ (32)కి ఎనిమిదేళ్ల క్రితం సాఫ్ట్‌వేర్ ద్వారకేశ్వరరావుతో వివాహం అయ్యింది. ప్రస్తుతం ఆయన బెంగళూరులో విధులు నిర్వహిస్తున్నారు. వారికి మూడేళ్ల కుమార్తె ఆద్య ఉంది. అనంతపురం నగరంలోని మారుతీనగర్‌లో నివసిస్తున్నారు. మంగళవారం రాత్రి ఫోన్‌లో భార్యాభర్తలు ఏదో విషయంపై మాటామాటా అనుకున్నారు. దీంతో మనస్తాపానికి లోనైన నాగశ్రీ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ సభ్యులు గుర్తించేలోపు ఆమె మరణించారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం సర్వజన ఆస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఎస్‌సి కార్పొరేషన్ బలోపేతానికి చర్యలు

- ఎపి మాల వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్



విలేకరులతో మాట్లాడుతున్న విజయ్ కుమార్, పక్కన కె.కమలమ్మ, రాధిక

ఎస్‌సి కార్పొరేషన్ బలోపేతానికి చర్యలు తీసుకుంటామని ఎపి మాల వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ పి.విజయ్ కుమార్ తెలిపారు. బుధవారం అనంతపురంలోని దామోదరం సంజీవయ్య భవనంలోని నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్‌సి కార్పొరేషన్ బలోపేతం చేసేందుకు టిడిపి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. గతం కన్నా మిన్నగా వారికి మెరుగైన అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఇందులో భాగంగానే క్షేత్రస్థాయిలో పర్యటించి ఎస్‌సిలకు సంబంధించిన అన్ని అంశాలపై లోతైన అధ్యయనం చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూపొందించిన విజన్ డాక్యుమెంట్ 2047లో భాగంగా ఎస్‌సి కుటుంబాల నుంచి పారిశ్రామిక వేత్తలను తయారు చేస్తామన్నారు. గత వైసిపి పాలకులు ఐదేళ్లపాటు సబ్ ప్లాన్ నిధులను ఇష్టానుసారంగా ఇతర పథకాలకు మళ్లించారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎపి మాల వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కె.కమలమ్మ, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి రాధిక పాల్గొన్నారు.

సంపాదకీయం

పేరుకే స్వదేశీ!

అమెరికాకు చెందిన ఇ.వి (ఎలక్ట్రిక్ వెహికల్స్) దిగ్గజం టెస్లా భారత్ మార్కెట్‌లోకి ప్రవేశిస్తోంది. ఢిల్లీ, ముంబై కేంద్రాలుగా 13 రకాల ఉద్యోగాలకు ఆ సంస్థ విడుదల చేసిన నోటిఫికేషన్ ఇప్పుడు మార్కెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆ నోటిఫికేషన్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం ప్రస్తుతానికి ఆ సంస్థ భారత్‌లో షోరూమ్‌లు మాత్రమే ఏర్పాటు చేయనుందని అర్ధమవుతోంది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇటీవల జరిపిన అమెరికా పర్యటన సందర్భంగా టెస్లా వ్యవస్థాపకుడు, అమెరికన్ టెక్ బిలియనీర్ ఎలన్ మస్క్‌తో సమావేశం అయిన సంగతి తెలిసిందే. ఎలన్ మస్క్‌కు, అమెరికా అధినేత ట్రంప్‌నకు ఉన్న సన్నిహిత సంబంధాల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ నేపథ్యంలో మోడీ పర్యటన తరువాత భారత్‌లో వ్యాపార కార్యకలాపాలు ప్రారంభించడానికి టెస్లా సిద్ధం కావడం ఆసక్తికరంగా మారింది. అదే సమయంలో స్వదేశీ ఇ.వి పరిశ్రమ భవిష్యత్ కూడా చర్చనీయాంశంగా మారింది. మోడీ అమెరికా పర్యటనకు ముందే ఎలక్ట్రిక్ కార్లపై 110 శాతంగా ఉన్న దిగుమతి సుంకాన్ని భారత ప్రభుత్వం 70 శాతానికి తగ్గించింది. దాదాపుగా అదే సమయంలో మోడీకి అత్యంత సన్నిహితుడైన భారత కార్పొరేట్ దిగ్గజం అదానిపై అమెరికాలో నమోదైన కేసులకు సంబంధించి చట్టసవరణకు ట్రంప్ నిర్ణయించడం గమనార్హం. మొత్తంమీద మోడీ పర్యటన అటు ఎలన్ మస్క్‌కు, ఇటు అదానికి ఉభయ తారకంగా మారడం కీలకమైన అంశం!

ఎలక్ట్రిక్ వాహనాల రంగంలో విస్తారమైన మార్కెట్ అవకాశాలున్న భారత్‌పై టెస్లా దృష్టి ఇప్పటిది కాదు. కొన్ని సంవత్సరాల నుండి ఆ సంస్థ అధినేత ఎలన్ మస్క్ ఈ దిశలో ప్రయత్నాలు చేస్తున్నారు. దిగుమతి చేసుకునే ఇ.వి కార్లపై భారత ప్రభుత్వం విధించే సుంకాలు ఆ ప్రయత్నాలకు తీవ్ర ఆటంకంగా మారాయి. 2021లో దీనిపై ఆయన బాహాటంగానే అసంతృప్తి వ్యక్తం చేశారు. టెస్లా తన వాహనాలను భారత్‌లో విడుదల చేయాలని భావిస్తోందని, అయితే ప్రపంచంలో ఎక్కడా లేనంత సుంకాలు అక్కడ ఉన్నాయని ఆయన ట్విట్టర్లో పేర్కొన్నారు. ఇప్పుడు ఆ అడ్డును కూడా మోడీ సర్కారు తొలగించడంతో భారత్‌లో టెస్లా ప్రవేశానికి మార్గం సుగమమైంది. అయితే, ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లో తీవ్ర పోటీని ఎదుర్కుంటూ, అమ్మకాలు కూడా క్షీణిస్తున్న సమయంలో టెస్లా భారత్‌లోకి అడుగు పెడుతుండటం గమనార్హం. పన్నెండేళ్ల తరువాత టెస్లా కార్ల అమ్మకాలు గత ఏడాది మొదటిసారి తగ్గాయి. 2023తో పోలిస్తే 2024లో 1.1శాతం అమ్మకాలు క్షీణించినట్లు తేలింది. చైనాకు చెందిన బివైడి నుండి టెస్లా తీవ్ర పోటీ ఎదుర్కుంటోంది. గత ఏడాది టెస్లా ప్రపంచవ్యాప్తంగా 17.9 లక్షల యూనిట్ల ఎలక్ట్రిక్ కార్లను విక్రయించగా, బివైడి 17.6 లక్షల యూనిట్లను అమ్మింది. నంబర్-1 ర్యాంకును నిలబెట్టుకోవడానికి మూడు, నాలుగు సార్లు టెస్లా ధరలు తగ్గించినప్పటికీ అమ్మకాల క్షీణత కొనసాగింది. ఫోర్డ్, జనరల్ మోటార్స్, నిస్సాన్ వంటి సంస్థలతో పాటు రివియన్, లూసిడ్ మోటార్స్ వంటి స్టార్టప్‌లు కూడా టెస్లాకు పోటీగా నిలిచి, మార్కెట్ వాటాను ప్రభావితం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో చైనా సంస్థ బివైడి ఈ ఏడాది టెస్లాను అధిగమించే అవకాశం ఉందన్న అంచనాల నేపథ్యంలో భారత మార్కెట్ తలుపులు తెరుచుకోవడం గమనార్హం.

దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్ గణనీయంగా పెరుగుతోంది. 2023లో ఈ మార్కెట్ 8.03 బిలియన్ డాలర్లుగా ఉండగా, ప్రస్తుత సంవత్సరానికి 54.41, 2029 నాటికి 110.74 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా! మరోవైపు కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టి తగ్గింపుతో పాటు, అనేక రాయితీలు కూడా ఇస్తోంది. ఈ అవకాశాలను వినియోగించుకోవడానికి టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, టివిఎస్ మోటార్, హీరో ఎలక్ట్రిక్ వంటి భారతీయ పరిశ్రమలు ప్రయత్నాలు చేస్తున్నాయి. బెంగళూరు ప్రధాన కార్యాలయంగా ఉన్న ఓలా ఎలక్ట్రిక్ సంస్థ కూడా కార్ల తయారీ పట్ల ఆసక్తి ప్రకటించింది. ఈ ప్రయత్నాల ప్రారంభ దశలోనే టెస్లా వంటి నెం.1 అంతర్జాతీయ సంస్థతో పోటీ పడాల్సిన పరిస్థితి ఈ సంస్థలకు ఏర్పడింది. మొత్తంమీద, 'మేక్ ఇన్ ఇండియా..స్వదేశీ' అంటూ జపం చేసే మోడీ ప్రభుత్వ మాటలకు, చేతలకు పొంతన ఉండదన్న విషయం టెస్లాకు రెడ్ కార్పెట్ పరవడంతో మరోమారు స్పష్టమైంది.

మంచి మాట



ఒక దేశం గొప్పతనం
ఆ దేశం
ప్రజలకు కల్పించిన హక్కులపై
ఆధారపడి వుంటుంది.
-హెచ్.జె.లాస్కి,
బ్రిటిష్ ఆర్థికవేత్త.

కమ్యూనిస్టు వ్యతిరేకతకు కాలం చెల్లింది

సందర్భం



వి. శ్రీనివాసరావు

ఫిబ్రవరి 21న ప్రపంచవ్యాపితంగా 'రెడ్ బుక్స్ డే' నిర్వహించనున్నారు. అంతర్జాతీయ వామపక్ష ప్రచురణాలయ సంస్థలు దీన్ని నిర్వహిస్తున్నాయి. 1848 ఫిబ్రవరి 21న మొదటిసారి "కమ్యూనిస్టు ప్రణాళిక" విడుదలైన సందర్భంగా 2020 నుండి ప్రతి సంవత్సరం రెడ్ బుక్స్ డే నిర్వహిస్తున్నారు. మొదటి ఏడాది అనేకచోట్ల 'కమ్యూనిస్టు ప్రణాళిక'ను బహిరంగంగా చదివారు. అధ్యయనం చేశారు. 2023 నుండి సిపిఐ(యం) శ్రేణులు కూడా ఇందులో ప్రత్యక్షంగా పాల్గొంటున్నాయి. ప్రతి సంవత్సరం ఒక పుస్తకాన్ని ఎంపిక చేసుకొని ఈ సందర్భంగా ప్రాచుర్యం కల్పించడం, అధ్యయనం చేయడం జరుగుతోంది. ఈ సంవత్సరం లెనిన్ రచించిన "రాజ్యం-విప్లవం" అనే పుస్తకాన్ని రాష్ట్రంలో ఎంచుకున్నాము. 2024-25 లెనిన్ శత వర్ధంతి ప్రపంచమంతా జరుపుతున్నారు. అందుకే ఈసారి లెనిన్ పుస్తకాన్ని ఎంపిక చేసుకున్నాము.


కమ్యూనిస్టు సాహిత్యానికి ప్రపంచవ్యాపితంగా తిరిగి ప్రాచుర్యం పెరుగుతోంది. కమ్యూనిజానికి కాలం చెల్లిందని దాదాపు గత మూడు దశాబ్దాలుగా పెట్టుబడిదారీ మేధావులు, మీడియా ఊదరగొట్టింది. యువతరాన్ని (మిలీనియల్స్) అంటే 2000 సంవత్సరం నాటికి 18 సంవత్సరాలు నిండినవారు ఇప్పటికి వారి వయస్సు 40-45 మధ్య ఉండే తరం దాదాపు కమ్యూనిజానికి, కమ్యూనిస్టు ఉద్యమాలకు దూరమైంది. కెరీర్‌పై వారి దృష్టిని కేంద్రీకరించారు. స్వీయ సమర్థతపై ఎంత ఎత్తుకైనా ఎదగొచ్చని, సంఘాలు, ఉద్యమాలు అవసరం లేదని, ఇజాలకు కాలం చెల్లిందని, టూరిజమ్ మిగిలిందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ పాత చింతకాయ పచ్చడి సిద్ధాంతాన్ని చంద్రబాబు నాయుడు లాంటి వారు ఇంకా పట్టుకొని వేళ్లాడుతున్నారు. ఈ మధ్య ఢిల్లీ పర్యటనలో ఇదే బాణీలో మాట్లాడి మోడీ, ఆర్‌ఎస్‌ఎస్‌ల ఆశీర్వాదం కోసం తాపత్రయ పడ్డారు. ప్రపంచమంతా మారుతోంది. కమ్యూనిజానికి కాలం చెల్లిందన్న సిద్ధాంతానికి కాలం చెల్లిందని వారూ గుర్తించారు.

స్వీయ సమర్థతపై ఎంత ఎత్తుకైనా ఎదగొచ్చని, సంఘాలు, ఉద్యమాలు అవసరం లేదని, ఇజాలకు కాలం చెల్లిందని, టూరిజమ్ మిగిలిందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ పాత చింతకాయ పచ్చడి సిద్ధాంతాన్ని చంద్రబాబు నాయుడు లాంటి వారు ఇంకా పట్టుకొని వేళ్లాడుతున్నారు. ఈ మధ్య ఢిల్లీ పర్యటనలో ఇదే బాణీలో మాట్లాడి మోడీ, ఆర్‌ఎస్‌ఎస్‌ల ఆశీర్వాదం కోసం తాపత్రయ పడ్డారు. ప్రపంచమంతా మారుతోంది. కమ్యూనిజానికి కాలం చెల్లిందన్న సిద్ధాంతానికి కాలం చెల్లిందని వారూ గుర్తించారు. తాజా ట్రంప్ ప్రకటనలే అందుకు నిదర్శనం.

తాజా ట్రంప్ ప్రకటనలే అందుకు నిదర్శనం.

సోవియట్ యూనియన్ కూలిపోయాక కమ్యూనిజం పాతాళానికి తొక్కబడిందని, అది ఇక తిరిగి లేవదని అమెరికా గర్వంగా ప్రకటించింది. ప్రపంచీకరణను మన లాంటి దేశాలపై రుద్దింది. మన తలుపులు బార్లా తెరిపించి పెట్టుబడులతో వచ్చి మన ప్రభుత్వ రంగాన్ని, ప్రకృతి వనరుల్ని, మన సంపదను దోచుకున్నారు. సంపద ఎక్కువై సంక్షోభంలో పడ్డారు. తీవ్రమైన ఆర్థిక అసమానతలు పెట్టుబడిదారీ వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టాయి. 176 సంవత్సరాల క్రితం కమ్యూనిస్టు ప్రణాళిక ద్వారా మార్క్స్, ఎంగెల్స్‌లు అదే చెప్పారు. శాస్త్ర-సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పెంచే ఉత్పత్తిని కొనే శక్తి ప్రజలకు సన్నగిల్లుతుందన్నారు. నేడదే జరుగుతోంది. తాజాగా పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే 2024-25లో ప్రజల కొనుగోలు శక్తి తగ్గిందని, ఆర్థిక వ్యవస్థ మందగించిందని వాపోయారు. ఆ తర్వాత చంద్రబాబు నాయుడు ప్రజలు అదనపు భారాలు భరించే స్థితిలో లేరని పేర్కొన్నారు. ఎట్టకేలకు వాస్తవాన్ని గుర్తించాల్సి వచ్చింది. పెట్టుబడిదారీ వ్యవస్థ ఈ సంక్షోభం నుండి బయట పడాలంటే ప్రజల ఆదాయాలు పెంచాలని, కొనుగోలు శక్తిని పెంచి మార్కెట్‌లో డిమాండ్ సృష్టించాలని ప్రముఖ దినపత్రికలు ఎకనమిక్ టైమ్స్, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, హిందూ, బిజినెస్‌లైన్, బిబిసి, బిజినెస్ స్టాండర్డ్ సంపాదకీయాలు, వ్యాసాలు ప్రచురించాయి. ఈ వాస్తవాన్ని మార్క్స్-ఎంగెల్స్‌ల సిద్ధాంతాలను మరింత బలంగా ధృవీకరిస్తున్నాయి. మార్కెట్ కుదించుకుపోవడంతో కాదేదీ మార్కెట్‌కు అనర్హమంటూ పెట్టుబడిదారులు దేవాలయ వ్యవస్థను కూడా వ్యాపారీకరించాలని ఇటీవల తిరుపతి ఐటిసి ఎక్స్‌పో పేరుతో అంతర్జాతీయ దేవాలయాల నిర్వహణ సదస్సును పెట్టారు. దేవాలయాల ద్వారా రూ.6.5 లక్షల కోట్లు టర్నోవర్ జరుగుతోందని లెక్కలు చెప్పారు. దేవాలయ భూముల్ని కౌలుకు చేసుకుంటున్న పేద కౌలుదార్లను వెళ్లగొట్టి కార్పొరేట్ కంపెనీలకు వాటిని అప్పగించి దేవాలయాల ఆదాయాలను పెంచాలని ప్రతిపాదిస్తున్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ సంక్షోభం నుండి గట్టెక్కడానికి దేవుళ్ళను, గుడులను, భక్తిని కూడా వ్యాపారంగా మార్చి వాడుకుంటున్నారని మరోసారి రుజువైంది. అందుకే మార్క్సిజం ఇప్పటికీ సజీవమైంది. అందుకే మార్క్స్, ఎంగెల్స్, లెనిన్, స్టాలిన్, మావో, హోచిమిన్, కాస్ట్రో, గ్రాంస్కీ, డిమిట్రోవ్ తదితర అంతర్జాతీయ విప్లవకారుల రచనలను, ఇఎంఎస్ నంబూద్రిపాద్, సుందరయ్య, భగత్ సింగ్ లాంటి యోధులు రాసిన పుస్తకాలను ఈ తరం అధ్యయనం చేస్తే వర్తమాన సమస్యలను శాస్త్రీయంగా అర్థం చేసుకోవచ్చు.

పెట్టుబడిదారీ వ్యవస్థ సంక్షోభం నుండి గట్టెక్కడానికి దేవుళ్ళను, గుడులను, భక్తిని కూడా వ్యాపారంగా మార్చి వాడుకుంటున్నారని మరోసారి రుజువైంది. అందుకే మార్క్సిజం ఇప్పటికీ సజీవమైంది. అందుకే మార్క్స్, ఎంగెల్స్, లెనిన్, స్టాలిన్, మావో, హోచిమిన్, కాస్ట్రో, గ్రాంస్కీ, డిమిట్రోవ్ తదితర అంతర్జాతీయ విప్లవకారుల రచనలను, ఇ.ఎం.ఎస్ నంబూద్రిపాద్, సుందరయ్య, భగత్ సింగ్ లాంటి యోధులు రాసిన పుస్తకాలను ఈ తరం అధ్యయనం చేస్తే వర్తమాన సమస్యలను శాస్త్రీయంగా అర్థం చేసుకోవచ్చు.



ఫిబ్రవరి 21 రెడ్ బుక్స్ డే

ఇప్పటి వరకు సాగిన విద్యా విధానం విద్యార్థులకు సామాజిక స్పృహ నుండి దూరం చేసింది. రాజకీయాలు వద్దంటూ తమకు సేవ చేసే ఉద్యోగులుగా మార్చుకుంది. పెట్టుబడుల అంతర్జాతీయీకరణతో వచ్చిన నూతన అవకాశాలతో కొన్ని రంగాలలో ఉద్యోగాలు పెరిగాయి. ఐ.టి లాంటి పరిశ్రమలు విస్తరించాయి. ఇప్పుడు వాటి ప్రగతికి బ్రేక్ పడింది. వేతనాలు, సౌకర్యాలు తగ్గిపోతున్నాయి. "అమెరికా ఫస్ట్" అంటూ ట్రంప్ భారతీయ విద్యార్థులను, ఉద్యోగులను చట్ట వ్యతిరేకులంటూ అవమానకరంగా సంకెళ్ళు వేసి వెనక్కి పంపిస్తున్నది. భారత మాత గురించి ఆకాశానికి ఎగిరి నినాదమిచ్చే మోడీ మౌనంగా అవమానాన్ని దిగమింగి భారతీయ ఆత్మ గౌరవాన్ని ట్రంప్‌కు తాకట్టు పెట్టారు. అదానీపై కేసు లేకుండా చేసుకోడానికి దేశ ప్రతిష్టను ఫణంగా పెట్టారు. యువతరం ఆశలు సన్నగిల్లుతున్నాయి. వారికి భవిష్యత్తు అగమ్యగోచరంగా ఉంది. ప్రత్యామ్నాయం కోసం అన్వేషిస్తున్నారు. ఈ క్రమంలో తిరిగి సోషలిజం వైపు ఆలోచిస్తున్నారు. దాంతో నేడు పాలకులకు భయం పట్టుకుంది.

'ప్రపంచాన్ని కమ్యూనిజమనే భూతం ఆవహించింద'ని 'కమ్యూనిస్టు ప్రణాళిక'లో పెట్టుబడిదారులను ఉద్దేశించి మార్క్స్, ఎంగెల్స్ చెప్పారు. నేడదే ట్రంప్ మాటల్లో కనిపిస్తోంది. కమ్యూనిజాన్ని పాతాళానికి తొక్కామని సంబరపడుతున్న పాలకులు...తనకు కమ్యూనిజమే ప్రథమ శతృవని ట్రంప్ ప్రకటించడంతో ఉలిక్కిపడుతున్నారు. పాతాళానికి తొక్కబడిన కమ్యూనిజం లేచి తిరిగి పెట్టుబడిదారులకు నిద్ర లేకుండా చేసే శక్తిగా ఎలా ఎదిగింది? శ్రీలంక, నేపాల్, లాటిన్ అమెరికాలలో ఎలా నిలదొక్కుకుంది? ఇత్యాది ప్రశ్నలు పాలకులకు ప్రశ్నలుగానే మిగిలాయి.

దేశంలో ప్రజలు ముఖ్యంగా యువతరం ఆశలను నెరవేర్చడంలో విఫలమైన మోడీ వారి ఆలోచనలను మతం వైపు మళ్ళించి రాజకీయ పబ్బం గడుపుకోడానికి కుంభమేళా సహా అనేక అవకాశాలను దుర్వినియోగం చేస్తున్నారు. మతోన్మాదాన్ని ప్రేరేపిస్తున్నారు. 2014లో యువతకు మోడీ చేసిన వాగ్దానాలు పూర్తిగా భంగమయ్యాయి. అధికారాన్ని, కార్పొరేట్ లాభాలను, ఆధిపత్యాన్ని కాపాడుకోవడానికే మతోన్మాదాన్ని ప్రేరేపిస్తున్నారు. దీన్ని ప్రశ్నించిన భక్తులు, పురోహితులపై సైతం దాడులకు దిగుతున్నారు. వారికి హిందూ మతం మీదకన్నా హిందూత్వ పేరుతో మతోన్మాద రాజకీయాలు చేయడంపైనే ఆసక్తి ఎక్కువగా ఉంది.

మన రాష్ట్రంలో సైతం మతోన్మాద ప్రమాదం పెరిగింది. గుడుల చుట్టూ రాజకీయం మొదలైంది. దానికి ఆటంకంగా వచ్చే అభ్యుదయ సాహిత్యంపై మతోన్మాదులు దాడులు చేస్తున్నారు. ఇటీవల నెల్లూరులో సింహపురి పుస్తక మహోత్సవంపై దాడి చేయడానికి ప్రయత్నించి విఫలమయ్యారు. అక్కడున్న ప్రజలే వారిని తిప్పికొట్టారు. తిరుపతి భారతీయ విద్యాభవన్ నిర్వహించిన పుస్తక ప్రదర్శనలో విశాలాంధ్రపై దాడి చేశారు. తిరుపతిలోని పుస్తక ప్రియులంతా ఐక్యమై దాన్ని ఖండించారు. ఇలా పుస్తకాలపై దాడి కొత్త కాదు. 2015 ఫిబ్రవరి 20వ తేదీన పన్సారేను హత్య చేశారు. ఆయన రాసిన "ఎవరీ శివాజీ?" పుస్తకమే వారి ఆగ్రహానికి కారణం. అలాగే గౌరీ లంకేశ్ లాంటి జర్నలిస్టును హత్య చేశారు. ఇవన్నీ అభ్యుదయంపై, పుస్తకంపై చేసిన దాడులే. సమాజాన్ని మార్చాలనుకునే శక్తులకు పుస్తకమే ఆయుధం. విజ్ఞానమే సాధనం. భూమి గుండ్రంగా వుందన్నందుకు కోపర్నిస్ లాంటి వారిని తగలబెట్టినా, డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని తిరస్కరించినా సైన్సు ఆగలేదు. శాస్త్ర-సాంకేతిక పరిజ్ఞానం మానవాభ్యున్నతికి బాటలు వేస్తున్నది. సామాజిక రంగంలో శాస్త్రమే కమ్యూనిజం. దాని లక్ష్యం సోషలిజం సాధన. దాన్ని సాధించే దిశలో ఆయుధమే మార్క్సిస్టు సాహిత్యం. దాన్ని యువతరంలోకి తీసుకుపోయి వారికి దిక్సూచిలా మార్చడానికే ఫిబ్రవరి 21న రెడ్ బుక్స్ డే నిర్వహిస్తున్నారు. ఇది ఒక్కరోజు వ్యవహారం కాదు. ఈ స్ఫూర్తితో సంవత్సరం పొడవునా, ఇంకా చెప్పాలంటే జీవితాంతం అధ్యయనం చేయడానికి రెడ్ బుక్స్ డే స్ఫూర్తినిస్తుంది.

/ వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కార్యదర్శి /

ఏ విప్లవకారుడైనా ప్రాథమికంగా చదవాల్సిన పుస్తకం లెనిన్ రచించిన "రాజ్యం-విప్లవం". అది బూర్జువా ప్రజాస్వామ్యం పట్ల వున్న భ్రమలను అద్భుతంగా ఎండగడుతుంది. రాజ్యం వర్గ పరిపాలనా సాధనమని తేటతెల్లం చేస్తుంది. దీన్ని లోతుగా అవగాహన చేసుకోకుండా శ్రామికవర్గ నియంతృత్వాన్ని ఎవరూ అర్థం చేసుకోలేరు.

- మావో,
పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా నిర్మాత.

రాజ్యం పాలకవర్గానికి పనిముట్టుగా ఎలా ఉపయోగపడుతుందో అర్థం చేసుకోవడానికి లెనిన్ మనకు అందించిన "రాజ్యం-విప్లవం" పుస్తకం తప్పనిసరిగా చదవాలి.

- ఫైడెల్ కాస్ట్రో,
క్యూబా విప్లవకారుడు, క్యూబా పూర్వ అధ్యక్షుడు.

పాత రాజ్యాంగ యంత్రాంగాన్ని కార్మికవర్గం ఎందుకు కూలదోయాలనే విషయం మీద ఈ పుస్తకం నాకు అద్భుతమైన అవగాహనను కలిగించింది. ఈ పుస్తకంలో లెనిన్ చూపించిన స్పష్టత, విప్లవకర స్ఫూర్తి...విముక్తి కోసం మనం చేసే పోరాటానికి ఒక రూపాన్ని ఇచ్చాయి.

- హోచిమిన్,
వియత్నాం విప్లవ నేత, వియత్నాం పూర్వ అధ్యక్షుడు.

లెనిన్ "రాజ్యం-విప్లవం" విప్లవకారులందరికీ తప్పనిసరి పాఠ్యగ్రంథం. అది కేవలం బూర్జువా రాజ్యాన్ని కూలదోయవలసిన అవసరాన్ని మాత్రమే గాక...ప్రజల పునాదిగా రూపొందే నూతన వ్యవస్థను నిర్మించాల్సిన అవసరాన్ని కూడా వివరిస్తుంది.

- చే గువేరా, మార్క్సిస్టు విప్లవకారుడు.

లెనిన్ రాసిన "రాజ్యం-విప్లవం" సోషలిస్టు తాత్వికతకు ఒక గొప్ప చేర్పు. అక్టోబర్ విప్లవ కాలంలోనూ, తదనంతర కాలంలోనూ సోషలిజాన్ని నిర్మించడంలో కార్మికవర్గ రాజ్యపు అవసరాన్ని ఆ పుస్తకం చూపించింది.

- నికితా కృశ్చేవ్,
సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ తొలి కార్యదర్శి.

బూర్జువా వ్యవస్థల ద్వారా సోషలిజాన్ని సాధించడం సాధ్యం కాదని లెనిన్ ఈ పుస్తకంలో బోధించారు. అది ఆచరణకు పిలుపునిచ్చిన పుస్తకం. పీడక యంత్రాంగాలను విప్లవం తప్పనిసరిగా కూలదోయాలని ఆ పుస్తకం మనకు గుర్తుచేస్తుంది.

- హ్యూగో ఛావేజ్,
వెనిజులా పూర్వ అధ్యక్షుడు.

కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు
సమాన పనికి సమాన వేతనం

వ్యాఖ్య

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్య పథకాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు, స్థానిక సంస్థలలో పని చేస్తున్న ఉద్యోగులకు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మినిమమ్ ఆఫ్ టైమ్ స్కేల్ వర్తించదని, ప్రభుత్వ శాఖలలో మంజూరైన ఖాళీ పోస్టుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు మాత్రమే దీనికి అర్హులని తెలిపే జీవో నెం.2ను రాష్ట్ర ప్రభుత్వం జనవరి 6వ తేదీన విడుదల చేసింది.

ఈ జీవో రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కుకు విరుద్ధమైనది. కృత్రిమ ప్రాతిపదికలు సృష్టించి, శ్రమకు తగ్గ వేతనం ఇవ్వకుండా ఉండడమే ఈ జీవో ఉద్దేశం. 2014లో ఉమ్మడి రాష్ట్రంలో నిర్వహించిన నిరంతర పోరాటాల ఫలితంగా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే, గత ప్రభుత్వం జారీ చేసిన జీవో 5 ద్వారా ఆ హక్కులను కాలరాశారు. ఇప్పుడు మళ్ళీ అదే విధానాన్ని కొనసాగిస్తూ జీవో 2 తీసుకురావడం ద్వారా అన్యాయం జరుగుతోంది.

నిత్యావసర ధరలు భారీగా పెరిగిన ఈ పరిస్థితుల్లో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న ఉద్యోగులు తీవ్ర ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఇతర రాష్ట్రాలతో పోల్చితే, ఎ.పి లో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సరైన వేతన నిబంధనలు లేకపోవడం బాధాకరం.

గతంలో ప్రైవేట్ ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీల భారీ అవినీతి, ఉద్యోగుల నుండి భారీ వసూళ్ళు, ఇ.పి.ఎఫ్-ఇ.ఎస్.ఐ చెల్లింపుల గోల్‌మాల్ వంటి సమస్యలతో ఔట్‌సోర్సింగ్ కార్మికులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇలాంటి అరాచకాలతో విసుగెత్తిన కార్మికులు ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలను రద్దు చేయాలని అనేక పోరాటాలు నిర్వహించారు. ఈ కారణంగా గత ప్రభుత్వమే ఔట్‌సోర్సింగ్ కార్పొరేషన్‌ను ఏర్పరచి, ఉద్యోగులకు



కొంత భద్రత, సక్రమంగా వేతనాలు, పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ లాంటి ప్రయోజనాలు కల్పించింది. ఇప్పుడు ప్రభుత్వం ఈ ఔట్‌సోర్సింగ్ కార్పొరేషన్‌ను రద్దు చేసి, ప్రైవేట్ ఏజెన్సీలకు బాధ్యత అప్పగించే ప్రయత్నంలో ఉంది.

ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా ఉద్యోగ నియామకాలను చేపట్టాలన్న ప్రభుత్వ మరో నిర్ణయం మరింత ఆందోళన కలిగించే అంశంగా మారింది. గతంలో ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా నియామకాలు నిర్వహించినప్పుడు పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు జరిగిన దాఖలాలున్నాయి. దీనివల్ల ఉద్యోగ భద్రతకు ముప్పు ఏర్పడుతుంది. మళ్లీ మధ్యవర్తుల ప్రమేయం పెరుగుతుంది. ఎ.పి ఔట్‌సోర్సింగ్ కార్పొరేషన్ ద్వారా ఉద్యోగులను నియమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయాలంటే ప్రభుత్వమే నేరుగా నియామకాలు చేపట్టాలి.

ఎన్నికల మేనిఫెస్టోలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంక్షేమానికి వాగ్దానం చేసి, ఏడు నెలలు గడుస్తున్నా ఎలాంటి ప్రయోజకరమైన చర్యలు కనిపించడం లేదు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఆర్థిక భద్రత కల్పించేలా సంక్షేమ పథకాలను అమలు చేయాలి. ఆరోగ్య భద్రత, పిల్లల విద్యా సహాయం, ఇంటి అద్దె భృతి, రేషన్ సబ్సిడీలు వంటి పథకాలను ప్రత్యేకంగా అమలు చేయాలి. ఉద్యోగుల వేతనాలను పెంచే చర్యలు తీసుకోవాలి. గత ప్రభుత్వం కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కుటుంబ సభ్యులకు వికలాంగుల పెన్షన్, ఒంటరి మహిళ పెన్షన్, వృద్ధాప్య పెన్షన్ తొలగించింది. వీటిని పునరుద్ధరించి ఔట్‌సోర్సింగ్ ద్యోగులకు తోడ్పాటు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి.

ప్రభుత్వం ఆదర్శ యజమానిగా వ్యవహరించి, ఉద్యోగుల హక్కులను పరిరక్షించాలి. రాష్ట్రంలోని మూడు లక్షల మందికిపైగా ఉన్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు తగిన భద్రత, సురక్షిత వేతనం అందించాలి. ప్రభుత్వం తక్షణమే జీవో 2ను సవరించి, ఉద్యోగులకు మినిమం టైమ్‌స్కేల్ అమలు చేయాలి.

రాజ్యాంగం కల్పించిన సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత కోసం కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఐక్యంగా ఉద్యమించాలి. ఆధునిక బానిస విముక్తి కోసం పోరాడాలి.



- బి.కాంతారావు,
రాష్ట్ర కో-చైర్మన్, ఎ.పి స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్ట్,
ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్, టీచర్స్ అండ్ వర్కర్స్ జెఎసి,
సెల్ : 9490623349

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

సమస్య

సాగు చేస్తున్న రైతు తీవ్ర మనస్థాపంతో ఉన్నాడు. ఏ పంట కూడా గిట్టుబాటుగాని పరిస్థితిలో వ్యవసాయం ఉన్నది. అడవులను ఆక్రమించడం వలన, పులులు, వైరస్‌లు జనం మధ్యకు వస్తున్నాయి. అన్ని పంటలకూ వైరస్ జబ్బులు, తెగుళ్ల ఎక్కువైపోయాయి. పురుగు మందులు పనిచేయటం లేదు. మరింత ఖరీదైన పురుగు మందుల ప్రయోగించటం తప్పడం లేదు. మందుల కంపెనీల కోసం, కార్పొరేట్ కంపెనీల కోసం, దళారీల లాభాల కోసం, ప్రభుత్వానికి జీఎస్టీ ద్వారా పన్నులు కట్టడం కోసం భారీగా పెట్టుబడులు పెట్టి రైతు వ్యవసాయం చేయవలసి వస్తున్నది.

పడిపోతున్న పంటల ధరలు

మిర్చి ధరలు, పొగాకు ధరలు, ధాన్యం ధర, శనగల రేట్లు గణనీయంగా తగ్గిపోయాయి. ఎకరానికి లక్షన్నర నుండి రెండు లక్షల వరకు పెట్టుబడులు పెట్టిన రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఎకరానికి 50 వేల నుండి లక్ష రూపాయల వరకు రైతు నష్టాలను చవిచూస్తున్నాడు. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల ఎకరాలలో మిర్చి సాగు చేశారు. గత ఏడాది పండిన మిర్చి పంట అమ్ముడు పోగా మిగిలిన 15 లక్షల బస్తాలు కోల్డ్ స్టోరేజీలలో నిల్వ వున్నాయి. ఈ సంవత్సరం పంట చేతికి రాగానే, కొత్త పంటల ధరల పతనం ప్రారంభమైంది. గత సంవత్సరం క్వింటాల్ మిర్చి రూ.20 వేల వరకు పలికిన ధర ఈ ఏడాది రూ.8 నుండి రూ.13 వేల లోపలనే ఉన్నది. ధరలు సగానికి పైగా పడిపోయాయి. పంటను అమ్ముకోలేక కోల్డ్ స్టోరేజీ గిడ్డంగులలో దాచుకునే స్థోమత లేక, పెట్టుబడికి వడ్డీలు కట్టలేక రైతులు తీవ్రమైన దిగులుతో మనోవ్యధకు గురవుతున్నారు.

ప్రభుత్వం మేలుకొని మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం ద్వారా మార్కెట్లో జోక్యం చేసుకొని మిర్చి



పంటను కొని రైతులకు ఆసరా ఇవ్వాలి.

శనగ పంట

శనగ ధరలు దారుణంగా పడిపోయాయి. గత సంవత్సరం తెల్ల శనగ పదివేల రూపాయలకు పైగానే వున్నది. పదివేలపై మార్కెట్ ఎక్కువ కాలం నిలబడకపోవడం వలన ఎక్కువ మంది రైతులు ఆ ధరకు అమ్ముకోలేకపోయారు. పదివేల రూపాయల ఆశను రైతులకు చూపించారు. ఈరోజున తెల్లశనగ ధర రూ.6500కు మించలేదు. రూ.7200కు కొన్న ఎర్రశనగ ఈరోజున రూ.5600కి కొంటున్నారు. ఈ మార్కెట్ మాయాజాలం వలన ఎందరో రైతులు బలవుతున్నారు. శనగ విత్తనాలను రూ.9 వేలకు ఆర్.బి.కె ల ద్వారా రైతులకు ఇచ్చారు. కనీసం రూ.9 వేల రేటుకు కొనుగోలు చేయాలికదా?

పొగాకు పంట

గత సంవత్సరం పొగాకు పంట ధరలు బాగా ఉండటంతో రైతులు విస్తారంగా బర్లీ పొగాకును సాగు చేశారు. సాగు ఖర్చులు పెరిగినా కూడా కొంచెం మిగులుతుందనే ఆశతో పొగాకు పంటను ఎక్కువమంది రైతులు సాగు చేశారు. పొలం లేని రైతులు కూడా రూ.30-40 వేలకు పైగా కౌలు చెల్లించి పొగాకును సాగు చేశారు. ప్రస్తుతం బర్లీ పొగాకును చురుకుగా కొనటం లేదు. గత సంవత్సరం మొదటి విరుపు అడుగు ఆకు కొట్టిన తర్వాత అమ్మితే రూ.8-10 వేలకు కొన్నారు. అలాంటిది ఈ సంవత్సరం పొగాకును రూ.4-5 వేలకు కొంటున్నారు. రెండో వలుపు, మూడో వలుపు పొగాకును గత సంవత్సరం రూ.15,000-రూ.18,000కి కొన్నారు. ఈ సంవత్సరం పది వేల రూపాయలకైనా కొంటారా లేదా అనే సందిగ్ధంలో రైతు ఉన్నాడు. పొగాకు ధరలు ఇంకా పడిపోతాయంటున్నారు. సిగరెట్, బీడీ ధరలు తగ్గలేదు. కంపెనీల లాభాలు తగ్గలేదు. కంపెనీల షేర్ల ధరలు పెరుగుతూనే వున్నాయి. రైతులు పండించిన పంటలకు ధరలు తగ్గిపోవడంతో పెట్టిన ఖర్చులు కూడా రానప్పుడు రైతు మాయమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం రైతులకు అండగా నిలబడి పొగాకు ధర పడిపోకుండా చూడాలి.

ఎఫ్.సి.వి వర్జీనియా పొగాకు ధరలను, విస్తీర్ణాన్ని పొగాకు బోర్డు నియంత్రిస్తున్నది. అదేవిధంగా పొగాకు బోర్డు జోక్యం చేసుకొని బర్లీ పొగాకు పంట ధర పడిపోకుండా పొగాకు బోర్డు చూడాలి. కంపెనీలతో సరైన ధరకు కొనిపించాలి. రైతులకు సరైన ధర వచ్చేలా చేయాలి.

కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించి ఆ ధరకు కొంటే రైతులకు మేలు జరుగుతుంది. అందుకోసం రైతులు ఉద్యమించాలి. సరైన ధరలను సాధించాలి.




- డా॥ కొల్లా రాజమోహన్,
నల్లమడ రైతు సంఘం,
సెల్ : 9000657799

రోడ్డు ప్రమాదాల్లో

ఏటా 1.8 లక్షల మంది మృతి

- యూనిసెఫ్ నివేదిక వెల్లడి



మర్రాకెచ్ (మొరాకో) : ప్రపంచవ్యాప్తంగా ఏటా 1.8 లక్షల మంది చిన్నారులు, యువజనులు రోడ్డు ప్రమాదాల కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారు. అంటే రోడ్డు ప్రమాదాలతో రోజుకు 500 మరణాలు సంభవిస్తున్నాయన్న మాట. వీటిలో 70 శాతం వరకూ పేద, ఓ మోస్తరు ఆదాయాన్ని కలిగిన దేశాల్లోనే (ఎల్ఎంఐసిఎస్‌లు) జరుగుతుండడం గమనార్హం. యూనిసెఫ్ తాజాగా విడుదల చేసిన నివేదిక ఈ వివరాలను వెల్లడించింది. ఈ నివేదిక ప్రకారం ఆఫ్రికా, ఆగ్నేయాసియా దేశాల్లో రోడ్డు ప్రమాద మృతుల సంఖ్య అధికంగా ఉంటోంది. భారత్‌లో 2023లో 18 సంవత్సరాల లోపు వయసున్న 9,500 మంది ప్రాణాలు కోల్పోయారు. మొరాకోలోని మర్రాకెచ్ నగరంలో జరిగిన నాలుగో మంత్రుల స్థాయి సదస్సులో యూనిసెఫ్ నివేదికను విడుదల చేశారు. రోడ్డు ప్రమాదాల కారణంగా ఆఫ్రికాలో చనిపోతున్న చిన్నారుల్లో 46 శాతం మంది పాదచారులేనని యూనిసెఫ్ నివేదిక తెలిపింది. దీనికి భిన్నంగా యూరోపియన్ ప్రాంతంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్న చిన్నారుల్లో 50 శాతం మంది వాహనచోదకులే ఉంటున్నారు. దక్షిణాసియా, తూర్పు ఆసియా, పసిఫిక్‌లో ద్విచక్ర వాహనాలు అధికంగా ఉన్నాయని, ఆఫ్రికా ఖండంలోనూ, కరేబియన్‌లోనూ వాటి సంఖ్య తక్కువగా ఉన్నదని నివేదిక తెలిపింది. సంపన్న దేశాలతో పోలిస్తే ఎల్ఎంఐసి దేశాల్లో పిల్లలు, యువజనులు మూడు రెట్లు ఎక్కువగా రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారు. సంపన్న దేశాలతో పోలిస్తే ఈ దేశాల్లో మౌలిక వసతులు తక్కువగా ఉంటాయి. భద్రతా చర్యలు కూడా సరిగా ఉండవు. రోడ్డు భద్రతా విధానాల అమలు కూడా నామమాత్రమే. అందుకే అక్కడ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని యూనిసెఫ్ నివేదిక వివరించింది.

ముడా కేసులో సిద్దరామయ్యకు లోకాయుక్త క్లీన్‌చిట్

బెంగళూరు : ముడా భూముల కేటాయింపు కేసులో కర్నాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఆయన భార్య పార్వతి, మరో ఇద్దరికి రాష్ట్ర లోకాయుక్త పోలీసులు బుధవారం క్లీన్‌చిట్ ఇచ్చారు. నిందితులపై వచ్చిన ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లభించలేదని మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా) భూముల కేటాయింపు కేసును విచారిస్తున్న కర్నాటక లోకాయుక్త పోలీసులు తేల్చి చెప్పారు. ఈ మేరకు కర్నాటక హైకోర్టుకు తుది నివేదిక సమర్పించారు. ముడా కేసులో సిద్దరామయ్య, ఆయన భార్య పార్వతితో పాటు బావమరిది (పార్వతి సోదరుడు) మల్లికార్జున స్వామి, భూ యజమాని దేవరాజ్ నిందితులుగా ఉన్నారు. 'ఈ కేసులో నిందితులపై మోపిన ఆరోపణలు రుజువు కాలేదు. వారికి వ్యతిరేకంగా ఎలాంటి ఆధారాలు లభించలేదు. తుది నివేదికను కర్నాటక హైకోర్టుకు సమర్పిస్తున్నాం' అని ముడా కేసులో ఫిర్యాదుదారు స్నేహమయి కృష్ణకు రాసిన లేఖలో లోకాయుక్త పోలీసులు తెలియజేశారు. 2016-2024 మధ్యకాలంలో 50:50 నిష్పత్తిలో ముడా నష్టపరిహార ప్లాట్లు కేటాయించిందంటూ వచ్చిన ఆరోపణలపై తదుపరి విచారణ జరుపుతామని, హైకోర్టుకు అదనపు తుది నివేదికను అందజేస్తామని వారు ఆ లేఖలో వివరించారు. కేసును సీబీఐకి బదిలీ చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను కర్నాటక హైకోర్ట్ కొద్ది రోజుల క్రితమే తోసిపుచ్చింది. మైసూరులో అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో సిద్ధరామయ్య భార్య పార్వతికి నష్టపరిహారం కింద ముడా స్థలాలను కేటాయించిందంటూ ఫిర్యాదులు వచ్చాయి. పార్వతికి చెందిన భూమిని సేకరించిన ధరతో పోలిస్తే దానికి బదులుగా ఆమెకు ముడా కేటాయించిన స్థలాల విలువ చాలా అధికంగా ఉన్నదని ఆరోపించారు.

తొందర పడి 'చేర్చుకుంటే'...

పార్టీ ఇబ్బందుల్లో ఉన్నప్పుడు పారిపోతారు

- మల్లికార్జున్ ఖర్గే



ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పార్టీని బలోపేతం చేయడానికి చాలా మందిని తొందరపడి చేర్చుకుంటారని, కానీ సిద్ధాంతపరంగా బలహీనంగా ఉన్నవారు పార్టీ ఇబ్బందుల్లో ఉన్నప్పుడు పారిపోతారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వ్యాఖ్యానించారు. వివిధ రాష్ట్రాల్లో పార్టీ పునరుద్ధరణకు వ్యూహాన్ని చర్చించడానికి రాష్ట్ర ఇన్‌ఛార్జ్‌లు, పార్టీ ప్రధాన కార్యదర్శులతో ఖర్గే సమావేశం నిర్వహించారు. పార్టీ ప్రధాన కార్యాలయం ఇందిరా భవన్‌లో బుధవారం జరిగిన ఈ సమావేశంలో ఖర్గే మాట్లాడుతూ ఎన్నికలకు ముందు, బిజెపి ఓటర్ల జాబితాలో కొత్త పేర్లను జోడిస్తుందని, ఈ రిగ్గింగ్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపాలని అన్నారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం నిరంతర సమస్యలుగా ఉన్నాయని, ఈ సమస్యలను పరిష్కరించడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, కెసి వేణుగోపాల్, తదితరులు హాజరయ్యారు.

అన్ని ఎక్కువ టికెట్లు ఎందుకు అమ్మారు..?

- తొక్కిసలాటపై కేంద్రం, రైల్వేలకు ఢిల్లీ హైకోర్టు ప్రశ్న

న్యూఢిల్లీ : ఢిల్లీ రైల్వేస్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటపై కేంద్రం, భారత రైల్వేపై బుధవారం ఢిల్లీ హైకోర్టు తీవ్రంగా మండిపడింది. పరిమితికి మించి అన్ని ఎక్కువ టికెట్లను ఎందుకు విక్రయించారని ప్రశ్నించింది. 'కోచ్‌లో ప్రయాణికుల సంఖ్యను పరిమితం చేసే నిబంధనలను అమలు చేయడంలోనూ, టికెట్ లేకుండా ప్రవేశించే వ్యక్తులు జరిమానా విధించేలా మీరు ఎలాంటి చర్యలు తీసుకున్నారు. ఇలాంటి చిన్నవిషయాలను సరిగా అమలు చేసి ఉంటే.. ఈ పరిస్థితి వచ్చేదికాదు. సరే.. రద్దీ సమయంలో పరిమితి కంటే ఎక్కువమందిని అనుమతించామనుకుందాం. మరి దానికి తగ్గట్టుగా సీటింగ్ సామర్థ్యాన్ని పెంచాలి కదా. ఆ విషయంలో నిర్లక్ష్యం జరిగినట్లు కనిపిస్తోంది. ప్రయాణికులకు జారీ చేసిన టికెట్ల సంఖ్య.. సీట్ల సంఖ్యను ఎందుకు మించిపోయింది?' అని ప్రశ్నించింది. ఢిల్లీ తొక్కిసలాట ఘటన నేపథ్యంలో భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు నివారించేందుకు భద్రత చర్యలు, రైలు బోగీల్లో ప్రయాణికుల సంఖ్యను పరిమితం చేసే నిబంధనల అమలు కోరుతూ దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు బుధవారం విచారించింది. రైల్వే తరపున వాదనలు వినిపించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా.. ఈ పరిస్థితికి సంబంధించి అన్ని అంశాలను రైల్వే బోర్డు పరిశీలిస్తుందని చెప్పారు. దీంతో ఈ కేసు తదుపరి విచారణ మార్చి 26కు కోర్టు వాయిదా వేసింది.

పర్యాటక పెట్టుబడులకు ఆహ్వానం : మంత్రి కందుల

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్రంలోని పర్యాటక రంగంలో పెట్టుబడులకు ఆహ్వానిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. బుధవారం నాడిక్కడ ద్వారకా ఢిల్లీలోని యశోభూమిలో జరిగిన సౌత్ ఏషియా లీడింగ్ ట్రావెల్, టూరిజం ఎగ్జిబిషన్ -2025 కార్యక్రమంలో జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారులను మంత్రి కందుల దుర్గేష్ ఆహ్వానించారు. సుస్థిర, సమగ్ర పర్యాటకాభివృద్ధి, ఆర్థిక పురోభివృద్ధి, ఉపాధి కల్పన కోసం రూ.25 వేల కోట్ల పెట్టుబడులు ధ్యేయంగా అడుగులు వేస్తున్నామని అన్నారు. పిపిపి విధానంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామని, ప్రభుత్వం తరపున పెట్టుబడిదారులకు మెరుగైన రాయితీలు కల్పించి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. టెంపుల్, అడ్వెంచర్, ఎకో, వెల్ నెస్, హెరిటేజ్, రిలీజియస్, అగ్రి, మెడికల్, క్రూయిజ్, బీచ్, కోస్టల్, సీప్లేన్, రూరల్, ఫిల్మ్ టూరిజంలను వృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అద్భుత ప్రకృతి రమణీయతకు చిరునామా అయిన ఆంధ్రప్రదేశ్‌ను సందర్శించాలని కోరారు.

విపత్తు సాయం కింద ఎపికి రూ. 608.08 కోట్లు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

వరదలు, విపత్తు సాయం కింద ఆంధ్రప్రదేశ్‌కు రూ. 608.08 కోట్లను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. బుధవారం కేంద్ర హోంమంత్రిత్వ శాఖ మంత్రి అమిత్ షా నేతృత్వంలో జరిగిన ఉన్నత స్థాయి కమిటి సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఐదు రాష్ట్రాలకు రూ.1,554.99 కోట్ల ఆర్థిక సాయం అందించేందుకు కమిటీ ఆమోదం తెలిపింది. ఈ మొత్తంలో ఎపికి రూ.608.08 కోట్లు, త్రిపురకు రూ.288.93 కోట్లు, ఒరిస్సాకు రూ.255.24 కోట్లు, తెలంగాణకు రూ. 231.75 కోట్లు, నాగాలాండ్‌కు రూ.170.99 కోట్లు కేటాయించారు.

పెరుగుతూనే ఉన్న లోటు

- 206 శాతానికి చేరిక
- జనవరి వరకు తేలిన లెక్కలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర ఖజానాపై లోటు భారం పెరుగుతూనే ఉంది. అక్కౌంటెంట్ జనరల్ కార్యాలయం తాజాగా విడుదల చేసిన నివేదిక ప్రకారం డిసెంబర్ నెల కన్నా జనవరికి లోటు మరింతగా పెరిగింది. డిసెంబర్‌లో విడుదల చేసిన నివేదిక మేరకు రాష్ట్రంలో ఆదాయ లోటు 185 శాతంగా ఉండగా,జనవరికి అది ఏకంగా 206 శాతానికి పెరిగినట్టు నివేదికలో పేర్కొన్నారు. బడ్జెట్ సమయంలో రు. 34,743 కోట్లు మాత్రమే లోటు ఉంటుందని అంచనా వేయగా, అది ఇప్పటికే 71,559 కోట్ల వరకు చేరిపోయింది. ఇక ద్రవ్య లోటు పరిస్థితి కూడా అదేవిధంగా ఉంది. బడ్జెట్‌లో 68,763 కోట్లుగా అంచనా వేయగా, ఇప్పటికే 82,738 కోట్లకు లోటు చేరిపోయింది. ఈ ఆర్థిక సంవత్సరంలో చివరి రెండు నెలల్లో ఆదాయ, ద్రవ్య లోటు మరింతగా పెరుగుతుందని అధికారులు చెబుతున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం మొత్తం మీద రు. 2.01 లక్షల కోట్లు ఆదాయంగా వస్తుందని అంచనా వేయగా, జనవరి నెలాఖరు వరకు రు.1.28 లక్షల కోట్లు మాత్రమే వచ్చింది. మరోవైపు కేంద్రం నుండి రావాల్సిన నిధుల్లోనూ కోత పడుతోంది. కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించి రు. 30 వేలకోట్లు రావాల్సి ఉండగా, ఇప్పటివరకు కేవలం 12 వేల కోట్ల వరకు మాత్రమే వచ్చాయి. గత నెల వరకు 11,420 కోట్లు రాగా తాజాగా ఆ మొత్తం 12,239 కోట్లకు చేరింది. అంటే ఒక్క నెల్లో కేవలం కేంద్ర సాయం కేవలం 819 కోట్లు మాత్రమే !

ఇవీ లెక్కలు (రూ. కోట్లలో)

విభాగం	బడ్జెట్‌లో	జనవరి వరకు
మొత్తం ఆదాయం	2,69,546	2,11,695
పన్నుల ద్వారా	1,60,263	1,12,332
కేంద్ర గ్రాంట్లు	30,334	12,239
పన్నుల్లో వాటా	35,395	24,617
రుణాలు	68,372	83,120
మొత్తం వ్యయం	2,68,629	2,10,988
రెవెన్యూ వ్యయం	2,35,917	2,00,134
పెట్టుబడి వ్యయం	32,713	10,853

భారీ రుణం దిశగా

ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వం రుణాలను తీసుకుంటుంది. అంతే ఈ ఏడాది అనుకున్న పరిమితిని మించిపోయి రుణాలు తీసుకోవడం గమనార్హం. బడ్జెట్‌లో కేవలం 68,372 కోట్ల వరకు రుణాలు తీసుకునేందుకు సభ అనుమతి తీసుకోగా, ఇప్పటికే 83,120 కోట్లు రుణంగా తీసుకున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. డిసెంబర్ వరకు 73,800 కోట్ల వరకు రుణం తీసుకోగా, ఇప్పుడు జనవరిలో మరో 9,200 కోట్ల వరకు రుణం తీసుకున్నట్టయింది.

కిరణ్ రాయల్‌పై కేసులో విచారణ వాయిదా

ప్రజాశక్తి-అమరావతి



తిరుపతి జనసేన పార్టీ ఇన్‌ఛార్జి కిరణ్ రాయల్‌పై నమోదైన కేసులో పోలీసులు... అర్నేష్ కుమార్ కేసులో సుప్రీంకోర్టు జారీ చేసిన గైడ్‌లైన్స్‌ను అమలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు పోలీసులను ఆదేశించింది. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేస్తూ జస్టిస్ బివిఎల్ఎన్ చక్రవర్తి ఆదేశాలు జారీ చేశారు. కిరణ్ రాయల్ తనను నమ్మించి మోసం చేశారంటూ ఓ మహిళ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కిరణ్ రాయల్ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ చక్రవర్తి బుధవారం విచారించారు. పోలీసులు నమోదు చేసిన కేసులన్నీ ఏడేళ్ల లోపు శిక్షలు పడేవి కాబట్టి సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాల మేరకు పోలీసులు వ్యవహరించాలని ఆదేశించారు.

ఎనీవేర్ రిజిస్ట్రేషన్‌పై వివరాలివ్వండి

- ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి

రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా స్థిరాస్తులను రిజిస్ట్రేషన్ చేసే విధానం (ఎనీవేర్ రిజిస్ట్రేషన్) ప్రకారం ఏయే పత్రాలు ఇవ్వాలో, సబ్ రిజిస్ట్రార్లకు ఎలాంటి మార్గదర్శకాలు జారీ చేశారో పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్రానికి హైకోర్టు నోటీసులిచ్చింది. విచారణను ఏప్రిల్ 16కు వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఎనీవేర్ రిజిస్ట్రేషన్ విధానం కింద ఆస్తుల రిజిస్ట్రేషన్లో రిజిస్ట్రార్లు జాప్యం చేస్తున్నారంటూ నెల్లూరుకు చెందిన పి దుర్గేష్‌బాబు వేసిన పిల్‌ను విచారించిన హైకోర్టు, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లపై నిర్ణయం తీసుకునేందుకు నిర్దిష్ట కాల వ్యవధిని ఖరారు చేస్తూ మార్గదర్శకాలు జారీ చేశారో లేదో చెప్పాలని ప్రభుత్వాన్ని కోరింది.

భౌతిక స్వాధీనత నోటీసు

ICICI Bank శాఖ కార్యాలయం : ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10 మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హోసూర్ మెయిన్ రోడ్డు, బెంగళూరు-560068

దిగువసంతకందారు అయిన **ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్తి దిగువసంతకందారుడు స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర సం.	రుణగ్రహీత పేరు/లోను ఖాతా సంఖ్య	ఆస్తి వివరణ / భౌతిక స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	**కుమార్ ఏజెన్సీస్, ఉమాదేవి** మరియు **రవీంద్ర ప్రభు కుమార్** / డో.నం.128-15-159, డో.నం.4-133 వద్ద మూల్యాంకనం నం.5379, ఎర్రంశెట్టి వీధి, మక్కా మస్జిద్ వద్ద, గోరంట్ల జిటిఆర్ రోడ్డు, గుంటూరు-522001 / 664905601665	ఆంధ్రప్రదేశ్-522001, గుంటూరు సిటీ, గోరంట్ల మక్కా మస్జిద్ వద్ద, ఎర్రంశెట్టి వీధి, జిటిఆర్ కాలేజీ రోడ్డు, మూల్యాంకనం నం.5379 , డో.నం.4-133, ఆస్తి మొత్తం ఆ భాగాలు మరియు పార్సిల్ బేరింగ్ ఆ ఆర్‌సిసి భవనం డో.నం.128-15-159 విస్తీర్ణం 261 చ.గ.లు. డాక్యుమెంట్ నం.3732/2020 క్రింద కవర్‌చేయబడిన స్థలం మరియు ఆస్తి **హద్దులు : తూర్పు** : టొయోటా సత్యం ఆస్తి, **పడమర** : ఎర్రంశెట్టి ముసలయ్య అలియాస్ జిల్లెపల్లి వెంకటేశ్వరరావు ఆస్తి, **ఉత్తరం** : పంచాయతీ రోడ్డు, **దక్షిణం** : ఎర్రంశెట్టి పున్నయ్య ఆస్తి తో కలిపి అన్నీ భవనాలు మరియు దానిపై నిర్మాణాలు, హక్కులు, ఫిక్చర్లు, ఫిట్టింగులు మరియు అన్నీ ప్లాన్ట్ మరియు యంత్రాలు భూమికి జోడించబడి ఉంటాయి లేదా భూమికి జోడించబడిన దేనికైనా వర్తమానం మరియు భవిష్యత్తు రెండూ శాశ్వతంగా కట్టుబడి ఉంటాయి. **భౌతిక స్వాధీనతా తేది : 15 ఫిబ్రవరి, 2025**	November 22, 2022/ Rs. 53,85,405.91/-	ఆంధ్ర ప్రదేశ్ మరియు గుంటూరు

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా రూల్స్ 8 మరియు 9 ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరినాక తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది : 20 ఫిబ్రవరి, 2025, ప్రదేశం : గుంటూరు (ఆంధ్రప్రదేశ్) — అధీకృత సెక్రెటరీ, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

Paper Publication
[Substituted Service]

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020, A.P.

FORM – 17
(See Rule No. 53 of the Second Schedule to the Income Tax Act, 1961)
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION

R.P. No.468 of 2018 in OA No.472 of 2017
Canara Bank, Chandramouli Nagar Branch, Guntur
Versus
M/s. Sai Sreeja Tobaccos & another

To
(CD 1) M/s. Sai Sreeja Tobaccos, rep by its Prop: Sri G.V.Krishna Varma, D.No.8-24-11, Near Padmaja Petrol Bunk, Mangalagiri Road, Guntur - 522001.
(CD 2) Sri G.V. Krishna Varma, S/o G. Murali Varma, D.No.8-24-11, Near Padmaja Petrol Bunk, Mangalagiri Road, Guntur – 522001.

Whereas in execution of Recovery Certificate dated 02.08.2018 in **O.A.No.472 of 2017** for **Rs.1,04,86,548/-** with future interest @ 13.70% p.a. with monthly rests from 16.06.2017 till realization forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the Certificate Debtors/ Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

SPECIFICATION OF PROPERTY
SCHEDULE-A
Property belongs to Defendant No.2

All that part and parcel of the land measuring to an extent of 505.55 sq.yds., covered by D.No.22/3B, covered by Ramchandrapura Agraharam village, Pymaiashi No.79, D.No.9/2 and Guntur Municipal Commissioners' file No.195/2013/TS dated 13-03-2013 and as per the endorsement D.No.22/3B, within the municipal Corporation area, Guntur City, SRO Guntur, Guntur District bounded by: **East:** Property of Devarasetty Chnadrasekhara Prasad, **South:** 25 feet wide road 65 feet, **West:** Vendors Balancing site 75 ft, **North:** Vendors Balancing site 65 ft.

(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the 22nd January, 2025)

(B.N.S.V.S.K. Bangarraju) Recovery Officer-II
Debts Recovery Tribunal, Visakhapatnam

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Chola — Enter a better life

కార్పొరేట్ ఆఫీస్ చిరునామా: చోళా క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరువికా ఇండస్ట్రీయల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032

స్వాధీనతా ప్రకటన (అనుబంధం-4) (రూల్ 8(1) క్రింద)

ఏదైతే, క్రింది సంతకందారు **మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు మరియు దానిపై వడ్డీని చెల్లించమని రుణగ్రహీతలు **(దిగువ పేర్కొన్న పేర్లు మరియు చిరునామాలకు)** మిమ్మల్ని కోరుతూ సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద దిగువ పేర్కొన్న తేదినాటి డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి. రుణగ్రహీతలు మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సెక్యూరిటి ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువగల సదరు చట్టంలోని సెక్షన్13 యొక్కా సబ్-సెక్షన్(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనంలోకి తీసుకున్నారు. ప్రధానంగా పై పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తులతో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తులతో ఎవరైనా ఏవేని లావాదేవీలు జరుపదలచిన వారు **మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** వారికి పేర్కొన్న మొత్తాలు మరియు దానిపై వడ్డీని చెల్లించుటకు లోబడివుంటుంది. సెక్యూర్డు అసెట్స్ విమోచనానికి అందుబాటులో వున్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్కా సబ్-సెక్షన్ (8) నియమాలను రుణగ్రహీతల శ్రద్ధను కోరుతున్నారు.

క్ర. సం.	రుణగ్రహీతల పేరు మరియు చిరునామా & రుణ ఖాతా నెంబరు	డిమాండ్ నోటీసు తేది	బాకీపడిన మొత్తం	స్వాధీనతా ఆస్తి వివరాలు	స్వాధీనతా తేది
1.	**రుణ ఖాతా నెంలు:** HL05GUT000038512 **శ్రీ/శ్రీమతి రాంబాబు బైలపాటి శ్రీ/శ్రీమతి. ముత్యాలు బైలపాటి ఇరువురి నివాసం:** డోర్ నెం.9-266, వెనిగండ్ల, హైస్కూల్ దగ్గర, గుంటూరు-522509. **ఇక్కడ కుడా:** డి.నెం: 53/సమీప డోర్ నెం: 9-266, జంగాల కాలనీ, వెనిగండ్ల గ్రామపంచాయతీ, పెదకాకానిమండలం, గుంటూరు జిల్లా - 522509, ఆంధ్రప్రదేశ్, పెదకాకాని, వెనిగండ్ల గ్రామం, హై స్కూల్ దగ్గర, గుంటూరు-522509	25-11-2024	15.11.2024 నాటికి **రూ. 32,90,969/-** (రూపాయలు ముప్పైరెండు లక్షల తొంబైవేల తొమ్మిది వందల అరవైతొమ్మిది మాత్రమే) మరియు దానిపై వడ్డీ.	గుంటూరు జిల్లా, పెదకాకాని ఉపజిల్లా, వెనిగండ్ల గ్రామపంచాయతీ ప్రాంతం, వెనిగండ్ల గ్రామం, డి.నెం.53, ఎక.9-48 సెంట్లలోని పశ్చిమ వైపు 421-9చ.గ.లకుగాను 181-5చ.గ.ల విస్తీర్ణంతో, ఇప్పుడు ఆర్‌సిసి బిల్డింగ్ (ప్లాన్ ప్రకారం) ఉన్నస్థలం మరియు అన్ని ఫిక్చర్లు మరియు పిట్టింగుల తోకూడిన ఆస్తి మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు: బైలపాటి వెంకటేశ్వర్లుకు వారిపేరునగల దాత/ ఆంజనేయులు రామకృష్ణ బహుమతిగా ఇచ్చిన ఆస్తి, దక్షిణం:పాసేజ్ బజార్, పడమర: డొంక, ఉత్తరం: కొల్లి సుబ్బారెడ్డి మరియు ఇతరుల స్థలం.	స్వాధీనతా తేది: 14-02-2025

తేది: 14-02-2025
ప్రదేశం: గుంటూరు
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున అధీకృత అధికారి

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా — Celebrating 100 Years of Trust 1924

అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, ప్లాట్ నెం. 50, 1వ అంతస్తు, శ్రీనగర్ కాలనీ, బంజారాహిల్స్, రోడ్ నెం. 3, హైదరాబాద్-500073, తెలంగాణ రాష్ట్రం.
ఫోన్: 040-23755686/040-23745686
ఇ-మెయిల్: hyd.arm@ktkbank.com
వెబ్‌సైట్: www.karnatakabank.com
CIN: L85110M1924PLC001128

స్థిరాస్తుల యొక్క అమ్మకపు ప్రకటన

స్థిరాస్తుల అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని నిబంధన 8(6) అంశాలతో చదువుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన.
రుణదాతకు మార్టిగేజి చేసిన/చార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్,** అధీకృత అధికారిచే నిర్మాణాత్మకంగా స్వాధీనం చేసుకోబడినదని, సదరు ఆస్తులను రుణదాతచే **"ఎక్కడ ఉన్నది అక్కడే" "ఉన్నది ఉన్నట్లే" మరియు యదాతథం"** ప్రాతిపదికపై 11.03.2025 అమ్మకానికి తెలిపిన తేదీన విక్రయించబడునని దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలు/ హామీదారులు/సహపూచీదారులు బకాయిపడిన మొత్తాన్ని వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించబడుచున్నవని సాధారణప్రజలకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

బాంచ్: హైదరాబాద్ - రాజ్‌భవన్ రోడ్డు బ్రాంచ్ -040-23300548 (జి), 040-23320642 (బిఎం), 9849998635 (బిఎం), 9676411180 (ఎబిఎం)

వ.సం. 1: ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారుల యొక్క పేరు & చిరునామా, బ్రాంచ్ పేరు, నిర్మాణాత్మక స్వాధీనతా యొక్క తేది మరియు సెక్యూర్డ్ ఆస్తుల యొక్క వివరములు: (1) మెస్సర్స్ సుయాతి ఇంపెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధిగా డైరెక్టర్లు: **i) శ్రీమతి వైదేహి తెలపోలు (డైరెక్టర్) ii) శ్రీ పవన్ చరిత అఖిల్ తెలపోలు (డైరెక్టర్),** చిరునామా: నెం. 6-3-688/10/23, 2వ అంతస్తు, దుర్గానగర్ కాలనీ, పంజాగుట్ట, హైదరాబాద్-500082, తెలంగాణ అదే విధంగా మరియొక్క చిరునామా ఫ్లాట్ నెం. 302, ఎంసిహెచ్ నెం. 8-3-977/2, క్రియేటివ్ సదన్, ఎల్లారెడ్డిగూడ, హైదరాబాద్-500073, తెలంగాణ. **(2) శ్రీమతి వైదేహి తెలపోలు భర్త శ్రీ తెలపోలు రాంప్రసాద్, డైరెక్టర్: మెస్సర్ సుయాతి ఇంపెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, (3) శ్రీ పవన్ చరిత్ అఖిత్ తెలపోలు తండ్రి శ్రీ తెలపోలు రాంప్రసాద్, డైరెక్టర్: మెస్సర్స్ సుయాతి ఇంపెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, 4) శ్రీ తెలపోలు నిహార్ తండ్రి శ్రీ తెలపోలు రాంప్రసాద్,** నెం. (2), నెం. (3) మరియు నెం. (4) ల చిరునామా: నెం. 76-8-2-2, మానవ మందిర్ రోడ్డు, భవానిపురం, కామకోటినగర్, విజయవాడ-520012, ఆంధ్రప్రదేశ్, **5) శ్రీ ధావల మధుసూధన రావు తండ్రి శ్రీ ధావల రామ సోమయాజులు,** చిరునామా: నెం. 36-99-37/5, కంచరపాలెం, విశాఖపట్నం-530008, ఆంధ్రప్రదేశ్. **నిర్మాణాత్మక స్వాధీనతా తేది: 02.11.2022, 03.11.2022 మరియు 04.11.2022. బకాయి మొత్తం: రూ. 13,05,50,014.91 (రూపాయలు పదమూడు కోట్ల ఐదు లక్షల యాభై వేల పధ్నాలుగు మరియు పైసలు తొంభై ఒక్కటి మాత్రమే)** ఈ క్రింది విధంగా

స్వభావం & ఖాతా నెం	రావలసిన బకాయి (రూ.)	వడ్డీ కలుపుకోవలసిన తేదీ నుండి
PSTL A/c No. 3347001800019201	1,11,88,574.82	01.06.2024
PSTL A/c No. 3347001800019301	11,24,01,729.09	17.06.2024
PSTL A/c No. 3347001800019401	66,06,853.00	17.06.2024
OD A/c No. 8127000100000201	3,52,858.00	01.06.2024
మొత్తం	**13,05,50,014.91**	

+ ఖర్చుల క్రింద వర్తించును.

స్థిరాస్తుల వివరణ: ఐటం నెం. 4: శ్రీ తెలపోలు రాంప్రసాద్ (మరణించినప్పటి నుండి) ప్రతినిధిగా చట్టబద్ధవారసులు 1) శ్రీ పవన్ చరిత్ అఖిల్ తెలపోలు, 2) శ్రీమతి వైదేహి తెలపోలు మరియు 3) శ్రీ తెలపోలు నిహార్ లకి చెందిన ఆస్తి. కృష్ణా జిల్లా, విజయవాడ ఈస్ట్, గన్నవరం, తోటపల్లి గ్రా॥ & పంచాయతీ వద్ద డోర్ నెం. 5-73 దగ్గర, ఆర్.ఎస్. నెం. 52/2ఎ, 52/2బి లలో 10 ఎకరాల 33 సెంట్ల విస్తీర్ణము కలిగిన నివాస ఆస్తి యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** రోడ్డు, **దక్షిణం:** రోడ్డు, **పడమర:** మొక్కపాటి నిర్మల కుమారి మొ॥గు॥ వారి స్థలం మరియు **ఉత్తరం:** ఎన్ లక్ష్మీ కుమారి మొ॥గు॥ వారికి అమ్మిన భూమి. **లొకేషన్: అక్షాంశము: 16.648763 & రేఖాంశము: 80.778136**

రిజర్వు ధర: రూ. 3,76,00,000.00 (రూపాయలు మూడు కోట్ల డెభ్భై ఆరు లక్షలు మాత్రమే) (1% టిడిఎస్ కలుపుకొని)
ధరావత్తు: రూ. 37,60,000.00 (రూపాయలు ముప్ఫై ఏడు లక్షల అరవై వేలు మాత్రమే)

గమనిక: DRT -II వద్ద ఒక SA 338/2023 పెండింగ్‌లో ఉంది, కానీ తేదీ నాటికి ఎటువంటి స్టే లేదు.
(సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) చట్టం ప్రకారము ఋణగ్రహీతలు/తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాల వ్యవధిని వినియోగించుకోగలరు). (సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ (8) సబ్ రూల్ (6) క్రింద ఋణగ్రహీతలు/హామీదారులకు దీనిని నోటీసుగా కూడా పరిగణించబడుతుంది). అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ అనగా www.karnatakabank.comలో "mortgaged assets for sale" హెడ్ క్రింద సందర్శించండి.
ఇ-వేలము **11.03.2025న ఉ. 11.00 గం॥ల నుండి ఉ. 11.20 ని॥ల వరకు** www.auctionbazaar.com పోర్టల్ ద్వారా 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో నిర్వహించబడును. ఉద్దేశించిన బిడ్డర్ తమ పేరును మెస్సర్స్ ఆర్క ఈమార్ట్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ www.auctionbazaar.com నందు నమోదు చేసుకొని, యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందండి మరియు ఇ-వేలంపై శిక్షణను (తాత్కాలికంగా 10.03.2025న) ఆన్‌లైన్ ద్వారా మెస్సర్స్ ఆర్కా ఈమార్ట్ ప్రైవేట్ లిమిటెడ్, 7-1-28/1/ఎ/1, పార్క్ ఎవెన్యూ 1, అమీర్‌పేట, సికింద్రాబాద్, తెలంగాణ-500016, వెబ్‌సైట్: www.auctionbazaar.com. సంప్రదించవలసిన నెం. 9603716999, 9581498999, 8370969696, ఇ-మెయిల్ ఐడి: contact@auctionbazaar.com, support@auctionbazaar.com నుండి పొందవచ్చును.

తేది: 19.02.2025,
ప్రదేశం: హైదరాబాద్,
సం/- అధీకృత అధికారి, కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

IDBI BANK — ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్, గుడివాడ బ్రాంచి

అనుబంధం-4 (రూల్ 8(1))
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు **ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ [illegible]

[illegible]

సం/- అధీకృత అధికారి, ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్.

IDBI BANK — ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్, గుడివాడ బ్రాంచి

అనుబంధం-4 (రూల్ 8(1))
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

[illegible]

సం/- అధీకృత అధికారి, ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్.

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా — Celebrating 100 Years of Trust 1924

అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, 1వ అంతస్తు, ప్లాట్ నెం. 50, శ్రీనగర్ కాలనీ, రోడ్ నెం. 3, బంజారాహిల్స్, హైదరాబాద్-500073,
ఫోన్: 040-23755686/23745686
ఇ-మెయిల్: hyd.arm@ktkbank.com
వెబ్‌సైట్: www.karnatakabank.com
CIN: L85110KA1924PLC001128

స్థిరాస్తుల యొక్క అమ్మకపు ప్రకటన

స్థిరాస్తుల అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని నిబంధన 8(6) అంశాలతో చదువుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన.
రుణదాతకు మార్టిగేజి చేసిన/చార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్,** అధీకృత అధికారిచే నిర్మాణాత్మకంగా స్వాధీనం చేసుకోబడినదని, సదరు ఆస్తులను రుణదాతచే **"ఎక్కడ ఉన్నది అక్కడే" "ఉన్నది ఉన్నట్లే" మరియు యదాతథం"** ప్రాతిపదికపై **19.03.2025** అమ్మకానికి తెలిపిన తేదీన విక్రయించబడునని దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలు/హామీదారులు/సహపూచీదారులు బకాయిపడిన మొత్తాన్ని వసూలు చేయుటకై సదరు ఆస్తులు విక్రయించబడుచున్నవని సాధారణప్రజలకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

బ్రాంచ్: గుంటూరు బ్రాంచ్, ఫోన్: 0863-2222444 (జి), 9985202444 (బిఎం), 9676444469 (ఎబిఎం)

క్ర.సం. 1: ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు యొక్క పేరు & చిరునామా, నిర్మాణాత్మక స్వాధీనతా యొక్క తేది మరియు సెక్యూర్డ్ ఆస్తుల యొక్క వివరములు: 1) మెస్సర్స్ వెంకట లక్ష్మీ కాటన్ ట్రేడర్స్ ప్రతినిధిగా దాని ప్రొప్రైటర్: **శ్రీమతి సుభాషిని పరిమి,** ప్లాట్ నెం. 4, కెవిఆర్ ఎస్టేట్, ఏటుకూర్ రోడ్డు, గుంటూరు-522003, **2) శ్రీమతి సుభాషిని పరిమి భర్త శ్రీ పరిమి కృష్ణయ్య, 3) శ్రీ పరిమి కృష్ణయ్య తండ్రి ఎం. వెంకటేశ్వర్లు,** నెం. (2) & (3)ల చిరునామా: డోర్ నెం. 24-17-96, 7వ లేన్, డిఎస్ నగర్, గుంటూరు-522003. **నిర్మాణాత్మక స్వాధీనతా తేది: 22.02.2019. బకాయి మొత్తం: PSOD ఖాతా నెం. 2557000600476201** క్రింద **రూ. 41,31,318.20 (రూపాయలు నలభై ఒక్క లక్షల ముప్పై ఒక్క వేల మూడు వందల పద్దెనిమిది మరియు పైసలు ఇరవై మాత్రమే)** ప్లస్ 01.02.2020 నుండి తదుపరి వడ్డీ ప్లస్ ఖర్చుల క్రింద వర్తించును.

స్థిరాస్తుల యొక్క వివరణ:

[illegible]

రిజర్వు ధర: రూ. 17,60,000.00
ధరావత్తు: రూ. 1,76,000.00

[illegible]

రిజర్వు ధర: రూ. 11,00,000.00
ధరావత్తు: రూ. 1,10,000.00

[illegible]

రిజర్వు ధర: రూ. 11,00,000.00
ధరావత్తు: రూ. 1,10,000.00

[illegible]

రిజర్వు ధర: రూ. 21,00,000.00
ధరావత్తు: రూ. 2,10,000.00

[illegible]

రిజర్వు ధర: రూ. 18,90,000.00
ధరావత్తు: రూ. 1,89,000.00

[illegible]

రిజర్వు ధర: రూ. 27,00,000.00
ధరావత్తు: రూ. 2,70,000.00

[illegible]

రిజర్వు ధర: రూ. 21,10,000.00
ధరావత్తు: రూ. 2,11,000.00

[illegible]

రిజర్వు ధర: రూ. 9,00,000.00
ధరావత్తు: రూ. 90,000/-

[illegible]

రిజర్వు ధర: రూ. 10,00,000.00
ధరావత్తు: రూ. 1,00,000.00

బ్రాంచ్: విజయవాడ - భవానీపురం బ్రాంచ్ [illegible]

[illegible]

రిజర్వు ధర: రూ. 1,21,00,000.00
ధరావత్తు: రూ. 12,10,000.00

[illegible]

రిజర్వు ధర: రూ. 33,12,000.00
ధరావత్తు: రూ. 3,31,200.00

[illegible]


తేది: 18.02.2025,
ప్రదేశం: హైదరాబాద్,
సం/- అధీకృత అధికారి, కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

పాక్ ఉగ్రవాదానికి బాధితులం: భారత్

వాషింగ్టన్ : పాకిస్తాన్ ఎగదోస్తున్న ఉగ్రవాదానికి తాము బాధితులమని భారత్ వెల్లడించింది. జైషే మహమ్మద్ వంటి సంస్థలను ప్రోత్సహించే పాక్.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్నామని చెప్పడం అత్యంత హాస్యాస్పదమని ఆగ్రహం వ్యక్తంచేసింది. చైనా అధ్యక్షతన జరిగిన భద్రతా మండలి సమావేశంలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీస్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "భారత ఉగ్రవాద సంస్థల జాబితాలో ఉన్న 20 సంస్థలను పాక్ పెంచి పోషిస్తోంది. సీమాంతర ఉగ్రవాదాన్ని ఎగదోస్తోంది. అలాంటి దేశం ఉగ్రవాద వ్యతిరేక పోరులో ముందువరుసలో ఉందని చెప్పుకోవడం హాస్యాస్పదం. ఇలాంటి మాటలతో మండలి సమయాన్ని వథా చేయొద్దు" అని పాక్ మంత్రికి హితవు పలికారు. జమ్మూకశ్మీర్‌ను ఉద్దేశించి పాక్ విదేశాంగ మంత్రి మహమ్మద్ ఇషక్ దార్ చేసిన వ్యాఖ్యలకు స్పందిస్తూ ఈ ఈ వాఖ్యలు చేశారు.

అమెరికా ఏకపక్ష టారిఫ్‌లతో తీవ్ర పర్యవసానాలు

- డబ్ల్యుటిఒ సమావేశాల్లో చైనా ఆందోళన



బీజింగ్ : అమెరికా ఏకపక్షంగా విధించిన టారిఫ్‌లపై ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ)లో చైనా రాయబారి లీ చెంగ్‌గాంగ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ టారిఫ్‌లు ప్రపంచవ్యాప్తంగా ప్రకంపనలకు కారణమవుతాయని, ప్రమాదకరమైన ప్రభావాలు వుంటాయని ఆయన పేర్కొన్నారు. కొత్త ఏడాదిలో మొదటిసారిగా జరిగిన డబ్ల్యుటిఒ జనరల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

తక్షణమే ఈ చర్యలను విరమించాలని ఆయన అమెరికాకు విజ్ఞప్తి చేశారు. నిబంధనల ఆధారిత బహుళపక్ష వాణిజ్య వ్యవస్థను పరిరక్షించేందుకు అర్ధవంతమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పక్షాలను ఆయన సమావేశంలో కోరారు. అమెరికా ఏకపక్షంగా విధించిన ఈ టారిఫ్‌లు చైనా, ఇతర వాణిజ్య భాగస్వామ్య దేశాలను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా టారిఫ్ ప్రకంపనలు కలుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు.

ఇటువంటి చర్యలు డబ్ల్యుటిఒ నిబంధనలను దారుణంగా ఉల్లంఘిస్తున్నాయని, ఆర్థిక అనిశ్చితిని ఎత్తిచూపుతున్నాయని, అంతర్జాతీయ వాణిజ్యానికి అంతరాయం కలిగిస్తున్నాయని లీ పేర్కొన్నారు. చివరకు నిబంధనలపై నిర్మితమైన బహుళపక్ష వాణిజ్య వ్యవస్థను విఘాతం కలిగిస్తున్నాయన్నారు. ఇటువంటి చర్యలను చైనా తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, అమెరికా కూడా తన వైఖరిని సరిదిద్దుకోవాలని సూచించారు. ఇయు, కెనడా, బ్రెజిల్, రష్యాలతో సహా 30కి పైగా డబ్ల్యుటిఒ దేశాలు అమెరికా ఏకపక్ష వైఖరిపై తీవ్ర ఆందోళనలు వెలిబుచ్చాయి. అధికార రాజకీయాల శకానికి, ఆటవిక న్యాయానికి మళ్లీ పరిస్థితులను నిరాకరించాలని అంతర్జాతీయ సమాజానికి కెనడా, న్యూజిలాండ్, సింగపూర్లు విజ్ఞప్తి చేశాయి. డబ్ల్యుటిఒను ఒక వేదికగా ఉపయోగించుకుని చర్చలు జరపాలని డబ్ల్యుటిఒ డైరెక్టర్ జనరల్ ఎన్‌గోజి ఒకొంజో ఇవీలా సభ్య దేశాలను కోరారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రస్తుత వాణిజ్య ఉద్రిక్తతలకు దోహదపడే అంశాలపై కూడా మాట్లాడుకోవాలని ఆమె కోరారు. ప్రస్తుతం నెలకొన్న అనిశ్చితుల నేపథ్యంలో మనందరం ప్రశాంతతను పాటిస్తూ, చర్చలకు ద్వారాలు తెరిచి వుంచాలని ఆమె సూచించారు.

కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు అంశంపై కమిటీ

- నియామకం చేసినట్లు ప్రకటించిన హైకోర్టు సిజె

ప్రజాశక్తి–అమరావతి

కర్నూలులో హైకోర్టు శాశ్వత బెంచ్ ఏర్పాటు చేయాలని రాష్ట్రం రాసిన లేఖకు తాము కట్టుబడి ఉండాలని లేదని హైకోర్టు వెల్లడించింది. సిఎం తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉండాలని లేదని. న్యాయ వ్యవస్థ స్వతంత్రంగా పనిచేస్తుందని, ఇందులో ఎవరూ జోక్యం చేసుకునేందుకు దారి లేదని చెప్పింది. ఈ వ్యవహారంపై న్యాయమూర్తులతో ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. ఆ కమిటీ నివేదిక వచ్చే వరకు వేచి ఉండాలని పిటిషనర్లకు హితవు చెప్పింది. కమిటీ నివేదికపై అభ్యంతరం ఉంటే, అప్పుడు దానిని సవాల్ చేసుకునేందుకు పిటిషనర్లకు వీలుంటుందని తెలిపింది. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలన్న రాష్ట్ర నిర్ణయాన్ని సవాల్ చేస్తూ న్యాయవాదులు తాండవ యోగేష్, తురగా సాయి సూర్య దాఖలు చేసిన పిల్‌పై తదుపరి విచారణను వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం ప్రకటించింది. బెంచ్ ఏర్పాటు అంశం కమిటీ చెబుతుందని వెల్లడించింది. ఇదే అంశంపై న్యాయవాది గుండాల శివప్రసాద్‌రెడ్డి వేసిన పిల్‌ను కలిపి మూడు నెలల తర్వాత విచారణ చేస్తామని హైకోర్టు ప్రకటించింది.

సిఇసి నియామకంపై విచారణ వాయిదా

న్యూఢిల్లీ : ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి), ఎన్నికల కమిషనర్ల (ఇసి) నియామకానికి సంబంధించిన చట్టం చెల్లుబాటును సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను సుప్రీంకోర్టు బుధవారం వాయిదా వేసింది. సిఇసి, ఇసి నియామక ప్యానెల్‌లో గతంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) సైతం ఉండేవారు. అయితే, కేంద్ర ప్రభుత్వం గతేడాది సిజెఐను తొలగించి.. ఆ స్థానంలో కేంద్ర న్యాయశాఖ మంత్రికి చోటు కల్పించింది. ఈ మేరకు పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి.. చట్టాన్ని అమలులోకి తీసుకువచ్చింది. కొత్త చట్టాన్ని సవాల్ చేస్తూ పలువురు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై ఫిబ్రవరి 19న విచారిస్తామని కోర్టు ప్రకటించింది.

బుధవారం విచారణలో ఎన్‌జీఓ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్.. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్ ధర్మాసనం ఎదుట వాదనలు వినిపించారు. ఈ పిటిషన్‌పై అత్యవసరంగా విచారించాల్సిన అవసరం ఉందన్నారు.

బాధ్యతలు స్వీకరించిన జ్ఞానేశ్ కుమార్



26వ సిఇసిగా జ్ఞానేశ్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సిఇసిగా జ్ఞానేష్ కుమార్‌ను కేంద్రం ఇటీవల నియమించిన విషయం తెలిసిందే. ఆయన గతేడాది సహకార మంత్రిత్వ శాఖలో పని చేస్తూ పదవీ విరమణ చేశారు. ప్రస్తుత సిఇసి రాజీవ్ కుమార్ మంగళవారం పదవీ విరమణ చేసిన సంగతి తెలిసిందే.

రైతుల కోసం ఉద్యమిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

కష్టాలు తెలుసుకోవాలని సూచించారు. మిర్చికి గిట్టుబాటు కల్పించకపోతే తాము రైతులకు అండగా ఉండి ఉద్యమిస్తామన్నారు. పత్తి, వరి, పప్పుదినుసులకు కూడా గిట్టుబాటు ధర లభించడం లేదని తెలిపారు.

పోలీసులు లేకుండా సాగిన జగన్ పర్యటన

ఎన్నికల కోడ్ నేపథ్యంలో మాజీ సిఎం జగన్ పర్యటనకు అధికారులు అనుమతి ఇవ్వలేదు. అయినా, జగన్ నిర్దేశిత సమయానికి మిర్చి యార్డుకు వచ్చారు. అయితే, పోలీసులు ఎటువంటి బందోబస్తూ ఏర్పాటు చేయలేదు. ఆయన కాన్వాయ్‌లోని వ్యక్తిగత భద్రతా సిబ్బందితోనే జగన్ యార్డులోకి వచ్చారు. రైతులు, యువకులు, వివిధ ప్రాంతాల ప్రజలు యార్డుకు భారీగా రావడంతో యార్డు కిక్కిరిసిపోయింది. దీంతో, ఆయన రైతులతో మాట్లాడేందుకు యార్డులోకి వెళ్లడానికి తీవ్ర ఇబ్బంది పడ్డారు.

ఎవరికీ మినహాయింపుల్లేవ్!

(మొదటి పేజీ తరువాయి)

టారిఫ్‌ల గురించి విలేకరి అడిగిన ప్రశ్నకు ట్రంప్ స్పందిస్తూ, "ప్రపంచంలో మరెక్కడా లేని విధంగా భారత్‌లో అధిక సుంకాలు వున్నాయి. భారత్‌కు విక్రయించడం చాలా కష్టం, అనేక వాణిజ్య అవరోధాలు వుంటాయి, పెద్ద మొత్తాల్లో పన్నులు వుంటాయి." అని అన్నారు.

"అందుకే ఇప్పుడు మేం పరస్పర పన్నుల విధింపు చర్యలు అమలు చేస్తున్నాం. ఎవరైనా ఒకవేళ తగ్గించారనుకోండి, మేం కూడా అలానే తగ్గిస్తాం. భారత్ ఏ తరహాలో పన్నులు విధిస్తుందో, మేం కూడా అదే రీతిలో పన్నులు వేస్తాం. ఇదే చాలా సరైన మార్గమని భావిస్తున్నా" అని ట్రంప్ చెప్పారు. అంతర్జాతీయ రోదసీ స్టేషన్‌లో గత కొద్ది నెలలుగా చిక్కుకుపోయిన వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్‌లను 'రాజకీయ కారణాల'తోనే బైడెన్ ప్రభుత్వం అక్కడ వుంచేసిందని మస్క్ వ్యాఖ్యానించారు. త్వరలోనే తమ స్పేస్ ఎక్స్ సంస్థ వారిని తీసుకువస్తోందని చెప్పారు.

క్రీడలకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

పోస్టులను, 2007 నుంచి పనిచేస్తున్న సెకండ్ ఎఎన్‌ఎంలతో భర్తీ చేయాలని కోరుతూ ఆయనకు ఆర్జీలు అందాయి. లడ్డూ కౌంటర్‌లో రీజాయినింగ్‌కు అనుమతించాలని ఎ.నాగసాయి కార్తీక్, తన కుమారునికి టిటిడిలో కాంట్రాక్టు ఉద్యోగం కల్పించాలని ఐరాల మండలం చెంగనపల్లికి చెందిన పి.మునీశ్వరశెట్టి కోరారు.

కామన్ పిజి సెట్ రద్దు చేయాలి : విద్యార్థి సంఘాల వినతి

ఎన్నికల హామీల్లో భాగంగా కామన్ పిజి సెట్‌ను రద్దు చేయాలని కోరుతూ మంత్రి నారా లోకేష్‌కు విద్యార్థి సంఘాలు వినతిపత్రం అందించాయి. ఎన్నికల హామీని నిలబెట్టుకోకపోవడం విద్యార్థులను మోసం చేయడమేనని పేర్కొన్నారు. ఉమ్మడి పిజి అడ్మిషన్లు రద్దు చేసి, ఏ యూనివర్సిటీకి ఆ యూనివర్సిటీ ప్రవేశాలు పెట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

రాష్ట్రంలో టెక్నాలజీ ఆధారిత ఆధ్యాత్మిక సేవలు
అంతర్జాతీయ దేవాలయాల కన్వెన్షన్‌లో నారా లోకేష్

వాట్సాప్ ద్వారా ఆలయాల సేవలు, డ్రోన్ నిఘా వంటి సాంకేతిక ఆధారిత కార్యక్రమాలతో ఆలయాల పాలనా వ్యవస్థను ఆధునీకరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందని మంత్రి నారా లోకేష్ అన్నారు. తిరుపతి ఆషా కన్వెన్షన్ సెంటర్‌లో అంతర్జాతీయ దేవాలయాల కన్వెన్షన్ (ఐటిసిఎక్స్ 2025) ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక పర్యాటకంలో అగ్రగామిగా రాష్ట్రం నిలుస్తోందన్నారు. హారీ పోర్టర్ కథల కంటే మన పురాణాల్లోని కథలు ఇంకా బాగుంటాయని పేర్కొన్నారు.



మీ కోసం

అప్పడాలు వేయించే ముందు కొద్దిసేపు ఎండలో పెడితే నూనె ఎక్కువగా పీల్చకుండా ఉంటాయి.

జీవన సౌరభం

పైవారితో గౌరవంగా సాటివారితో స్నేహంగా మెలగడం కాదు, తనకన్నా తక్కువవారితో మెలిగే తీరే వ్యక్తిత్వానికి అద్దం పడుతుంది.

కాకి లెక్క



పూర్వం కాశీకి వెళ్ళేదారిలో పూటకూళ్లవ్వ సత్రం ఉండేది. వచ్చి పోయే యాత్రికులందరూ అక్కడ భోజనం చేసి వెళ్ళేవారు. అలా ఓ పున్నమి నాటి రాత్రి భోజనాలు అయ్యాక అందరూ వాకిట్లో విశ్రమించారు. వారిలో కొద్దిమంది పిల్లలు కూడా ఉన్నారు. వారు తెగ అల్లరి చేయసాగారు. అప్పుడు అవ్వ వాళ్లందరినీ దగ్గర కూర్చోబెట్టుకుని కబుర్లు చెప్పసాగింది. అలా మాట్లాడుతూ మాట్లాడుతూ 'ఆకాశంలో ఎన్ని నక్షత్రాలు ఉన్నాయో చెప్పండి?' అని అడిగింది. 'పది' అని టక్కున సమాధాన మిచ్చింది శ్రావ్య. ఒకటి, మూడు, ఆరు అని వచ్చీరాని మాటలతో చెప్పాడు రుద్ర. అందరూ గొల్లున నవ్వారు. 'వాళ్లు చెప్పింది అంతా తప్పు అవ్వా, నక్షత్రాలు మొత్తం వెయ్యి' అంది సౌమ్య.

'బాగున్నాయి మీ కాకి లెక్కలు' అని నవ్వింది అవ్వ.

'కాకులకు కూడా లెక్కలు వచ్చా?' అని ఆశ్చర్యంగా అడిగింది శ్రావ్య.

'కాకి లెక్కలు అంటే అంచనా లెక్కలని అర్థం. ఇది ఒక జాతీయం. కచ్చితమైన వివరాలు తెలియనప్పుడు చెప్పే లెక్క కాకిలెక్క. ఆకాశంలో నక్షత్రాలు, ధాన్యపు రాశిలో ధాన్యపు గింజలు మనం లెక్కపెట్టలేము. అలాగని అవతలి వారు చెప్పినది తప్పు అనలేము. ఎందుకంటే లెక్కపెట్టడం సాధ్యం కాదు కాబట్టి' అని చెప్పింది అవ్వ.

'మరి కాకి లెక్క అని ఎందుకు అన్నావు?' అని అడిగాడు శ్రీను.

'వెనకటికి ఒక రాజుగారు మంత్రిని సరదాగా ఆట పట్టించాలనుకున్నారు. మంత్రిని పిలిచి 'మన రాజ్యంలో ఎన్ని కాకులున్నాయో లెక్కించి చెప్పండి' అని హుకుం జారీ చేశాడు. మంత్రి మహా తెలివైనవాడు. రెండు రోజులు సమయం తీసుకుని నోటికి వచ్చిన సంఖ్యను చెప్పాడు. రాజుకు నమ్మబుద్ధి కాలేదు. 'ఇంత కచ్చితంగా ఎలా చెప్పగలరు? నిరూపించండి' అన్నాడు రాజు. 'కావాలంటే మీరే లెక్కపెట్టి చూడండి మహారాజా' అని వినయంగా చెప్పాడు మంత్రి.

'సరే' నని లెక్కపెట్టడానికి ప్రయత్నించాడు రాజు. కాకులు స్థిరంగా ఉండక పోవడం, అన్నీ ఒకేలా ఉండడం వల్ల రాజుకు లెక్కించడం సాధ్యం కాలేదు. ఆఖరుకి మంత్రి చెప్పినదానికి అంగీకరించక తప్పలేదు. అలా ఆనాటి నుంచి ఈ జాతీయం వాడుకలోకి వచ్చింది' అని వివరించింది అవ్వ. 'భలేగా ఉంది కథ' అంటూ పిల్లలు నిద్రలోకి జారుకున్నారు.

– కాశీ విశ్వనాథం పట్రాయుడు,
94945 24445.

సమయపాలన



సమయం అందరికి సమానం
సద్వినియోగంలోనే విభేదం
సమయపాలనతో
తొలుగు అపజయాలు
కలుగు విజయాలు!

ఉత్తమ ఫలితాల సాధనకు సోపానం
ఉన్నత వ్యక్తిత్వానికి కీలకం
పురోగతికి ప్రథమ కారకం

విజేతల విజయ రహస్యం!

బాలబాలికలు ఆచరణలో పెట్టాలి
నిత్య దినచర్యలో భాగం చేసుకోవాలి
ప్రణాళికా సహిత చదువు
గెలుపుకు అవుతుంది ఆదరువు
అదియే గురువుల ప్రబోధం
ఆచరిస్తే అందును ఉజ్వల భవిత
అందుకై మార్చుకో నీ నడత!

– ఆళ్ళ నాగేశ్వరరావు, తెనాలి,
74166 38823.

నేను గీసిన బొమ్మ





ఎం. శ్రీనిధి,
6వ తరగతి,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
పోతారెడ్డిపేట, సిద్ధిపేట.

వాటర్‌బెల్ మోగిద్దాం..!



ఎండలు పెరుగుతున్నాయి. శరీరం డీహైడ్రేట్ కాకుండా ఉండాలంటే ఈ సమయంలో నీళ్లు తాగడం చాలా ముఖ్యం. పెద్దల మాట పక్కనబెడితే, పిల్లలు ఒకపట్టాన నీళ్లు తాగరు. ముఖ్యంగా స్కూళ్లకి వెళుతున్న పిల్లలు, వేళకి నీళ్లు తాగుతున్నారో లేదోనని తల్లిదండ్రులు బెంగపడుతుంటారు. ఈ సమస్యని అధిగమించడం తెలియక ఆందోళనపడుతుంటారు. అయితే కేరళ రాష్ట్రం ఈ సమస్యని అధిగమించేందుకు ఓ నూతన విధానానికి తెరతీసింది. స్కూళ్లల్లో వాటర్‌బెల్ మోగించడం తప్పనిసరి చేసింది. ఈ పద్ధతి ఇప్పుడు ఇతర రాష్ట్రాల్లో కూడా అవలంబిస్తున్నారు.

కేరళ స్కూళ్లల్లో ఈ వాటర్‌బెల్ విధానాన్ని 2019 నుంచి ప్రారంభించారు. రోజుకు రెండుసార్లు, అంటే ఉదయం 10:30కి, మధ్యాహ్నం 2:30కి ఐదు నిమిషాల వ్యవధిలో వాటర్‌బెల్ మోగిస్తారు. ఇలా చేయడం వల్ల పిల్లలు డీహైడ్రేట్ కాకుండా ఉంటారు. తలనొప్పి, మూత్రనాళాల ఇన్‌ఫెక్షన్లు, మూత్రనాళాల్లో రాళ్ల వంటి సమస్యలు రాకుండా ఉంటాయి.

పిల్లలు, స్కూల్‌కి తీసుకెళ్లిన వాటర్‌బాటిల్ తాగకుండా అలాగే తీసుకొస్తున్నారని, చదువు ధ్యాసలో పడి నీళ్ల తాగడాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని పలు నివేదికలు స్పష్టం చేయడంతో కేరళ ఈ విధానాన్ని తప్పనిసరి చేసింది.

పిల్లలకు ఈ రకమైన పద్ధతి అలవాటు చేయడం వల్ల, నీళ్ల తాగడం అత్యవసరమని వాళ్లకి అర్థమవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఎండకాలం వడదెబ్బ నుండి పిల్లలను రక్షించుకోవాలంటే, నీళ్ల తాగడం వాళ్లకి కచ్చితంగా అలవాటు చేయాలని కూడా అంటున్నారు.

ఈ చొరవ ఐక్యరాజ్యసమితి మార్గనిర్దేశకాలను అనుసరించి ప్రవేశపెట్టారు. ఇది ప్రతి బిడ్డకి సురక్షితమైన తాగునీటి హక్కును నొక్కి చెబుతుంది. కేరళ తరువాత వాటర్‌బెల్ విధానాన్ని కర్నాటక, తెలంగాణ రాష్ట్రాలు అమలుచేస్తున్నాయి.

రాజన్న సిరిసిల్ల జిల్లా జలిజ గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో జనవరి 30 నుండి దీన్ని అమలుచేస్తున్నారు. అక్కడ 165 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. 'ఉదయం, మధ్యాహ్నం వేళలో వాటర్ బెల్ మోగినప్పుడు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఒక్కచోటకి చేరుతారు. వారితోపాటు స్టీలు వాటర్‌సీసాలు వెంటతెస్తారు. బెల్ మోగంగానే టీచర్లతో పాటు పిల్లలు నీళ్ల తాగడం ఇక్కడ దినచర్యగా ఉంటోంది' అని పాఠశాల ఉపాధ్యాయులు చెబుతున్నారు.

శరీరంలో పేరుకుపోయిన విష పదార్థాలను బయటకి తోయడంలో, ఎలక్ట్రోలైట్‌లను సమతుల్యం చేయడంలో, ఎసిడిటీ వంటి సమస్యలు రాకుండా చేయడంలో వాటర్‌బెల్ విధానం కీలకంగా పనిచేస్తుందని వైద్య అధికారులు అంటున్నారు. ఈ విరామాలు పిల్లల మానసిక స్థితిని మెరుగుపరిచి, ఉల్లాసంగా చదువుపై శ్రద్ధ పెట్టేందుకు కూడా దోహదం చేస్తుందని వారు చెబుతున్నారు. మరి ఈ వాటర్‌బెల్ విధానం మీ పిల్లలు చదువుతున్న స్కూళ్లల్లో ఉందా? లేకపోతే వెంటనే అమలయ్యేలా యాజమాన్యాలతో మాట్లాడండి.. పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే కదా పెద్దలకు ఆనందం..

జింక్ లోపమా? నివారణ ఇలా...



జింక్ మన శరీరానికి చాలా ముఖ్యమైన ఖనిజం. ఇమ్యూనిటీ, జీవక్రియ, హార్మోన్ నియంత్రణ, కణజాల పెరుగుదలలో జింక్ సహాయపడుతుంది. జింక్ రుచి, వాసనను గుర్తించడంలో కూడా సహాయపడుతుంది. అయితే శరీరంలో జింక్ లోపం ఉంటే అనేక ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. జింక్ లోపం లక్షణాలు, దాని ప్రభావం, జింక్ లోపాన్ని నివారించే ఆహారాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

జింక్ లోపం లక్షణాలు

జింక్ లోపం శరీరాన్ని అనేక రకాలుగా ప్రభావితం చేస్తుంది. జింక్ లోపం వల్ల రోగనిరోధక శక్తి తగ్గిపోతుంది. దీంతో వ్యక్తులు తరచూ అనారోగ్యానికి గురవుతారు. గాయాలు త్వరగా నయం కావు.

- జుట్టు రాలడం, చర్మ సమస్యలు, రుచి, వాసన శక్తి కోల్పోవడం, పెరుగుదల మందగించడం వంటి సమస్యలు జింక్ లోపం వల్ల వస్తాయి.
- పిల్లలలో జింక్ లోపం వారి పెరుగుదలను ప్రభావితం చేస్తుంది.
- పెద్దలలో అలసట, మానసిక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి.
- జింక్ లోపం ప్రభావాలు వెంటనే కనిపించవు. కాలక్రమేణా శరీరాన్ని దెబ్బతీస్తాయి. అందువల్ల జింక్ లోపాన్ని నిర్లక్ష్యం చేయడం చాలా ప్రమాదకరం.

జింక్ లోపాన్ని నివారించే ఆహారాలు


మాంసం : మాంసం.. జింక్ అద్భుతమైన మూలం. ముఖ్యంగా ఎరుపు మాంసంలో జింక్ అధికంగా ఉంటుంది. చికెన్, టర్కీ కోళ్లలో కూడా ఉంటుంది. మాంసాహారులు ఈ ఆహారాలను తింటే జింక్ లోపాన్ని సులభంగా అధిగమించవచ్చు.

సీఫుడ్ : షెల్ఫిష్ (గుల్ల), పీత, రొయ్యలు, చేపలలో జింక్ అధికంగా ఉంటుంది. సీఫుడ్‌లో జింక్ మాత్రమే కాకుండా ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, ప్రోటీన్‌లు కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీర ఆరోగ్యానికి చాలా ఉపయోగకరమైనవి.

పప్పులు, విత్తనాలు : పప్పులు (చిక్కుడు, కాయధాన్యాలు, కిడ్నీ బీన్స్), విత్తనాలు (గుమ్మడికాయ గింజలు, నువ్వులు, అవిసె గింజలు)లలో జింక్ పుష్కలంగా ఉంటుంది. మాంసాహారం తినని వారు ఇవి తినొచ్చు.

పాల ఉత్పత్తులు : పాలు, జున్ను, పెరుగు వంటి పాల ఉత్పత్తులలో జింక్‌తో పాటు కాల్షియం, ప్రోటీన్‌లు సమృద్ధిగా ఉంటాయి.

గింజలు, తృణధాన్యాలు : గోధుమలు, బియ్యం, జీడిపప్పు, బాదం, వాల్‌నట్ వంటి గింజలలో ఎక్కువ మొత్తంలో జింక్ ఉంటుంది. తృణధాన్యాల్లో 'ఫైటేట్స్' అనే పదార్థం ఉంటుంది. ఇది జింక్ శోషణను కొంతమేర తగ్గిస్తుంది. కాబట్టి, వీటిని మొలకెత్తించి లేదా పులియబెట్టి తీసుకోవడం మంచిది.



'విశ్వంభర'లో సాయి ధరమ్, నిహారిక!

చిరంజీవి హీరోగా 'బింబిసార' ఫేమ్ వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'విశ్వంభర'. ఈ చిత్రంలో త్రిష, ఆషికా రంగనాథ్ హీరోయిన్లు. కునాల్ కపూర్ ఓ పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. తాజా సమాచారం ప్రకారం ... సాయధరమ్ తేజ్‌తో పాటు నాగబాబు కూతురు నిహారిక ఈ చిత్రంలో నటించనున్నారు. ఇప్పటికే సాయి ధరమ్ తేజ్, చిరు కాంబినేషన్‌లో కొన్ని సీన్స్ కూడా చిత్రీకరించారని సమాచారం. యూవీ క్రియేషన్స్‌పై విక్రమ్, వంశీ, ప్రమోద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ హైదరాబాద్‌లో జరుగుతోంది. శంకర్‌పల్లిలో వేసిన ఓ భారీ సెట్‌లో చిరంజీవి ఇంట్రడక్షన్ సాంగ్‌ను చిత్రీకరిస్తున్నారు.

షో ఆలస్యానికి నష్టం పరిహారం

వినియోగదారుల ఫోరం ఆదేశం



ప్రకటించిన సమయానికి ప్రదర్శన లేకపోవడంతో ఇబ్బంది ఎదుర్కొన్న బెంగళూరుకు చెందిన ఒకరు పివిఆర్-ఐనాక్స్‌పై కేసు వేశాడు. తన సంతోషం కోసం టికెట్ కొని సినిమాకు వెళ్తే.. పివిఆర్-ఐనాక్స్ వారు 25 నిమిషాల పాటు యాడ్స్ వేసి తన సమయాన్ని వృథా చేశారని బెంగళూరు కన్స్యూమర్ కోర్టులో అభిషేక్.ఎంఆర్ అనే వ్యక్తి పిటిషన్ వేశారు. 2023లో బెంగళూరుకు చెందిన పీవీఆర్-ఐనాక్స్‌లో 'సామ్ బహదూర్' సినిమా చూసేందుకు వెళ్లినట్లు ఫిర్యాదులో అభిషేక్ పేర్కొన్నారు. సినిమాకి ప్రారంభానికి ముందే దాదాపు 25 నిమిషాల పాటు యాడ్స్ ప్లే చేశారని ఆయన అన్నారు. దీంతో సినిమా ఆలస్యంగా ప్రారంభమైందని తెలిపారు. ఆ కారణం వల్ల సినిమా కూడా ఆలస్యంగానే పూర్తి అయ్యిందన్నారు. ఫలితంగా తాను అనుకున్న సమయానికి ఆఫీస్‌కు వెళ్లలేకపోయినట్లు కోర్టుకు ఆయన చెప్పారు. గతంలో కూడా ఈ ఇబ్బంది ఎదుర్కొన్న అభిషేక్ ఈసారి యాడ్స్ వీడియోలని తన ఫోన్‌లో చిత్రీకరించి కోర్టుకు సమర్పించారు. విచారించిన కోర్టు పివిఆర్ మల్టీప్లెక్స్‌కు రూ.1లక్ష జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చింది. ఫిర్యాదుదారుకు రూ.50 వేల నష్ట పరిహారం చెల్లించాలని, అతని మానసిక క్షోభకు బదులుగా రూ.8 వేల పరిహారం, ఆపై కేసు ఫైలింగ్ కోసం అతను చేసిన ఇతర ఖర్చులకు రూ.10 వేలు ఇవ్వాలని కోర్టు ఆదేశాలిచ్చింది. టికెట్ మీద చూపిన సమయానికే సినిమా ప్రదర్శించాలని పివిఆర్-ఐనాక్స్‌కు తెలిపింది.

'సుడల్' తెలుగు ట్రైలర్ విడుదల



తమిళ క్రైమ్ థ్రిల్లర్ 'సుడల్ : ది వొర్టెక్స్' వెబ్ సిరీస్‌కు సీక్వెల్‌గా రానుంది. ఐశ్వర్యరాజేశ్, కదీర్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం ఈనెల 28 నుంచి అమెజాన్ ప్రైమ్‌లోకి రానుంది. ఈ సిరీస్ ట్రైలర్‌ను కథానాయకుడు నాగచైతన్య విడుదల చేశారు. 2022లో విడుదలైన తమిళ వెబ్‌సిరీస్ 'సుడల్ : ది వొర్టెక్స్'కు సీక్వెల్‌గా పార్ట్ 2 తెరకెక్కింది. బ్రహ్మా జి-అనుచరణ్ మురుగేయాన్ దర్శకత్వం వహించారు. విక్రమ్ వేదా చిత్రం ఫేం గాయత్రి పుష్కర్‌లు నిర్మించారు. ఆర్.పార్తిబన్, హరీశ్ ఉత్తమన్, శ్రియారెడ్డి కీలకపాత్రల్లో నటించారు.



21న 'బాపు' విడుదల

ధన్య బాలకృష్ణ నటించిన 'బాపు' చిత్రం ఈనెల 21న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రీ రిలీజ్ కార్యక్రమంలో ధన్య బాలకృష్ణ పలు విషయాలపై మాట్లాడారు. 'ఈ సినిమా నా కెరియర్‌లో మర్చిపోలేని ప్రాజెక్ట్. ఈ సినిమా చేసినందుకు ఫస్ట్ టైం నా బాపు నాకు ఫోన్ చేసి చాలా గర్వంగా ఉందని చెప్పాడు. మా నాన్న చెబుతుండేవాడు. ఎప్పటికైనా ఒక పల్లెటూరు కథ చేయమని. ఇన్ని రోజులకు ఆ కల నేరవేరింది. సినిమా ఇండస్ట్రీలోకి అమ్మాయిలను పంపించడం అనేది చాలా పెద్ద విషయం. అమ్మ నాన్నల్ని ఒప్పించడం, వాళ్ళ చుట్టాలను ఒప్పించడం చాలా కష్టం. అలాంటి పరిస్థితుల్లో నాన్న నన్ను నమ్మాడు. అందుకు చాలా గర్వపడుతున్నాను' అన్నారు ధన్య. ఈ చిత్రంలో బ్రహ్మాజీ, ఆమని, బలగం సుధాకర్ రెడ్డి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. దయా దర్శకత్వం వహిస్తున్నారు. అవసరాల శ్రీనివాస్, ధన్య బాలకష్ణ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రం ఫిబ్రవరి 21న ప్రేక్షకుల ముందుకు రానుంది.

'విశ్వదర్శనం' ప్రోమో విడుదల

తెలుగు సినిమా పరిశ్రమలో తనకంటూ ఓ ముద్ర వేసుకున్న దర్శకుల్లో కళాతపస్వి కె.విశ్వనాథ్ ఒకరు. కళలకు, విలువలకు పెద్దపీట వేసి గొప్ప చిత్రాలను రూపొందించారు. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, తన సినిమాల రూపంలో ఎప్పటికీ జీవించే ఉంటారు. ఆయన జీవితం 'విశ్వదర్శనం' పేరుతో వెండితెరపైకి రానుంది. జనార్ధన మహర్షి దర్శకత్వంలో దీనిని తెరకెక్కిస్తున్నారు. విశ్వనాథ్‌తో తమకున్న అనుబంధాన్ని కుటుంబ సభ్యులతోపాటు నటీనటులు ప్రేక్షకులకు మరోసారి గుర్తుచేయనున్నారు. బుధవారంనాడు విశ్వనాథ్ జయంతి సందర్భంగా 'విశ్వదర్శనం' ప్రోమోను విడుదల చేశారు. ఓటీటీలో దీనిని విడుదల చేయనున్నట్లుగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తెలిపింది. 'వెండి'తెర చెప్పిన 'బంగారు' దర్శకుడి కథ అంటూ దీనిని ప్రకటించింది.



యంగ్, లాథమ్ సెంచరీలు

- **పాకిస్తాన్‌పై 60పరుగుల తేడాతో న్యూజిలాండ్ గెలుపు**
- **నేడు భారత్-బంగ్లాదేశ్ మ్యాచ్**



కరాచీ: ఛాంపియన్స్ ట్రోఫీ ఆరంభ మ్యాచ్‌లోనే ఆతిథ్య పాకిస్తాన్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. గ్రూప్-ఎలో భాగంగా బుధవారం జరిగిన తొలి లీగ్ మ్యాచ్‌లో పాకిస్తాన్ జట్టు 60 పరుగుల తేడాతో న్యూజిలాండ్ చేతిలో ఓటమిపాలైంది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ జట్టు 320పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేయగా.. ఆ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో పాకిస్తాన్ జట్టు 260 పరుగులకే కుప్పకూలింది. పాకిస్తాన్ మాజీ కెప్టెన్ బాబర్ అజామ్(64), ఖుష్‌దిల్ షా(69) మాత్రమే అర్ధసెంచరీలతో రాణించారు. న్యూజిలాండ్ బౌలర్లలో రూర్కే, సాంట్నర్‌కు మూడేసి, హెన్రీకి రెండు, బ్రాస్‌వెల్, స్మిత్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. 23న జరిగిన రెండో లీగ్ మ్యాచ్‌లో పాకిస్తాన్ జట్టు భారత్‌కు కీలక మ్యాచ్‌లో తలపడనుంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తేనే ఆ జట్టు సెమీస్‌కు చేరే ఛాన్స్ ఉంది.

అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్‌కు శుభారంభం దక్కలేదు. డ్వేన్ కాన్వే(10), కేన్ విలియమ్సన్(1), డారిల్ మిచేల్(10) తక్కువ స్కోరుకే పెవిలియన్‌కు చేరారు. దీంతో న్యూజిలాండ్ జట్టు 73 పరుగులకే మూడు కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ తర్వాత మరో ఓపెనర్ యంగ్, వికెట్ కీపర్ టామ్ లాథమ్ సెంచరీలతో ఆదుకున్నారు. విల్ యంగ్ 113బంతుల్లో 12ఫోర్లు, సిక్సర్ సహాయంతో 107 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఆ తర్వాత టామ్ లాథమ్, గ్లెన్ ఫిలిప్ స్కోరును పరుగెత్తించారు. ఈ క్రమంలోనే లాథమ్ సైతం సెంచరీ చేయగా.. ఫిలిఫ్ అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దాంతో న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 320 పరుగులు భారీ స్కోరును సాధించింది. పాకిస్తాన్ బౌలర్లు రవూఫ్, నసీమ్ షాకు రెండేసి, అబ్రార్ అహ్మద్‌కు ఒక వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ లాథమ్‌కు దక్కింది.

స్కోర్‌బోర్డు...

న్యూజిలాండ్ ఇన్నింగ్స్: యంగ్ (సి)అష్రఫ్ (బి)నసీమ్ షా 107, కాన్వే (బి)అబ్రార్ అహ్మద్ 10, విలియమ్సన్ (సి)రిజ్వాన్ (బి)నసీమ్ షా 1, మిచెల్ (సి)షాహిన్ అఫ్రిది (బి)రవూఫ్ 10, లాథమ్ (నాటౌట్) 118, ఫిలిప్స్ (సి)ఫఖర్ జమాన్ (బి)రవూఫ్ 61, బ్రాస్‌వెల్ (నాటౌట్) 0, అదనం 13. (50 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి) 320పరుగులు. **వికెట్ల పతనం:** 1/39, 2/40, 3/73, 4/191, 5/315 **బౌలింగ్:** షాహిన్ అఫ్రిది 10-0-68-0, నసీమ్ షా 10-0-63-2, అబ్రార్ 10-0-47-1, రవూఫ్ 10-0-83-2, ఖుష్‌దిల్ 7-0-40-0, అఘా 3-0-15-0

పాకిస్తాన్ ఇన్నింగ్స్: షాద్ షకీల్ (సి)హెన్రీ (బి)రూర్కే 6, బాబర్ (సి)విలియమ్సన్ (బి)సాంట్నర్ 64, రిజ్వాన్ (సి)ఫిలిప్స్ (బి)రూర్కే 3, ఫకర్ జమాన్ (బి)బ్రాస్‌వెల్ 24, అఘా సల్మాన్ (సి)బ్రాస్‌వెల్ (బి)స్మిత్ 42, తాహిర్ (సి)విలియమ్సన్ (బి)సాంట్నర్ 1, ఖుష్‌దిల్ షా (సి)బ్రాస్‌వెల్ (బి)రూర్కే 69, షాహిన్ అఫ్రిది (సి)లాథమ్ (బి)హెన్రీ 14, నసీమ్ షా (సి)హెన్రీ 13, రవూఫ్ (సి)మిచెల్ (బి)సాంట్నర్ 19, అబ్రార్ అహ్మద్ (నాటౌట్) 0, అదనం 5. (47.2ఓవర్లలో ఆలౌట్) 260పరుగులు. **వికెట్ల పతనం:** 1/8, 2/22, 3/69, 4/127, 5/128, 6/153, 7/200, 8/229, 9/260, 10/260 **బౌలింగ్:** హెన్రీ 7.2-1-25-2, రూర్కే 9-0-47-3, బ్రాస్‌వెల్ 10-1-38-1, ఫిలిప్స్ 9-0-63-0, సాంట్నర్ 10-0-66-3, స్మిత్ 2-0-20-1.

ఛాంపియన్స్ ట్రోఫీలో నేడు..
భారత్ × బంగ్లాదేశ్
(వేదిక: దుబాయ్; మ.2.30గం॥లకు)

కరాచీ స్టేడియంపై భారత మువ్వన్నెల జెండా



కరాచీ స్టేడియంపై భారత జాతీయ జెండా రెపరెపలాడింది. చాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తున్న విషయం తెలిసిందే. ఐసీసీ నిబంధనల ప్రకారం ఏదైనా టోర్నీ జరుగుతున్న సమయంలో.. టోర్నీలో పాల్గొనే జట్లకు సంబంధించిన జెండాలను ఎగుర వేయాల్సి ఉంటుంది. అయితే, నిబంధనలకు విరుద్ధంగా గడాఫీ స్టేడియంలో భారత జెండాను పాకిస్తాన్ విస్మరించింది. ఇది సోషల్ మీడియాలో వైరల్ కావడంతో.. పాకిస్తాన్ క్రికెట్‌బోర్డు(పిసిబి) దిగి వచ్చింది. మాజీ క్రికెటర్లు, పలువురు రాజకీయ నాయకులు సైతం పాక్ తీరును తప్పుబట్టారు. ఈ విమర్శలతో దిగొచ్చిన పాకిస్తాన్ బోర్డు ఎట్టకేలకు కరాచీ స్టేడియంపై భారత మువ్వన్నెల జెండాను ఏర్పాటు చేసింది.

గెలిపించిన లానింగ్, సథర్లాండ్

యుపిపై ఢిల్లీ క్యాపిటల్స్ విజయం ● మహిళల ప్రిమియర్ లీగ్



వడోధర: మహిళల ప్రిమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్)లో మరో ఉత్కంఠ పోరుకు వేదికైంది. చివరి బంతి వరకు హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ఏడు వికెట్ల తేడాతో యుపి వారియర్స్‌ను చిత్తుచేసింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన యుపి మహిళల జట్టు 7వికెట్ల నష్టానికి 166పరుగులు చేసింది. ఆ లక్ష్యాన్ని ఢిల్లీ క్యాపిటల్స్ 19.5ఓవర్లలో 3వికెట్లు కోల్పోయి ఛేదించింది. కెప్టెన్ లానింగ్ (69; 49బంతుల్లో 12ఫోర్లు), సథర్లాండ్(41; 35బంతుల్లో 4ఫోర్లు) రాణించారు. వీరిద్దరికి తోడు షెఫాలీ వర్మ(26), కాప్(29నాటౌట్; 17బంతుల్లో 4ఫోర్లు) ఫర్వాలేదని పించారు. యుపి బౌలర్లు ఎక్లేస్టోన్, దీప్తి శర్మ, హ్యారిస్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన యుపికి ఓపెనర్ నవ్‌గైర్(51; 27బంతుల్లో 6ఫోర్లు, 3సిక్సర్లు), సెహ్రావత్(37), హెన్రీ(33నాటౌట్; 15బంతు ల్లో 3ఫోర్లు, 3సిక్సర్లు) ధనా ధన్ ఇన్నింగ్స్‌తో చెలరేగారు. ఢిల్లీ బౌలర్లు సథర్లాండ్‌కు రెండు, కాప్, జొన్నాసెన్, అరుంధతి, మిన్నుకు ఒక్కో వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సథర్లాండ్‌కు దక్కింది.

డబ్ల్యుపిఎల్‌లో నేడు...
బెంగళూరు × ముంబయి
(వేదిక: బెంగళూరు; రా.7.30గం॥లకు)

శుభ్‌మన్ @ 1

టాప్-10లో భారత్‌నుంచి నలుగురు

ఐసిసి వన్డే ర్యాంకింగ్స్ విడుదల

దుబాయ్: అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) విడుదల చేసిన తాజా వన్డే ర్యాంకింగ్స్‌లో భారత్‌నుంచి ఏకంగా నలుగురు టాప్-10లో చోటు దక్కించుకున్నారు. తాజా బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో శుభమన్ గిల్ 796 పాయింట్లతో వన్డేల్లో నెంబర్ వన్‌గా నిలిచాడు. ఈ క్రమంలో పాకిస్థాన్ బ్యాటర్ బాబర్ ఆజమ్‌ను వెనక్కి నెట్టాడు. బాబర్ 773 పాయింట్లతో 2వ స్థానంలో ఉన్నాడు. రోహిత్ శర్మ(761) 3వ, కోహ్లి(727) 6వ, శ్రేయస్ (679) 9వ స్థానంలో ఉన్నారు. వన్డేల్లో టాప్ బౌలర్‌గా శ్రీలంక స్పిన్నర్ మహేశ్ తీక్షణ(680పాయింట్లు) నిలిచాడు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68